ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-10-2022 గురువారం సంపుటి : 28 సంచిక : 266, పేజీలు : 12 వెల : 6.50


**నేడు, రేపు ఢిల్లీలో హోంమంత్రుల సదస్సు** 9లో

**ఉక్రెయిన్ డర్టీ బాంబు ప్రయోగంపై రష్యా కలవరం**

# కుప్పం, టెక్కలిలోనూ పాగా!



## కలిసికట్టుగా మనం పనిచేస్తే నూరు శాతం అసెంబ్లీ సీట్లు సాధిస్తాం

## వచ్చే ఎన్నికల్లో 175 సీట్లు లక్ష్యంగా సాగుతున్నాం: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎవ్వరెన్ని కుట్రలు చేసినా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గంలో మనం విజయం సాధిస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.టెక్కలి నియోజకవర్గంలోను మనం గెలుస్తామని వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో 175కి 175స్థానాలను గెలుపు లక్ష్యంగా మనం ముందుకు సాగుతున్నామన్నారు. టిడిపి ప్రాతినిధ్యంలో వున్న 18 అసెంబ్లీ నియోజకవర్గాలపై పార్టీ పట్టుసాధించడానికి వీలుగా ఆయా నియోజకవర్గాల కార్యకర్తలను సిఎం జగన్ క్రియాశీలకం చేస్తున్నారు.అందులో భాగంగా బుధవారం కుప్పం, అద్దంకి, టెక్కలి నియోజకవర్గాల నేతలు,కార్యకర్తలతో సిఎం జగన్ ప్రత్యేకంగా సమావేశాలను నిర్వహించారు.వచ్చే ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో కుప్పం, టెక్కలి నియోజకవర్గాల్లో విజయం సాధించాలన్నారు. ఇప్పటి నుంచే ఆయా నియోజక వర్గాలో వ్యూహాలు అమలు చేయాలని సూచించారు.మరో 18 నెలల్లో రానున్న ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు.ఇప్పటి నుంచి అడుగులు కరెక్ట్‌గా పడితేనే, మనం క్లీన్ స్వీప్ చేయగలుగుతామన్నారు. చాలా నియోజక వర్గాలకు సంబంధించిన ఇలాంటి సమీక్ష సమావేశాలు జరుగుతుంటాయన్నారు. గతానికి భిన్నంగా పరిపాలన కొనసాగుతుందన్నారు.మంచి చేసామని సగర్వంగా తలెత్తుకునేలా మన పరిపాలన జరుగుతోందని తెలిపారు.ఒక్క టెక్కలి నియోజక వర్గంలోనే మూడు సంవత్సరాల నాలుగు నెలల కాలంలో అక్షరాల రూ.1026 కోట్లను గడపగడపకు చేర్చగలిగామన్నారు. ఎవరెవరికి ఇచ్చామో, ఆధార్ కార్డు వివరాలతో సహా అక్కచెల్లెమ్మలకు పేరుతో సహా చెప్పగలిగేలా ప్రతి ఇంటికి చేర్చామన్నారు. అవినీతి లేకుండా, పక్షపాతం లేకుండా, ఎవ్వరు మిస్ కాకుండా, సంతృప్త స్థాయిలో,ప్రతి 50 ఇళ్లకు ఒక వాలంటీర్ ద్వారా ప్రతి రెండు వేల జనభాకు ఒక సచివాలయం ద్వారా వీటిని చేర్చామన్నారు. అర్హత ఉన్న వారికి మిస్ కాకూడదనే తపన, తాపత్రయంతో అడుగులు వేసామన్నారు.

గతానికిభిన్నంగా ప్రతి కుటుం బానికి తమ ప్రభుత్వం మేలు చేసిందన్నారు.ఇలాంటి అనుకూల పరిస్థితులు ఉన్నప్పుడు రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ స్థానాల్లో మనం ఎందుకు విజయం సాధించలేమని జగన్ ప్రశ్నించారు.ప్రతి నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసుకోగలిగితే, 87శాతం ఇళ్లకు మంచిచేసామన్నారు. ప్రతిగ్రామంలో ఇంగ్లీషు, మీడియం స్కూళ్లు, ≫2



బుధవారం న్యూఢిల్లీలో కాంగ్రెస్ అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన మల్లికార్జున్ ఖర్గేను అభినందిస్తున్న పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ. చిత్రంలో సోనియాగాంధీ ఉన్నారు.

## కాంగ్రెస్ సారథి
# ఇక ఖర్గే

## సోనియా నుంచి బాధ్యతలు స్వీకరణ

### ప్రజాస్వామ్య వ్యవస్థను విచ్ఛిన్నం చేసే కుట్రలు సాగనివ్వబోమన్న ఖర్గే

### 47 మందితో పార్టీ స్టీరింగ్ కమిటి

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** కాంగ్రెస్ పార్టీకి నూతన అధ్యక్షుడుగా మల్లికాదర్జున్ ఖర్గే బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకూ అధ్యక్షురాలుగా వ్యవహరించిన సోనియా గాంధీనుంచి ఆయన లాంఛనంగా బాధ్యతలు స్వీకరించారు. కాంగ్రెస్ కేంద్ర కార్యాలయంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో సీనియర్లు, పార్టీ ముఖ్యుల సమక్షంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ ఎన్నికలఅధికారి మధుసూధన్ మిస్త్రీ ఖర్గే ఎన్నికైనట్లుగా ధృవీకరణ పత్రం ≫2

## డిసెంబర్ చివరికి
# టిడ్కో ఇళ్లు

## మొదటివిడతలో 1,10,672 మందికి రెడీ

## ఇప్పటికే 40 వేలు పైగా అప్పగింత: సిఎం జగన్

**విజయవాడ, అక్టోబరు 26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లో డిసెంబర్ కల్లా 1,10,672 మంది మొదటి విడుత లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లు అప్పగిస్తామని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.ఇప్పటికే 40,576 మంది లబ్ధిదారులకు టిడ్కో ఇళ్లను అప్పగించినట్లు వివరించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి మరో విడుత టిడ్కో ఇళ్లను 1,10,968మందికి అప్పగిస్తామన్నారు, మొదటి విడతలో ఇళ్లనుఅందించిన వారికి రిజిస్ట్రేషన్ దాదాపు పూర్తయిందన్నారు.పూర్తి మౌలిక సదుపాయాలతో టిడ్కో ఇళ్లను అందించాలని, రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.పేదలకు ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి అవినీతికి. అవకతవకలకు తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలన్నారు. టిడ్కో ఇళ్ల నిర్వహణ బాగుండాలన్నారు. టిడ్కో ఇళ్లను పట్టించుకోక పోతే మురికివాడలుగా మారే అవకాశం ఉందన్నారు.అందువలన ఏరకంగా ఇళ్ళను నిర్వహించుకోవాలన్న దానిపై అసోసియేషన్లకు బాసటగా నిలవాలన్నారు.ఈ విషయంలో అధికారుల పూర్తి దృష్టి పెట్టాలన్నారు. అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. గృహనిర్మాణశాఖ, టిడ్కో ఇళ్లు,జగనన్న కాలనీపై అధికారులతో తన క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమీక్షను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో గృహనిర్మాణం కోసం రూ.5,005కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. జగనన్న కాలనీలకు సంబంధించి ఇంకా ఎక్కడైనా అవసరాలు ఉంటే అవి సమకూరుస్తున్నామని అధికారులు సిఎం జగన్‌తెలిపారు.

ముఖ్యమంత్రి జగన్ ఈ అంశంపై అధికారులతో మాట్లాడుతూ విశాఖలో పట్టాలు పంపిణీ పూర్తికాగానే, వాటికి సంబంధించిన ఇళ్ల నిర్మాణపనులు ప్రారంభం అవుతాయన్న అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు.దాదాపు 63 లేఅవుట్లలో ఇళ్ల నిర్మాణం కోసం ప్రభుత్వం సమాయత్త మవుతున్నట్లు వివరించారు. విశాఖలో ఇచ్చిన 1.24లక్షల ఇళ్ల నిర్మాణం ≫2

## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

### ముగ్గురు దుర్మరణం

### ఒకరు కడియపులంక, ఇద్దరు తెలంగాణ వాసులు



మృతిచెందిన యువకుడు (ఫైల్)

**కడియం, అక్టోబరు 26, ప్రభాతవార్త :** అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ముగ్గురు మృతి చెందారు. వారిలో ఒకరు తూర్పుగోదావరి జిల్లా కడియం మండలం కడియ పులంక గ్రామానికి చెందిన సాయి, వరంగల్‌కు చెందిన పావని, హైదరాబాద్‌వాసి ప్రేమ్‌కుమార్ రెడ్డిలు ఉన్నారు. అమెరికాలోని కనెక్టికట్ రాష్ట్రంలో మినీ వ్యాను, ట్రక్కు ఢీకొన్న సంఘటన స్థానికంగా విషాదాన్ని నింపింది. మినీ వ్యానులో ఎనిమిది మంది ప్రయాణిస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకోవడంతో ముగ్గురు మృతి చెందారు. ఇప్పటి వరకు అందిన సమాచారం ప్రకారం కడియపులంక గ్రామానికి చెందిన నర్సరీ రైతు పాటంశెట్టి శ్రీనివాస్ కుమారుడు సాయినర్సింహ (23) అమెరికాలోని కనెక్టికట్ రాష్ట్రంలో ఎంఎస్ చదువుతున్నాడు. అమెరికా కాలమాన ప్రకారం మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో స్నేహితులు అందరూ కలిసి మినీ వ్యాన్‌లో ప్రయాణం చేస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. తెల్లవారు జాము కావడంతో దట్టమైన పొగమంచు కారణంగా ట్రక్కును ఢీకొన్నారు. ఈప్రమాదంలో నర్సింహతో పాటు వరంగల్‌కు చెందిన పావని అనే యువతి, హైదరాబాద్‌కు చెందిన ప్రేమ్ కుమార్‌రెడ్డిలు మృతి చెందారు. మిగిలిన ఐదుగురికి తీవ్రగాయాలుకావడంతో వారిని హుటాహుటిన ≫2

# బిసిలు రాష్ట్రాభివృద్ధికి వెన్నెముక

## ఆత్మీయ సమ్మేళనంలో విజయసాయి

**విజయవాడ, అక్టోబరు26, ప్రభాతవార్తప్రతినిధి:** బిసిల జీవితాల్లో వెలుగులు నింపే దిశలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శనీయమని పలువురు మంత్రులు, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఇతర ప్రజా ప్రతినిధులు వ్యాఖ్యానించారు.వైఎస్సార్సీ ఆధ్వర్యంలో తాడేపల్లి బిసిల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎపి విజయసాయిరెడ్డి మాట్లాడుతూ బిసి రిజర్వేషన బిల్లును రాజ్యసభలో పెట్టామన్నారు.జనభా లెక్కల్లో బిసిల గణన చేయాలని డిమాండ్ చేసామన్నారు. బిసిలకు సమన్యాయం జరగాలన్నదే సిఎం జగన్ ఉద్దేశమన్నారు.ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలు, ఐపాక్ సహకారంతో ఈ సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. బిసిలకు జనభా ప్రాతిపదికన రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్రానికి సూచించినట్లు తెలిపారు.అప్పుడే బిసిలకు న్యాయం జరుతుందన్నారు.ఇది ఏపీలో అమలవుతుందన్నారు.జాతీయ స్థాయిలో బిసిలకు న్యాయం చేసేందుకు సిఎం జగన్ ఆదేశాలతో పార్లమెంటులో పోరాడుతున్నామన్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు అంశాన్ని తాము తీవ్రంగానేతీసుకుని కేంద్రాన్ని ఒప్పించేప్రయత్నం సాగిస్తున్నా మన్నారు. బీసీలంటే బ్లాక్ బోను క్లాసెస్ అని సీఎం జగన్ అభిప్రాయమన్నారు.బీసీ సంఘం ఆతీయ అధ్యక్షుడు ఆర్,కృష్ణయ్య మాట్లాడుతూ .ఏపీ సీఎం జగన్ బిసిల అభ్యున్నతి పట్ల చూపిస్తున్న శ్రద్ధ మరువలేనిదన్నారు. దేశంలో బిసి ముఖ్యమంత్రులు సైతం బిసిల కోసం ఇన్ని పనులు చేయలేదన్నారు.56 కార్పోరేషన్లు తెచ్చి అందరికి గుర్తింపు ఇచ్చారన్నారు. జగన్ బిసిల కోసం చేస్తున్న కార్యక్రమాలు ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చ



బీసీల ఆత్మీయ సమ్మేళనంలో ప్రసంగిస్తున్న విజయసాయిరెడ్డి

జరుగుతోందన్నారు.వైఎస్సార్సీ ఆధ్వర్యంలో తాడేపల్లి బిసిల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

జగన్ వలనే దేశవ్యాప్తంగా బిసిలకు న్యాయం జరుగుతుందన్నారు.జగన్ మాత్రమే బిసిల బిల్లు పెట్టించా రన్నారు. బిసిల మీద జగన్‌కి ఉన్న నిజమైన చిత్తశుద్ధికి నిదర్శనమ న్నారు. ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ బిసి రిజర్వేషన బిల్లును రాజ్యసభలో పెట్టామన్నారు. జనభా లెక్కల్లో బిసిల గణన చేయాలని డిమాండ్ చేసామన్నారు. బిసిలకు సమన్యాయం జరగాలన్నదే సీఎం జగన్ ఉద్దేశమన్నారు

స్పీకరు తమ్మినేని సీతారామ్ మాట్లాడుతూ బిసిలను అక్కున ≫2



## సిఎంతో ఆర్జీవీ భేటీ

### పలు కీలక అంశాలపై చర్చలు జరిపినట్లు సమాచారం

2లో






బుధవారం రాజస్థాన్‌లోని నాథ్వారాలోగల శ్రీనాథ్‌జీ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# సిఎంతో ఆర్జీవీ భేటీ

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** వివాదస్పద చలనచిత్ర దర్శకుడు రాంగోపాల్ వర్మ సీఎం జగన్‌ను బుధవారం మర్యాదపర్వకంగా కలుసుకున్నారు.తాడేపల్లిలోని సిఎం వ్యక్తిగత కార్యాలయంలో దర్శకుడు వర్మ ముఖ్యమంత్రిని కలుసుకున్నారు. కొద్దిసేపు ఆయనతో భేటీ అయ్యారు. ఎప్పుడు వివాదాల్లో ఉండే రాంగోపాల్ వర్మ పలు రాజకీయనేపథ్య చిత్రాలను నిర్మించారు. ఆయన తాజాగా సమకాలీన రాజకీయాంశాలు ఆధారంగా ఒక చలనచిత్రాన్ని నిర్మిస్తున్నట్లు సమాచారం అందులో భాగంగానే వర్మ కొన్ని కీలకాంశాలను సిఎం జగన్ దృష్టిలోకి తీసుకుని వెళ్లినట్లు సమాచారం. ఇంచుమించు రాజకీయంగాను, ఇతరత్రా అంశాల్లో రాష్ట్రంలో గుర్తింపు పొందిన వ్యక్తుల నేపథ్యంగా ఆయన చిత్రాలను నిర్మించారు. పరిటాల రవి. మద్దెలచెర్వు సూరి.వంగవీటి రాధా, రంగా, కొండాసురేఖ, మురళీ, లక్ష్మీస్ ఎన్టీఆర్, చంద్రబాబుపైన ఆయన రాజకీయచిత్రాలు నిర్మించారు. వీటిలో కొన్ని వివాదస్పదంగా మారాయి. అంతేకాకుండా సంచలనం సృష్టించిన కొన్ని ఘటనలను ఆయన తెరకు ఎక్కించారు.మీతిమీరిన శృంగారంతో కూడిన బి అండ్ సీ గ్రేడ్ సినిమాలకు నిర్మించారు. ఆయన ఒకచిత్రాన్ని కొత్తగా నిర్మిస్తున్నారంటే దానిపై సుదీర్ఘ చర్చ జరగడం పరిపాటి. ఈ క్రమంలో వర్మ సీఎం జగన్‌ను కలవడంతో రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయన ఏ అంశంపై చిత్రాన్ని నిర్మిస్తున్నారనే విషయం ప్రస్తుతం ప్రశ్నార్ధకంగా మారింది.అయితే వర్మమాత్రం తాను సీఎంను కేవలంమర్యాదపూర్వకంగా కలిసినట్లువ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా చలనచిత్ర రంగానికి చెందిన కొన్ని అంశాలను ఆయన దృష్టికి తీసుకుని వెళ్లినట్లు తెలిపారు.

# రాష్ట్రాభివృద్ధికి వెన్నెముక

≫ చేర్చుకున్న నేత సీఎం జగన్ అన్నారు.అనేక సంక్షేమ పథకాలను ఆయన అమలులోకి తీసుకుని వచ్చారన్నారు.డెహ్రాడూన్,చత్తీస్‌ఘఢ్, గుజరాత్‌లల్లో జరిగిన స్పీకర్ల మీటింగ్‌లోనూ సీఎం జగన్ గురించే చర్చ జరిగిందన్నారు.బిసిల కోసం అన్ని పథకాలను ఎలా అమలు చేస్తున్నారని మిగతా రాష్ట్రాల వారు తనను అడిగారన్నారు.దేశంలో ఒక ట్రెండ్‌ను సిఎం జగన్ సెట్ చేసారన్నారు.అలాంటి వ్యక్తికి మనం ఎప్పుడూ అండగా ఉండాలన్నారు.ఆయన వలనే మన పిల్లల భవిష్యత్తు తరాల బాగుంటాయన్నారు.జగన్‌కి వ్యతిరేకంగా ఎవరు ఎన్ని పొత్తులు పెట్టుకున్నా,బీసీలంతా జగన్‌తోనే పొత్తు పెట్టుకున్నారన్నారు.ఈ కార్యక్రమంలో బిసి మంత్రులు బొత్స సత్యనారాయణ,సీదిరి అప్పలరాజు,జోగి రమేష్, కారుమూరి నాగేశ్వరరావు, గుమ్మనూరు జయరామ్,చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణలు మాట్లాడుతూ ఏలూరులో నిర్వహించిన బిసి గర్జనతో సభలో ఎపిరాజకీయ ముఖచిత్రం మారిపోయిందన్నారు. టిడిపి హయంలో బిసిలను బానిసలుగా వాడుకున్నారని ఆరోపించారు. సిఎం జగన్ బిసిలను మన రాష్ట్రాభ్యున్నతి దోహదం చేసే వెన్నుముక తరగతులుగా భావిస్తున్నారన్నారు. సీఎం జగన్ రాష్ట్రంలో బిసిల పరిస్థితిని మార్చారన్నారు. బిసిలకు ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. రాష్ట్రంలో 136 బిసి కులాలున్నాయని సిఎం జగన్ గుర్తించి వారికి అన్ని విధాలూ న్యాయం చేస్తున్నారన్నారు.

# ఇక ఖర్గే

≫ కూడా ఆయనకు అందచేసారు. 24 ఏళ్లతర్వాత గాంధీ కుటుంబేతర నేత పార్టీ అధ్యక్ష పగ్గాలుచేపట్టారు. ఆయనపై పోటీచేసి ఓటమి పాలయిన తిరువనంతపురం ఎంపి శశిథరూర్‌కూడా ఖర్గేకు సంపూర్ణ సహకారం అందిస్తామని ప్రకటించారు. ఈ క్షణాలు ఎంతో ఉద్విఘ్నభరితమైనవని పార్టీలోని అన్ని వర్గాలకు ఎంతో రుణపడి ఉన్నాని అన్నారు. ఒక కార్మికుడి కుమారుడు సాధారణ పార్టీ కార్యకర్తగాపనిచేసిన తాను ఇపుడు పార్టీకి అధ్యక్షుడిగా బాద్యతలుచేపట్టానని ఖర్గే పేర్కొన్నారు. ఇది ఎంతో క్లిష్టమైన సమయం అని తనకు తెలుసునని కాంగ్రెస్ పార్టీ స్థాపించిన ప్రజాస్వామ్య వ్యవస్థను విఛ్ఛిన్నంచేసే కుట్రలు జరుగుతున్నాయని ఖర్గే ఆరోపించారు. అబద్ధాలు, విద్వేషం, మతపరమైన కుట్రలను పార్టీ కూకటివేళ్లతో పెకలించి వేసేందుకు కృషిచేస్తుందని ఈ వ్యవస్థను కట్టడిచేసే కృషిచేస్తామని ఖర్గే అన్నారు. రాహుల్ నిర్వహిస్తున్న భారత్‌జోడో యాత్రతో పార్టీ కేడర్ లక్షలాదిగా తరలివస్తున్నారని ఆయన అన్నారు. ఉదయ్ పూర్ డిక్లరేషన్‌ను పూర్తిస్థాయిలో అమలు చేస్తానన్నారు. 50శాతం పార్టీ పదవులన్నింటినీ 50ఏళ్లలోపు యువతకే ఇస్తామని సంస్థాగత ఖాళీలను తక్షణమే భర్తీచేస్తామన్నారు. అలాగే రాజకీయ వ్యవహారాల కమిటీలను కూడా రాష్ట్రాల్లో ఏర్పాటుచేస్తామన్నారు. ప్రస్తుత నవీనభారత్‌లో నిరుద్యోగ యువతకు ఉపాధిలేదని, రైతులందరినీ జీపుచక్రాలకింద తొక్కేస్తున్నారని, మహిళలపై ఆరాచకాలుపెరిగిపోయాయయని ఆయన ధ్వజమెత్తారు. ధరల పెరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, కళ్లుమూసుకుని అధికార పక్షం కొనసాగుతోందని ఆయన ధ్వజమెత్తారు. కొందరు పెట్టుబడిదారులకే ఈప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రస్తుత నవీనభారతావనిలో ఆకలిదప్పులు పెరుగుతున్నాయని, విద్యపై వ్యయం భారీగాపెరిగిందని, వాతావరణ కాలుష్యం మితిమీరిపోయిందన్నారు. ప్రభుత్వం నిద్రపోతోందని, కానీ ఎన్‌ఫోర్స్‌మెంట్; సిబిఐలు మాత్రం 24 గంటలు పనిచేస్తూ ప్రతిపక్షాన్ని తొక్కేసేందుకు పనిచేస్తున్నాయన్నారు. దళితులు, మైనార్టీలను మోసంచేస్తున్నారని, వారికున్న అవకాశాలన్నీ లాగేసుకుంటున్నారన్నారు. గాడ్సేను దేశభక్తుడుగాను, మహాత్మాను దేశద్రోహిగాను అభివర్ణిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. బాబాసాహెబ్ రాజ్యాంగాన్ని మార్చి సంఘ్‌పరివార్‌రాజ్యాంగం అమలుకు కుట్రలుజరుగుతోందని ఎంతమాత్రం కొనసాగనీయబోమని ఖర్గే పేర్కొన్నారు. అంతకు ముందు ఖర్గే రాజ్‌ఘాట్‌కువెళ్లి మహాత్మాగాంధీకి నివాళులర్పించారు. మాజీప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, లాల్‌బహదూర్‌శాస్త్రి, ఇందిరాగాంధీ, మాజీ డిప్యూటిపిఎం జగజ్జీవన్‌రామ్‌ల సమాధులను సందర్శించి నివాళులర్పించారు.

**కొత్త కాంగ్రెస్ చీఫ్ మొట్టమొదటి ఎంపిక**

కాంగ్రెస్ కొత్తచీఫ్ మల్లికార్జున్‌ఖర్గే పార్టీకి ప్రత్యేకించి ఒక స్టీరింగ్‌కమిటీనిఏర్పాటుచేసారు. మొత్తం 47 మంది సభ్యుల్ని నామినేట్‌చేసిన ఈ కమిటీలో పలువురు సీనియర్లుఉన్నారు. మాజీప్రధాని మన్మోహన్‌సింగ్; మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలను కూడా ఈ కమిటీలో నియమించారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ స్థానంలోనే ఈ స్టీరింగ్‌కమిటీ పనిచేస్తుందని వెల్లడించారు. ఇకపై పార్టీలో అత్యున్నతస్థాయిలో నిర్ణాయక కమిటీగా ఈస్టీరింగ్‌కమిటీపనిచేస్తుంది. పార్టీ ప్లీనరీసమావేశాలు జరిగేంతవరకూ ఈ కమిటీ కొనసాగుతుందని అన్నారు. వచ్చే కాంగ్రెస్ సమావేశాల తర్వాతనే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. బుధవారం ఉదయమే వర్కింగ్ కమిటీ సభ్యులందరూ రాజీనామాలు చేసారు. కొత్త చీఫ్ ఎన్నిక కావడంతో కొత్తకమిటీలు ఏర్పాటుకు అనుగుణంగా రాజీనామాలుచేసారని తెలిపారు. వర్కింగ్‌కమిటీ సభ్యులు, ఎఐసిసి ప్రధాన కార్యదర్శులు, ఇన్ఛార్జిలు అందరూ రాజీనామాలుచేసినట్లు సంస్థాగత వ్యవహారాలప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ వెల్లడించారు. వీరందరినీ కూడా స్టీరింగ్‌కమిటీలో చేర్చినట్లు ఆయన తెలిపారు. సమిష్టి నాయకత్వమే పార్టీని ముందుకు నడిపిస్తుందని, అవసరమైతే సోనియా, రాహుల్‌లనుకూడా సంప్రదించి పార్టీని ముందుకు నడిపిస్తామన్నారు. వారు దేశం కోసం ఎంతోచేసారని, వారి సలహా పార్టీ శ్రేయస్సుకు మంచిదని అన్నారు. వారి సలహా మద్దతును పొందగలుగుతామన్నారు. అందుకు ఎలాంటి భేషజాలు అవసరం లేదని ఖర్గే అన్నారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌ను అమలు చేస్తానని, పార్టీ పదవుల్లో 50శాతం 50 ఏళ్లలోపు వారితో భర్తీచేస్తామని అన్నారు. యువత, రైతులు, మహిళలు చిన్నవ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడతామని ప్రకటించారు.

# టెక్కలిలోనూ పాగా

≫ గ్రామ సచివాలయాలు, విత్తనం నుంచి పంట కొనుగోలు దాకా ఆదుకునే రైతు భరోసా కేంద్రాలు,విలేజీ క్లినిక్స్ కనిపిస్తున్నారన్నారు. ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ పైలట్ ప్రాజెక్టు ప్రారంభమందన్నారు. వచ్చే ఉగాది నుంచి పూర్తి స్థాయిలో అమలువుందన్నారు.ఇలాంటి మార్పులు కనిపిస్తున్నప్పుడు ప్రతి కార్యకర్త,నాయకుడు కుడా 175కి 175 స్థానాలు ఎందుకు సాధించలేమన్నారు.ప్రతి గ్రామంలోను, నియోజకవర్గంలో కార్యకర్తలుగా.నాయకులుగా ఎవ్వరు చేసే వాళ్లు చేయాలన్నారు.టెక్కలి,కుప్పం నియోజకవర్గంలో కుడా మంచి విజయాలు నమోదు చేసామన్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:26/10/22

DAY - SINGAM SERIES Dr No:158
1st Prize Rs.100000/- 774396
2nd Prize Rs.7000/- 02128
3rd Prize Rs.3500/-
01423 09511 14523 18369 27656
59833 86099 97532 99409 99818
4th Prize Rs.200/-
0733 2026 2362 4491 5451 7004 7390
8990 9928 9938
5th Prize Rs.100/-
0071 0127 1386 3276 3481 8262 8450
8625 9287 9829
6th Prize Rs.50/-
0044 1912 3088 4076 5149 6608 8300
0471 1933 3102 4100 5263 6681 8417
0583 1982 3188 4162 5350 7393 8463
0759 2120 3319 4278 5421 7396 8614
0888 2297 3325 4286 5723 7594 8714
1111 2299 3350 4316 5754 7670 8941
1145 2337 3416 4389 6015 7728 9130
1294 2376 3465 4471 6191 7793 9724
1441 2566 3603 4537 6202 7832 9727
1489 2615 3701 4564 6251 7965 9880
1545 2625 3768 4615 6274 8107
1595 2641 3799 4795 6294 8115
1603 2652 3879 4807 6384 8175
1824 3004 3974 4952 6407 8194
1839 3037 4005 5043 6562 8249

DAY - KUIL SERIES Dr No:158
1st Prize Rs.100000/- 435972
2nd Prize Rs.7000/- 41814
3rd Prize Rs.3500/-
04652 11951 20718 26950 33910
34784 45757 57225 59705 66858
4th Prize Rs.200/-
0028 1332 2194 2304 2360 4254 4679
6154 6859 7853
5th Prize Rs.100/-
0451 1364 3715 3904 4808 6008 7014
8184 8419 9167
6th Prize Rs.50/-
0328 1464 3009 5026 6389 8340 9516
0345 1473 3075 5038 6449 8348 9546
0348 1481 3242 5124 6519 8379 9608
0364 1506 3281 5203 6542 8455 9628
0455 1638 3350 5286 6547 8560 9647
0559 1956 3423 5323 6653 8604 9763
0702 2019 3478 5406 6905 8711 9782
0719 2423 3784 5532 7232 8721 9786
0826 2516 4371 5559 7243 8735 9835
0974 2561 4503 5679 7523 8794 9907
1015 2571 4567 5756 7659 8850
1253 2647 4803 6113 7769 8972
1344 2653 4901 6259 7819 9151
1366 2713 4961 6291 7832 9237
1380 2792 4986 6382 8182 9383

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:26/10/22

DAY - ROSA SERIES Dr No:158
1st Prize Rs.100000/- 629638
2nd Prize Rs.7000/- 28695
3rd Prize Rs.3500/-
06248 24420 33285 36440 40578
42434 46241 46768 47879 71059
4th Prize Rs.200/-
0359 2305 2444 3882 4589 7486 8035
9277 9727 9784
5th Prize Rs.100/-
0778 2660 4108 4793 4828 5151 7090
7186 8464 8974
6th Prize Rs.50/-
0004 1210 2184 4482 6217 7916 9555
0044 1219 2270 4498 6251 8216 9557
0057 1221 2293 4742 6263 8409 9560
0167 1291 2323 4781 6443 8557 9573
0210 1472 2396 5109 6620 8671 9602
0376 1562 2461 5184 6786 8700 9618
0468 1577 2570 5384 6998 8764 9761
0502 1590 2788 5524 7150 8780 9926
0664 1627 2802 5539 7378 9048 9934
0842 1660 2821 5551 7414 9083 9996
1054 1735 2958 5788 7441 9104
1060 1935 2998 5969 7469 9169
1147 2000 3063 6032 7470 9251
1179 2039 3516 6061 7605 9353
1195 2076 4033 6152 7724 9391

DAY - DEER SERIES Dr No:158
1st Prize Rs.100000/- 164247
2nd Prize Rs.7000/- 13684
3rd Prize Rs.3500/-
07703 26041 33069 37045 39283
39759 44255 44623 55993 92623
4th Prize Rs.200/-
0324 0833 2352 3503 4300 5436 6797
7679 8551 9788
5th Prize Rs.100/-
0205 1871 1873 2348 2923 3168 4280
5081 6885 8932
6th Prize Rs.50/-
0079 1501 3003 4636 5898 7712 9005
0175 1538 3034 4641 6505 7811 9293
0240 1797 3073 4803 6519 7983 9319
0556 1841 3190 4849 6539 8089 9366
0643 1844 3407 4875 6674 8093 9395
0808 1860 3476 5252 6736 8110 9460
0916 1935 3689 5418 6737 8155 9530
0937 2184 3691 5541 6774 8182 9608
1021 2221 3705 5548 7241 8198 9642
1099 2245 4102 5559 7278 8302 9810
1163 2760 4149 5562 7479 8375
1177 2788 4199 5633 7483 8510
1197 2813 4467 5680 7506 8514
1319 2891 4495 5718 7529 8664
1366 2938 4562 5865 7585 8811

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:26/10/22

DAY - THANGAM SERIES Dr No:158
1st Prize Rs.100000/- 234784
2nd Prize Rs.7000/- 31441
3rd Prize Rs.3500/-
02228 05362 26702 34807 36529
49450 65481 83831 91175 98655
4th Prize Rs.200/-
0847 2400 3342 4143 4266 5261 6667
7304 7840 9493
5th Prize Rs.100/-
0032 0189 0914 5541 6439 8831 9114
9163 9746 9975
6th Prize Rs.50/-
0069 1469 3175 4884 5968 7186 8502
0316 1783 3344 4885 6322 7322 8979
0393 1809 3433 5016 6538 7421 8984
0439 1849 3704 5019 6557 7567 9241
0472 2028 3708 5203 6615 7585 9323
0535 2198 3932 5258 6674 7613 9649
0549 2252 3962 5322 6761 7627 9650
0597 2256 4211 5600 6977 7691 9651
0625 2436 4238 5608 6979 7812 9668
0694 2737 4335 5609 6981 7834 9939
0775 2881 4376 5660 7028 8232
0843 2927 4710 5742 7065 8289
0984 2964 4715 5884 7096 8290
0999 3101 4775 5940 7100 8407
1151 3174 4828 5954 7108 8458

DAY - VAIRAM SERIES Dr No:17
1st Prize Rs.50000/- 856139
2nd Prize Rs.7000/- 05776
3rd Prize Rs.3500/-
28574 38639 43857 50466 52238
54878 55606 85449 92895 94033
4th Prize Rs.200/-
0021 0079 1081 3011 5167 5378 5855
6414 6688 8555
5th Prize Rs.100/-
2588 2999 3390 4506 5425 5843 6467
6678 7062 7645
6th Prize Rs.50/-
0216 1456 2631 4265 5761 7619 8804
0218 1494 2668 4292 5953 7765 8819
0422 1508 2763 4611 6357 7796 9005
0501 1524 3333 4688 6398 7827 9130
0621 1635 3338 4735 6404 7875 9146
0650 1694 3456 4763 6454 7878 9183
0728 1742 3480 4989 6520 7934 9534
0806 1796 3521 5008 6572 8043 9820
0839 1801 3763 5017 7084 8044 9941
0966 2030 3767 5022 7111 8179 9972
0998 2171 3866 5121 7331 8268
1112 2256 3998 5199 7382 8321
1131 2337 4049 5523 7426 8456
1169 2493 4057 5673 7477 8625
1409 2548 4175 5686 7525 8777

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:26/10/22

DAY - NALLANERAM SERIES Dr No:158
1st Prize Rs.50000/- 522946
2nd Prize Rs.7000/- 92582
3rd Prize Rs.3500/-
10395 18172 18821 52324 59140
63452 65316 67686 81931 97343
4th Prize Rs.200/-
1386 1740 2253 4058 4197 4960 5276
5897 6330 9411
5th Prize Rs.100/-
1798 1855 3864 4031 4148 5720 6205
6315 6483 6840
6th Prize Rs.50/-
0080 1610 3723 5109 6745 7672 9268
0082 1642 3726 5189 6951 8098 9387
0159 1840 3788 5190 6957 8178 9456
0198 1904 3806 5271 7028 8274 9531
0252 2111 3898 5568 7048 8298 9826
0284 2138 3952 5584 7182 8470 9841
0328 2208 4080 5695 7307 8538 9942
0352 2344 4124 5912 7412 8550 9950
0577 2516 4617 5994 7414 8775 9961
0623 2703 4688 6198 7493 8925 9976
0629 2756 4764 6219 7511 8940
0800 2918 4933 6446 7518 9185
0817 2979 4941 6454 7519 9186
1061 3203 5063 6475 7572 9235
1609 3336 5095 6573 7575 9252

DAY - MANI SERIES Dr No:17
1st Prize Rs.50000/- 229709
2nd Prize Rs.7000/- 84881
3rd Prize Rs.3500/-
13519 16498 21174 23017 30133
50266 62254 73560 80946 94853
4th Prize Rs.200/-
0237 0857 2280 2585 4263 4629 5158
5263 5781 8623
5th Prize Rs.100/-
1832 1970 2262 2752 5261 6310 6834
6997 7418 8963
6th Prize Rs.50/-
0079 1544 2852 5051 6020 6947 8614
0163 1644 2988 5089 6101 7230 8618
0374 1676 3102 5159 6187 7345 8794
0560 1862 3104 5211 6225 7383 8918
0722 1988 3464 5267 6288 7397 9209
0748 2113 3603 5268 6381 7785 9245
0844 2178 3613 5294 6621 7866 9286
0924 2183 3968 5443 6626 7867 9475
1109 2351 3992 5458 6734 7894 9492
1209 2457 4027 5506 6751 8007 9768
1271 2532 4284 5523 6813 8397
1285 2625 4389 5633 6820 8437
1287 2627 4473 5641 6869 8474
1466 2732 4539 5832 6890 8515
1508 2790 4543 5928 6940 8572

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:26/10/22

DAY - KUMARAN SERIES Dr No:158
1st Prize Rs.50000/- 623219
2nd Prize Rs.7000/- 47514
3rd Prize Rs.3500/-
05322 16690 24969 28984 33884
50491 53983 75109 81780 91303
4th Prize Rs.200/-
0748 1401 2736 2937 3000 4606 5558
7086 8447 8468
5th Prize Rs.100/-
0744 1323 1967 2484 4367 5346 6447
6484 8261 8531
6th Prize Rs.50/-
0026 1264 2902 4358 6038 7436 9422
0164 1322 3170 4390 6083 7540 9446
0395 1464 3201 4413 6286 7934 9667
0400 1591 3510 4544 6299 7935 9769
0449 1696 3565 4675 6434 8236 9893
0478 1758 3656 4734 6457 8500 9895
0496 1840 3741 4995 6605 8627 9925
0512 2175 3746 5011 6668 8677 9927
0696 2475 3786 5056 6720 8686 9933
0731 2566 3855 5429 6736 8810 9980
0887 2632 3925 5482 6813 9010
0993 2633 3944 5601 6868 9026
0994 2709 4085 5664 6873 9038
1099 2808 4112 5845 6876 9057
1183 2876 4288 6034 7402 9218

DAY - VISHNU SERIES Dr No:158
1st Prize Rs.50000/- 958172
2nd Prize Rs.7000/- 36835
3rd Prize Rs.3500/-
08501 08586 20915 37024 46092
58322 70433 81602 83431 93777
4th Prize Rs.200/-
0486 4585 6575 6709 6720 7010 7402
7730 9169 9528
5th Prize Rs.100/-
0391 0928 1804 1924 2245 5041 6275
7969 8213 9013
6th Prize Rs.50/-
0150 0941 2390 4352 5767 7512 9372
0195 0976 2414 4353 5780 7670 9388
0264 1120 2556 4402 5939 7695 9486
0378 1153 2625 4404 6399 7996 9607
0442 1176 2970 4434 6462 8022 9628
0534 1230 2985 4438 6618 8204 9697
0585 1438 3016 4493 6679 8216 9710
0606 1441 3247 4836 6827 8221 9740
0679 1527 3291 5031 6980 8245 9963
0712 1693 3551 5243 6981 8547 9966
0852 1717 3610 5334 7029 8584
0877 1944 3711 5388 7248 8636
0888 1947 3744 5711 7337 8694
0923 2251 3767 5727 7453 8770
0935 2321 4278 5755 7481 8918

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:26/10/22

SWARNALAXMI SERIES Dr No:158
1st Prize Rs.50000/- 843613
2nd Prize Rs.7000/- 54601
3rd Prize Rs.3500/-
19435 21334 32506 43206 54128
54977 65816 76721 87638 98540
4th Prize Rs.200/-
0067 2882 3425 3836 4831 6202 8901
8945 9225 9580
5th Prize Rs.100/-
0635 1038 1105 1338 4459 4483 7120
7256 7754 9081
6th Prize Rs.50/-
0124 1898 3671 5057 5922 7328 8906
0135 2097 3722 5076 6089 7383 8959
0289 2334 3749 5084 6125 7400 8991
0427 2535 3869 5089 6183 7616 9131
0432 2536 3932 5115 6287 7752 9150
0440 2620 3948 5132 6568 7783 9174
0462 2638 4181 5247 6587 7804 9222
0657 2712 4231 5313 6635 7991 9290
0894 2798 4287 5315 6852 8469 9390
0912 2859 4289 5316 6888 8509 9940
1030 2948 4572 5338 6899 8539
1115 3118 4574 5580 6991 8645
1616 3394 4718 5712 7140 8737
1664 3514 4802 5761 7148 8751
1832 3516 5044 5905 7293 8899

DAY - LION SERIES Dr No:17
1st Prize Rs.50000/- 218940
2nd Prize Rs.7000/- 31371
3rd Prize Rs.3500/-
18576 29617 31714 42960 53160
64342 64829 75263 86319 97927
4th Prize Rs.200/-
0608 2352 3348 4308 5224 5230 5818
9313 9377 9689
5th Prize Rs.100/-
0882 1738 2470 3388 3661 4122 4673
5576 5781 9789
6th Prize Rs.50/-
0039 2001 3025 4948 6301 7379 9342
0645 2034 3108 5082 6445 7481 9394
0670 2070 3268 5131 6454 7552 9490
0688 2106 3392 5144 6492 7764 9512
0736 2169 3458 5313 6609 7849 9614
0865 2224 3606 5365 6685 8016 9696
0937 2243 3671 5381 6712 8043 9766
1149 2268 4220 5457 6727 8061 9819
1193 2295 4500 5480 6744 8177 9839
1616 2367 4505 5572 6782 8729 9944
1697 2491 4517 5898 6816 9058
1729 2691 4521 5954 6878 9068
1742 2703 4630 6003 6886 9105
1904 2708 4721 6006 6971 9300
1995 2958 4806 6192 7372 9314



బుధవారం ఢిల్లీలో రాజ్‌ఘాట్‌వద్ద గాంధీజీకి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ కొత్త అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

# టిఆర్ఎస్ ఎమ్మెల్యేలకు డబ్బు ఎర!

**హైదరాబాద్, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికల నేపథ్యంలో అధికార టిఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు ఎంఎల్ఎలను కొనుగోలు చేసేందుకు కుట్ర పన్నిన ఘటన వెలుగు చూసింది. మరో వారం రోజుల్లో మునుగోడు ఎన్నికలు జరగనున్న సమయంలో చోటుచేసుకున్న ఈ పరిణామం రాష్ట్రంలో రాజకీయంగా పెను దుమారం రేపే అవకాశాలు వున్నాయి. అధికార పార్టీ ఎంఎల్ఎలను కొనుగోలు చేసేం దుకు వంద కోట్ల రూపాయల డీల్ జరిగిందని తెలుస్తోంది. ఒక్కో ఎంఎల్ఎకు 25 కోట్ల రూపాయల నగదు ఇచ్చేందుకు ఢిల్లీకి చెందిన కొందరు ప్రయత్నించినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో శివార్లలోని మొయినాబాద్‌లో గల అజీజ్‌నగర్ వద్ద వున్న పీవీఆర్ ఫాం హౌస్‌పై సైబరాబాద్ పోలీసులు బుధవారం రాత్రి మెరుపు దాడి నిర్వహించగా లెక్కలో లేని 15కోట్ల రూపాయల నగదు లభ్యమవగా ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డారు. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో టిఆర్ఎస్ ఎంఎల్ఎలను కొనుగోలు చేసేందుకు ఒక ప్రధాన పార్టీ ప్రయత్నిస్తుందని అధికార టిఆర్ఎస్ నాయకులు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫరీదాబాద్‌కు చెందిన రామచంద్రభారతి, సింహయాజులు, హైదరాబాద్‌కు చెందిన నందగోపాల్ పోలీసులకు పది కోట్ల రూపాయల నగదుతో దొరికపోయారు. టిఆర్ఎస్ ఎంఎల్ఎలు రేగా కాంతారావు, పైలట్ రోహిత్ రెడ్డి, గువ్వల బాలరాజు, బీరం హర్షవర్ధన్ రెడ్డిలతో రామచంద్ర భారతి, సింహ యాజులు, నందగోపాల్‌లు బేరసారాలు చేస్తున్న సమయంలో పోలీసులు దాడులు నిర్వహించారు. పోలీసుల రాకతో ఎంఎల్ఎలతో పాటు వారితో మాట్లాడుతున్న ముగ్గురు వ్యక్తులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. పోలీసుల దాడుల సమయంలో ఈ నగదు ఎక్కడిదనే దానిపై రామచంద్ర భారతి, సింహయాజులు, నందగోపాల్ సరైన సమాధానం చెప్పక పోవడంతో నగదును జప్తు చేయడంతో పాటు ముగ్గురిని అరెస్టు చేశారు.

# రోడ్డు ప్రమాదం

≫ ఆసుపత్రికి తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే అమెరికా నుంచి సమాచారాన్ని కుటుంబసభ్యులకు అందించారు. సాయి నర్సింహా చెన్నయ్‌లోని హిందుస్తాన్ ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తి చేశాడు. క్యాంపస్ సెలక్షన్స్‌లో ద్వారా ఉద్యోగం లభించింది. అయితే ఎంఎస్ చేయాలన్న కోరికతో ఉద్యోగానికి రాజీనామా చేశాడు. అమెరికాలో సీటు రావడంతో ఆగస్టు 5వ తేదీన అమెరికాకు వెళ్లాడు. కుమారుడు మృతి చెందడంతో తల్లిదండ్రులు శ్రీనివాస్, సుశీలలు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతుడి సోదరి నందిని చెన్నయ్‌లో సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. ఇదే గ్రామానికి చెందిన సిద్దిరెడ్డి ఐశ్వర్య కూడా ప్రమాదానికి గురైన వ్యానులోనే ఉండగా ఆమె స్వల్ప గాయాలతో బయటపడినట్లు తెలిసింది.

## వారం - వర్జ్యం

27-10-2022 గురువారం

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, కార్తిక మాసం, శుక్ల పక్షం, కార్తి స్వాతి

విదియ మ.01-38; విశాఖ మ.01-55

వర్జ్యం సా. 04-45 ల 07-17

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఉత్సాహంగా గడుస్తుంది. విద్యార్థులు వృత్తి విద్యాకోర్సుల్లో చేరతారు.

**వృషభం:** ప్రతికూలతలు ఎదురవుతాయి. సమయస్ఫూర్తితో పనులు పూర్తి చేస్తారు.

**మిథునం:** ఉద్యోగులకు పనివత్తిడి ఉంటుంది. చిరు వ్యాపారులకు లాభం.

**కర్కాటకం:** శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు. సాహితీ సభలకు హాజరు.

**సింహం:** ముఖ్యమైన నిర్ణయాలు అమలు. ధర్మ రక్షణకై పాటు పడతారు.

**కన్య:** వృధా కాలక్షేపం చేస్తారు. ఉద్యోగులకు పదోన్నతి/స్థాన చలనం.

**తుల:** జీవిత భాగస్వామి ద్వారా స్థిరాస్తి కలిసొస్తుంది. దేవాలయాలు సందర్శిస్తారు.

**వృశ్చికం:** భూమి తగాదాలు తీరి లబ్ధి పొందుతారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**ధనుస్సు:** బాల్య మిత్రులను కలుసుకుంటారు. సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మకరం:** సాహస కృత్యాల్లో పాల్గొంటారు. క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**కుంభం:** ఆధ్యాత్మిక చింతన అలవడుతుంది. ముఖ్యమైన నిర్ణయాలు అమలు.

**మీనం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. హోల్ సేల్ వ్యాపారులకు లాభదాయకం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

మొత్తం బాధితులు 63.39కోట్లు

మరణాలు-65.86 లక్షలు

**దేశంలో**

తాజా కేసులు - 829

మరణాలు - 4

**తెలంగాణలో**

తాజా కేసులు- 79

మృతులు -0

# డిసెంబర్ చివరికి టిడ్కో ఇళ్లు

≫ ప్రారంభానికి సిద్ధమవుతున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు.అక్టోబరు చివరి నాటికి ఈ ఇళ్ళ నిర్మాణాన్ని అధికారులు చెప్పినట్లుగా ప్రారంభించాలని సీఎం జగన్ ఆదేశించారు.అంతే కాకుండా వీటి నిర్మాణాన్ని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి అవినీతికి. అవకతవకలకు తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. ఇళ్ల పట్టాల కోసం చేసిన ఖర్చుకాకుండా కేవలం నిర్మాణం కోసమే గడిచిన ఆర్ధిక సంవత్సరంలో సుమారు రూ.3,600కోట్లు ఖర్చు చేసినట్లు సిఎం జగన్మోహనరెడ్డి తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.13,105 కోట్లు నిర్మాణాల కోసం ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. ల్యాండ్ సర్వేని పూర్తి చేయడానికి తగినంత సాంకేతిక పరికరాలను సమకూర్చుకోవాలన్నారు.సర్వేకు సంబంధించి డేటా భద్రతపైనా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.దీనిపై అనుభవం ఉన్న వ్యక్తులు, సంస్థలతో మాట్లాడాలని అధికారులకు సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.ఈ మాసాంతానికి కల్లా కోర్టు కేసుల వివాదాల్లోని ఇళ్ల పట్టాలపై స్పష్టత కోసం ప్రయత్నించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసారుసమగ్ర భూసర్వే కోసం అత్యాధునిక టెక్నాలాజీతో రూపొందించిన డ్రోన్‌లను సరిగ్గా వినియోగించాలన్నారు. కాలనీల్లో అన్ని మౌలిక సదుపాయాలు కీలకంగా మురుగునీటి పారుదల వ్యవస్థ,మంచినీటి సదుపాయం. అందుబాటులో విద్య, వైద్యవంటి సౌకర్యాలు అత్యావసరం ఏర్పాటు కావాలన్నారు. ఇటుకల తయారీ యూనిట్లు కాలనీలకు దగ్గరలో ఏర్పాటు చేయాలన్నారు. జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కోసం రూ.30,691కోట్లును వ్యయమవుతుందన్నారు, ఇందుకు అనుగుణంగా ప్రాథమిక అంచనాను వేయడం జరిగిందన్నారు.మొత్తం కాలనీల సామాజిక రూపకల్పన కోసం రూ.33,406కోట్లు అంచనా అవుతుందన్నారు జగనన్న కాలనీల్లో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సిస్టమ్)ను, అంతర్గతదారులు, మంచినీటి సరఫరా, విద్యుత్తు సదుపాయం, పారిశుద్ధ్యం కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలని, సిఎం జగన్ అన్నారు..ఈ క్రమంలో జరిగే పనుల్లో పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమాణాలుండాలన్నారు,కాలనీలంటే ఇళ్ళ సుముహంగా ఉండటం కాదన్నారు,అవసరాన్ని బట్టి వీటిని ఊళ్ళగా అభివృద్ధి చేయాలన్నారు.ఈ కాలనీల్లో సకల సదుపాయాలుండాలన్నారు. ఇవి ముమ్మందు గ్రామాలు, నగరపంచాయతీలుగా అభివృద్ధి చెందేదిశలో చర్యలుండాలన్నారు.ప్రతి కాలనీలో విద్యాసంస్థ.విలేజీ క్లినిక్,బస్‌బేలు,ఇతర సదుపాయాలు అందుబాటులో ఉండాలన్నారు.మార్కెట్ నిర్వహణ ఉండాలన్నారు.ఈ కాలనీల్లో చేపట్టే ప్రతి పనిలోను క్వాలిటీ కన్పించాలన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా వినియోగించే ఆటోమేటిక్ ట్రక్కుల్లో ప్రతి దానికి జీపీఎస్, ప్రాసెసింగ్ చేసేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు.ప్రతి వీధి చివరల్లో తడి,పొడి చెత్తను ప్రాసెసింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు.రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో చెత్త రహితంగా తీర్చిదిద్దే దిశలో చర్యలను చేపట్టినట్లు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి(జగన్) స్పష్టం చేసారు.ఇందులో భాగంగా రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు వీలుగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఈ దిశలో అధికారులు ప్రణాళికా యుత్తంగా కార్యచరణను చేపట్టాలన్నారు.

ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించే కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయాలన్నారు.అందుకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా వార్డుకు రెండు చొప్పున, రాష్ట్ర వ్యాప్తంగా 8వేల ఆటోమెటిక్ ట్రక్కులను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.రాష్ట్రమంతటా వ్యర్ధ జలాల శుద్ధికోసం ట్రీట్‌మెంటు ప్లాంట్లును ఏర్పాటు చేస్తామన్నారు. ప్రాధాన్యతా క్రమంలో విశాఖ నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.ప్రతి గ్రామం.పట్టణం,నగరం ఆకర్షణీయంగా ఉండే విధంగా చర్యలుండాలన్నారు.మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధను చేపట్టాలన్నారు.ఎక్కడా మంచినీటి తలెత్తకూడదన్నారు.వేసవిని దృష్టిలో ఉంచుకుని చర్యలు చేపట్టాలన్నారు.భోగాపురం ఎయిర్‌పోర్టు,బీచ్ కారిడార్ ప్రాజెక్టు, పోలవరం నుంచి గోదావరి జలాలను పైపుల ద్వారా విశాఖకు తరలిస్తామన్నారు.ఈ పనులన్నింటిని శరవేగంగా పూర్తి చేయా లన్నారు.నాలుగు వారాల తరువాత ఈ అంశాలపై సమీక్షను నిర్వహించాలన్నారు. విశాఖలో 1.43 లక్షల మందికి పట్టాలు ఇచ్చేందుకు సర్వం సిద్ధమన్నారు.విశాఖలో మంజూరు చేసిన ఇళ్ళ నిర్మాణం వేగవంతంగా జరగాల్సివుందన్నారు, ఆ దిశలో అధికారులు దృష్టి పెట్టాలన్నారు.సమీక్షా సమావేశంలో గృహనిర్మాణశాఖా మంత్రి మంత్రి జోగి రమేష్,పురపాలన పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్. ఏపీఎస్‌హెచ్‌సీఎల్ ఛైర్మన్ డి.దొరబాబు, సిఎస్ కె.విజయానంద్ గృహ నిర్మాణ శాఖ స్పెషల్ సిఎస్ అజయ్‌జైన్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ స్పెషల్ సిఎస్ వై శ్రీలక్ష్మి, ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ చీఫ్ కమిషనర్ జి.సాయిప్రసాద్, ఆర్ధికశాఖ కార్యదర్శి కెవివి సత్యనారాయణ,సఏపీ టీడ్కో ఎండీ సీహెచ్ శ్రీధర్,సీసీఎల్ ఎండీ ఇంతియాజ్, గృహనిర్మాణశాఖ ప్రత్యేక కార్యదర్శి రాహుల్ పాండే,గృహనిర్మాణ ఆర్ధిక సంస్థ ఎండీ డాక్టర్ లక్ష్మీషా ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కాన్పు చేశారు..కాటన్ మరిచారు

## బాధిత మహిళకు రాయవెల్లూరు సిఎంసి రూ. 15 లక్షలు చెల్లించాలంటూ తీర్పు


జింకారెడ్డి శేఖర్

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 26 ప్రభాతవార్త:** ఓ వైద్యుడి నిర్లక్ష్యంపై బుధవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కారాల కమీషన్ ప్రెసిడెంట్ జింకారెడ్డి శేఖర్ సంచలన తీర్పునిచ్చారు. ఓరోగిపై నిర్లక్ష్యంగా వ్యవహరించారని పేర్కొంటూ...ఈ నేపథ్యంలో బాధిత మహిళకు రూ. 15 లక్షల రూపాయల నష్టపరిహారం చెల్లించాలంటూ తమిళనాడు రాష్ట్రంలోని రాయవేలూరులోని క్రిస్టియన్ మెడికల్‌కాలేజ్ (సీఎంసీ) యాజమాన్యాన్ని ఆదేశించారు. వివరాల్లోకి వెలితే జిల్లాలోని ఏఎస్‌పేటకు చెందిన ఫాతీమ్ భార్య షేక్‌రశీలభాను కాన్పుకోసం సిఎంసిలో అడ్మిట్ అయింది.

ఆడబిడ్డను ప్రస వించిన రసీలను 2015 డిసెంబరు 3న హాస్పిటల్ నుండి డిశ్చార్జ్ చేశారు. అయితే ఇంటికి వెళ్లిన తర్వాత ఆమెకు కడుపునొప్పి రావడం ఆ నొప్పి తీవ్రం కావడం జరిగింది. సుమారు రెండేళ్ళపాటు రసీల హైదరాబాద్, విజయవాడ, రాయవేలూరు తదితర ప్రాంతాల్లోని తొమ్మిది ఆసుపత్రులు తిరిగి చికిత్స పొందినా ఫలితం లేకుండా పోయింది. చివరకు 2017 జూన్ 17న నెల్లూరులోని కిమ్స్ (బొల్లినేని) ఆసుపత్రిలో చేరగా అక్కడి వైద్యులు పరీక్షించి రశీలభాను కడుపులో 18-17 సెంటీమీ టర్ల పరిమాణంగల దూది (కాటన్) ఉందని నిర్ధా రణ అయింది. కిమ్స్ వైద్యులు శస్త్రచికిత్స చేసి ఆమె కడుపులోని కాటన్‌ను తొలగించారు. తనకు జరిగిన ఈ అన్యాయంపై రశీలభాను 2017 నవం బరు 30న వినియోగదారుల ఫోరమ్‌ను ఆశ్రయించారు.

**కనువిప్పు కలిగేలా తీర్పు**

కేసు విచారణలో భాగంగా ఓ అడ్వకేట్ కమీషన్‌ను నియమించడం..అడ్వకేట్ కమీషన్ కిమ్స్ వైద్యులైన డాక్టర్ వంశీకృష్ణను విచారించడం జరిగింది. రశీలభాను కడుపులో దూది వున్న విషయం వాస్తవమేనని పేర్కొన్న ఆయన తాను శస్త్రచికిత్స చేసి దాన్ని తొలగించినట్లు పేర్కొన్నారు. దీనితోపాటు రశీలభాను కాన్పుకు సంబంధించి సీఎంసీ స్పాంజ్ అకౌంట్‌రికార్డును వినియోగదారుల కమీషన్ పరిగణలోకి తీసుకుంది. శస్త్రచికిత్సకు 6 కాటన్ స్పాంజ్‌లు వినియోగించినట్లు స్పాంజ్ అకౌంట్ రికార్డులో నమోదైంది. అందులో ఒక కాటన్ స్పాంజ్‌ను రశీలభాను కడుపులో వదిలేసి కుట్లు వేశారు.

రికార్డులో నమోదుచేసిన 6 సంఖ్యను కొట్టివేసి 5గా చేతితో వ్రాయడం కమీషన్ గుర్తించింది. వాదప్రతివాదాలు విన్న తర్వాత వివిధ ఆసుపత్రులలో పొందిన చికిత్సకు.. శారీరిక.. మానసిక వేదనకు గురైన రశీలభానుకు రూ. 15 లక్షల రూపాయలు నష్టపరిహారంగా చెల్లించాలని నెల్లూరు వినియోగదారుల కమీషన్ ప్రెసిడెంట్ జింకారెడ్డి శేఖర్ తీర్పునివ్వడం గమనార్హం. 45 రోజుల్లో ఈ పరిహారం చెల్లించక పోతే తీర్పు వెలువడ్డ రోజు నుండి 9 శాతం వడ్డీతో మొత్తాన్ని చెల్లించాలని ఆయన ఆదేశించారు.



## శ్రీవారి ఆలయంలో నవంబరు 1న పుష్పయాగం

**తిరుమల,అక్టోబరు 26 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి నవంబర్ 1వ తేదీ మంగళవారం మధ్యాహ్నం ఆగమోక్తంగా పుష్పయాగం నిర్వహించనున్నారు. ప్రతి ఏటా వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిసిన తరువాత వచ్చే శ్రవణా నక్షత్రాన దేవదేవుడు గోవిందునికి పుష్పయాగం జరిపించడం పరిపాటి.

ఈ ఏడాది కూడా ఇటీవలే సాలకట్ల బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ నేపథ్యంలో నవంబర్ 1న శ్రీనివాసుడి జన్మనక్షత్రం శ్రవణానక్షత్రం వస్తుండటంతో ఆ రోజు శాస్త్రోక్తంగా పుష్పయాగం జరుగుతుంది. ఆ రోజు ఉదయం శ్రీవారి ఆలయంలో రెండవ అర్చన, రెండవ గంట, నైవేద్యం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీమలయప్ప స్వామి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణమండపానికి వేంచేపుచేసి స్నపనతిరుమంజనం నిర్వహిస్తారు. అక్కడ పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర ద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. అదేరోజు మధ్యాహ్నం 1గంట నుంచి సాయంత్రం 5గంటల వరకు వివిధ రకాల పుష్పాలు,పత్రాలతో వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు.

## ధ్యానారామంలో నెలరోజులు రుద్రాభిషేకాలు



**తిరుమల, అక్టోబరు 26ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీకమాసం సందర్భంగా ఎస్వీ వేద విశ్వవిద్యాలయం ఆవరణలోని ధ్యానారామంలో రుద్రాభిషేకం మొదలుపెట్టారు. తొలిరోజు బుధవారం ఉదయం ఈ రుద్రాభిషేకం వేడుకగా జరిగింది. ఉమామహేశ్వరస్వామివారికి, బృహదీశ్వరస్వామివారికి పంచామృత అభిషేకం, రుద్రాభిషేకం నిర్వహించారు. కార్తీకమాసం ముగిసేవరకు ప్రతిరోజూ ఉదయం 6గంటల నుంచి 7గంటల వరకు జరిగే రుద్రాభిషేకాన్ని ఎస్వీబిసి ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది. శివలింగానికి పాలు, పెరుగు, తేనె, నెయ్యి తదితరపదకొండు ద్రవ్యాలతో పదకొండు సార్లు రుద్రం, నమకచమక మంత్ర సహితంగా అభిషేకించారు.

# విద్యుత్‌రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలు

## రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి పెద్దిరెడ్డి


సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 26 ప్రభాతవార్త:** ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరాయంగా అందిచడమే ప్రభుత్వ లక్ష్యమని..ఇందులో భాగంగానే ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర విద్యుత్‌రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుడుతున్నారని రాష్ట్ర విద్యుత్, అటవీశాఖామంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో బుధవారం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని ముత్తుకూరు మండలంలోని నేలటూరు ఏపిజెన్‌కో ధర్మల్‌పవర్‌స్టేషన్ సమీపంలో ఏర్పాటుచేసిన హెలీప్యాడ్, పైలాన్, బహిరంగసభావేదికలను ఆయన మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, సీఎం ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్, ఏపిజెన్‌కో ఎండీ శ్రీధర్, జిల్లా కలెక్టర్ కేవీఎన్‌చక్రధర్‌బాబులతో కలిసి పరిశీలించారు. అనంతరం పెద్దిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య ధర్మల్‌పవర్‌స్టేషన్ మూడవయూనిట్‌కు స్వర్గీయ వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేయగా నేడు ఆయన తనయుడైన వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ప్రారంభిస్తుండడం శుభపరిణామమన్నారు.

రాష్ట్రంలో అన్నదాతలకు పగటిపూట 9 గంటలపాటు విద్యుత్ అందిస్తున్నామన్న మంత్రి విద్యుత్‌రంగంలో తమ ప్రభుత్వం చేపడుతున్న అనేక ప్రాజెక్టుల వల్ల ఖర్చుతో మనకు అవసరమైన విద్యుత్‌ను మనమే ఉత్పత్తి చేసుకొనే అవకాశం కలుగుతోందన్నారు. గురువారం ఏపిజెన్‌కో మూడవయూనిట్‌ను.. వచ్చే ఫిబ్రవరిలో విజయవాడ వద్దగల నార్ల తాతారావు ధర్మల్‌పవర్‌స్టేషన్‌లో ఏడవ యూనిట్‌ను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని..ఈ రెండు యూనిట్ల ఏర్పాటుతో రాష్ట్రంలో విద్యుత్ కొరత పూర్తిగా తగ్గిపోయి ప్రజలకు నిరంతరం విద్యుత్ అందించే వీలు కలుగుతుందన్నారు. కాగా ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, నుడా వైస్‌చైర్మన్ బాపిరెడ్డి, ఏపిజెన్‌కో డైరక్టర్ చంద్రశేఖర్‌రాజు, చీఫ్ ఇంజనీర్ నాగరాజు, నెల్లూరు ఆర్‌డిఓ మలోలాతోపాటు పలువురు జిల్లాస్థాయి అధికారులు, జెన్‌కో ఇంజనీర్లు పాల్గొన్నారు.

## అల్లూరి జిల్లాలో ధాన్యం కొనుగోలుకు 13.50 లక్షలు గోనెసంచులు సేకరణ

### జిల్లా సివిల్ సప్లయిస్ డియం గణేష్‌కుమార్

**రాజవొమ్మంగి, అక్టోబరు 26, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలుకు 13.50 లక్షల గోనెల సంచులను సేకరణ చేస్తున్నట్లు జిల్లా సివిల్ సప్లయిస్ డియం గణేష్‌కుమార్ తెలిపారు. బుధవారం రాజవొమ్మంగి మండలం జెడ్డంగి రైతు బరోసా కేంద్రంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలులో పాటించవలసిన నిబంధనలు, యాప్‌లో అప్‌లోడ్ చేసే పద్దతులుపై రైతు సహాయకులు (వలంటీర్లు), టెక్నికల్ అసిస్టెంట్లకు ఒక రోజు శిక్షణ ఇవ్వడం జరిగింది. అనంతరం డియం గణేష్‌కుమార్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ జిల్లాలో 56 ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 29 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి 172 మంది రైతు సహాయకులు, 56 మంది టెక్నీషియన్లు పనిచేయడం జరుగుతుందన్నారు. రంపచోడవరం, చింతూరు డివిజన్లల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని తూర్పుగోదావరి, కాకినాడ, కొనసీమ జిల్లాలో గల రైస్‌మిల్లులకు తరలించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం జిసిసి వద్ద ఉన్న 2 లక్షల గోనెసంచులను కొనుగోలు కేంద్రాలకు ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో డియం గణేష్‌కుమార్, రంపచోడవరం ఏయస్ఓ శ్రీహరి, డి.యస్.ఓ ఆర్.శివప్రసాద్,జెడ్డంగి సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రవీణ్, వై.అనూష పాల్గొన్నారు.

# అక్షరాలను అమ్ముకునే సంస్కృతికి ఇకనైనా తెరదించండి

## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని




**సచివవాలయం, అక్టోబరు 26, ప్రభాతవార్త:** అక్షరాలను అమ్ముకునే సంస్కృతికి ఇకనైనా తెరదించాలని ఈనాడు అధినేత రామోజీరావు మానసిక పరిస్థితిపై జాలి వేస్తుందని వైద్య ఆరోగ్య శాఖా మంత్రి విడదల రజిని ఘాటుగా స్పందించారు. బుధవారం సచివాలయంలో పబ్లిసిటీ సెల్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 75 ఏళ్లుగా ఉత్తరాంధ్రలోని ఉద్దాన ప్రాంతాల్లో కిడ్నీ బాధితులు ఉన్నారని అప్పటి నుంచే ఏ ప్రభుత్వాలు చర్యలు తీసుకోలేదని 2019లో రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మొదటి సారిగా కిడ్నీ బాధితుల కోసం పలాసలో 200 పడకల వైద్యశాల నిర్మాణానికి రూ.50 కోట్లు కేటాయించి అన్ని సౌకర్యాలతో నిర్మించే కార్యక్రమం చేపట్టామన్నారు. అదే విధంగా ఉద్దాన ప్రాంతాల్లో సురక్షిత తాగునీరు అందించేందుకు రూ.700 కోట్లుతో ప్రాజెక్టును ప్రారంభించి 80 శాతం చేశారని.. ఈ ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని తెలిపారు. ఉద్దానంలోని కిడ్నీ బాధితుల కోసం 17 ల్యాబ్‌లు ఏర్పాటు చేయడంతో పాటు 67 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇదంతా వైఎస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జరిగినప్పటికీ వీటిపై ప్రభుత్వానికి కితాబు ఇవ్వకపోగా ఉద్దానంలో ఏ ఉద్దరించారంటూ తప్పుడు కథనాలు రాయించిన రామోజీరావు ఏం ఆశిస్తున్నారో అర్థం కావట్లేదన్నారు. టిడిపి అధినేత చంద్రబాబును అధికారంలోకి తేవడమే ధ్యేయంగా అధికార పార్టీపై విమర్శలు చేసి అభాసుపాలుచేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. గతంలో ఎందుకు ఉద్దానంలో వైద్య ఆరోగ్య చర్యలు తీసుకోలేకపోయిందో అప్పుడే ప్రశ్నించాల్సి ఉండిపోయి ఇప్పుడు స్పందించడం ఎంతవరకు న్యాయం అన్నారు. ఇదంతా చూస్తుంటే ఉద్దానంపై ప్రేమ లేదని స్వార్థం కోసమే కథనాలు రాస్తున్నారని విమర్శించారు. ఈ విధంగా వైద్య ఆరోగ్య శాఖను నీరుగార్చే విధంగా పత్రికలు పనిచేయడం సరికాదన్నారు. మీరు ఎన్ని నీతిమాలిన రాతలు రాసినా జనం నమ్మే పరిస్థితి ప్రజలు కోసం పనిచేసే వైఎస్సార్సీ ఉత్తరాంధ్ర ప్రజలు అండగా ఉంటారని తెలిపారు.

## 29న తిరుమలలో పెద్దశేష వాహనం



**తిరుమల, అక్టోబరు 26 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై 29వతేదీ శనివారం దేవదేవుడు ఏడుతలల పెద్దశేషునిపై విహరించనున్నాడు. దీపావళి పర్వదినం ముగిసిన నాల్గవరోజు చవితి ఘడియల్లో సాయంత్రం 7గంటలకు శ్రీవేంకటేశ్వరుని ఉత్సవమూర్తి మలయప్పస్వామిపెద్దశేషుని వాహనంగా చేసుకుని ఊరేగనున్నారు. దీపావళి ఆస్థానంవేడుకగా జరుపుకున్న నాల్గవరోజు నాగులచవితి పర్వదినం రావడం, పెద్దశేషునిపై ఆలయ మాఢవీధుల్లో ఊరేగడం ప్రత్యేకత. శ్రీవేంకటేశ్వరస్వామి సహస్రనామాలతో శేషసాయి, శేషస్తుత్యం, శేషాద్రి నిలయం అంటూ నిత్యపూజ లందుకుంటున్నాడు. అటు రామావతారంలో లక్ష్మణుడిగా, కృష్ణావతారంలో బలరాముడిగా స్వామివారికి అత్యంత సన్నిహితునిగా వ్యవహరించే ఆదిశేషువు శ్రీవైకుంఠంలోని నిత్యసూర్యులలో ఆద్యుడు.

## ఎఎన్‌యును వరించిన టైమ్స్ అంతర్జాతీయ ర్యాంకు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు26, ప్రభాతవార్త:** వర్సిటీకి మరోక అంతర్జాతీయర్యాంకు వచ్చింది. లండన్‌కు చెందిన ప్రముఖ టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్‌సంస్థ ప్రపంచ స్థాయిలో విశ్వవిద్యాలయాలకు నిర్వహించిన సర్వేల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మెరిసింది. టైమ్స్ సంస్థ ప్రకటించిన ర్యాంకుల్లో సబ్జెక్ట్ కేటగిరిలో సత్తాచాటింది. ఇంజనీరింగ్ విభాగంలో అంతర్జాతీయ స్థాయిలో 801-1000వ ర్యాంకు, జాతీయ స్థాయిలో 37వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు పొందింది. ఫిజికల్ సైన్సెస్‌లో అంతర్జాతీయ స్థాయిలో 1001ప్లస్ వ ర్యాంకు, జాతీయ స్థాయిలో 40, రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు సాధించి తన దిశను మరొకసారి విశ్వవ్యాప్తం చేసుకుంది. ఈ

**సమష్టికృషితోనే ర్యాంకులు: వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్**

సందర్భంగా వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దినదినాభివృద్ధి చెందుతూ మరోమారు అంతర్జాతీయ స్థాయిలో మెరవడం గొప్పవిషయమన్నారు.ఉన్నత స్థాయి విలువలతో కూడిన విద్య, పరిశోధనల ద్వారా ఇటువంటి విజయాలు సాధ్యమౌతాయనిఅన్నారు. రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బండి కరుణ మాట్లాడుతూ వర్సిటీ కీర్తిప్రతిష్టలు పెరిగాయని, రానున్నరోజుల్లో విశ్వవిద్యాలయం మరిన్ని విశిష్ట ర్యాంకులు పొందాలని, అందుకు తగిన విషయం ప్రతీ ఒక్కరు రెట్టించిన ఉత్సాహంతో విధులు నిర్వహించాలని సూచించారు.

## శిఖాకాష్, సరికొండ నరసింహరాజులకు కలేకూరి ప్రసాద్ పురస్కారాలు


కలేకూరి స్మారక పురస్కారాలు అందుకుంటున్న శిఖాకాష్,సరికొండ ఇన్‌సెట్‌కలేకూరి ప్రసాద్

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రఖ్యాత దళిత,బహుజన, సకలజన సంక్షేమ కవి కలేకూరి ప్రసాద్ స్మారక పురస్కారాలు ఈ ఏడాది నేటితరం అభ్యుదయ కవులుశిఖాకాష్(నూజివీడు), సరికొండ నరసింహరాజు (జగ్గయ్యపేట) లభించాయి. తెలుగు సాహిత్యంలో ఈ తరం మహాకవిగా గుర్తింపు పొందిన రచయిత కలేకూరి ప్రసాద్. విప్లవ కవితోద్యమంతో ఆరంభమైన ఆ సాహిత్య ప్రయాణం దళిత.బహుజకవితా సౌధాల నిర్మాణం వరకు సాగింది.కారంచేడు ఉద్యమం సమయంలో తన కలం ద్వారా,ఉద్యమాల ద్వారా స్పందించిన కవి కలేకూరి.ఆయన కంచికచర్లలో దళిత కూలీ కోటేశును అప్పటి భూస్వాములు సజీవ దహనం సంఘటనతో ప్రేరిపితులయ్యారు. కళాశాల విద్యను అభ్యసిస్తునే ఆంగ్లపై మంచి పట్టుసాధించారు.కారంచేడు తదితర దళిత ఉద్యమాల ప్రభావం ఆయనపై ఉంది. నిర్భయంగా కవిత్వం రాసే కలేకూరి కవితలు అత్యంత జాగృతాన్ని కలిగించాయి.ఆయన రాసిన" కర్మభూమిలో పూసిన ఓ పువ్వా". భూమికి పచ్చని రంసేనట్లు పాటలు సినిమాల్లోను వచ్చి మంచి గుర్తింపు పొందాయి.దిక్కార కవిత్వంలో దిట్టగా పేరొందిన కలేకూరి మంచి అనువాదకుడు. పలు పత్రికల్లో ఆయన సబ్ ఎడిటర్‌గా, అనువాదకునిగా పని చేసారు. వరంగల్‌లో అభ్యుదయ, విప్లవ, దళిత, బహుజన సాహిత్యంపై ఒక సెమినార్‌కు వెళ్లిన ప్రసాద్ ఆర్‌ఈసీ భవనాలపై నుంచి ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా ఆరోగ్యపరంగా దెబ్బతిన్నారు. అనంతర కాలంలో ఆయన మిత్రుల దగ్గర ఆశ్రయం తీసుకుంటూ అనారోగ్యంతో మరణించారు. 2013 అక్టోబరులో 25న మరణించిన కలేకూరి 60వ జయంతిని విజయవాడ ప్రెస్ క్లబ్బులో బహుజన రచయితల వేదిక(బరవే), దళిత చైతన్య స్రవంతి, సామాజిక న్యాయ పోరాట సమితి, ఎపి మేధావుల పోరం(ఎన్‌సిసి) విభాగం, క్రైస్తవ సాహిత్య అకాడమీ. సంయుక్త నిర్వహించాయి. బహుజన రచయిత తంగిరాల సోని అధ్యక్ష తన జరిగిన ఈ సభలో అభ్యుదయ కవులు శిఖాకాష్(నూజివీడు), సరికొండ నరసింహరాజులకు కలేకూరి స్మారక పురస్కారాలు లభించాయి.పలువు ప్రముఖ బహుజన,దళిత, అభ్యుదయ కవులు, విశ్లేషకులు గుంటూరు లక్ష్మీనర్సయ్య,అనిత్ డ్యానీ, మట్టాప్రభాత్ వారికి కలేకూరి స్మారక అవార్డులు అందజేసారు.కలేకూరి స్మారక అవార్డు గ్రహీతలపై ఏపీ మేధావులఫోరం అధ్యక్షుడు జి. విజయ కుమార్,సంక్షిప్త సాహిత్య విశ్లేషణ చేసారు.

# వడ్డమానులో ఆక్రమణలపై రాజకీయ లొల్లి

## చెరువు ఆక్రమణలు తొలగించాలని నోటీసులు
## తీవ్ర మనోవేదనకు గురై నిరుపేద గుండెపోటుతో మృతి
## కొండ పోరంబోకు ఆక్రమణల జోలికి వెళ్లని అధికారులు
## అధికారులపై స్థానిక అధికార పార్టీ నేతల ఒత్తిడి!


చెరువు భూమిలో జొన్నకటి నాగేశ్వరరావు నిర్మించుకున్న ఇల్లు

**తుళ్లూరు, అక్టోబరు 26, ప్రభాతవార్త:** తుళ్లూరు మండల పరిధిలోని వడ్డమాను గ్రామంలో ఆక్రమణలపై తీవ్ర దుమారం రేగుతుంది. వడ్డమాను గ్రామ పరిధిలోని 123 సర్వే నంబరులో చెరువు భూములు ఉన్నాయి. 176 సర్వే నంబరులో కొండ పోరంబోకు భూములు ఉన్నాయి. అయితే గత టీడీపీ ప్రభుత్వంలో పేదలు చెరువు, కొండపోరంబోకు భూములను 120 కుటుంబాలు ఆపుకుని ఇళ్లు నిర్మించుకున్నారు. అప్పట్లో అధికారులు తూతూమంత్రంగా హడావుడి చేశారే గానీ ఆక్రమణలు తొలగించలేదు. అయితే వైఎస్సార్ సిపి ప్రభుత్వం వచ్చాక ఆక్రమణలు తొలగించి ప్రభుత్వం వాటిని స్వాధీన పరుచుకుంటుందేమో అనుకున్నారు.

కానీ అధికార పార్టీ నేతలు కేవలం చెరువు భూములలో జరిగిన ఆక్రమణలు మాత్రమే తొలగించాలని అధికారులపై ఒత్తిడి చేస్తున్నారు. గ్రామంలో ఇళ్లు ఉన్నవారుకూడా కొండ పోరంబోకు భూములను అక్రమించుకున్నారు. అక్టోబరు 18వ తేదీన రెవెన్యూ, పంచాయతీ అధికారులు ఉమ్మడిగా చెరువు భూములను అక్రమించుకున్న వారికి నోటీసులు ఇచ్చారు.

**అధికారుల నోటీసులు.. గుండెపోటుతో నిరుపేద మృతి**

అధికారులు అక్రమణలు తొలగించాలని సంబంధిత వ్యక్తులకు నోటీసులు ఇచ్చారు. జొన్నకూటి నాగేశ్వరరావు అనే పేద రైతుకు కూడా అక్టోబర్ 18వ తేదీన నోటీసులు ఇచ్చారు. అప్పు చేసి సదరు స్థలంలో ఇళ్లు నిర్మించుకున్నామని.. ఇప్పుడు ఒక్కసారిగా ఖాళీచేసి వెళ్లిపోమంటే ఎక్కడకు వెళ్లాలని.. మరోచోట ప్రత్యామ్నాయంగా చూపించాలని అధికారులను నాగేశ్వరరావు కోరారు. ఖాళీ చేయకపోతే ఇళ్లను కూల్చేస్తామని హెచ్చరించడంతో జొన్నకూటి నాగేశ్వరరావు మనో వేదనకు గురయ్యాడని ఆయన కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇంటిపై ఉన్న కప్పును తొలగిస్తూ జొన్నకూటి నాగేశ్వరరావు ఒక్కసారిగా గుండెపోటు వచ్చి కుప్పకూలిపోయి మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

**అధికార పార్టీనేతల మధ్య కుమ్ములాటే కారణం**

గతంలో ఎవరైతే సదరు చెరువు స్థలాల్లో ఇళ్లు నిర్మించుకోమని చెప్పారో.. వారే ఇప్పుడు అధికారులపై ఒత్తిడి తెచ్చి అక్రమణలు తొలగించాలని పట్టుబట్టినట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనికి కారణం గ్రామంలోని అధికారపార్టీ నేతల మధ్య ఉన్న ఆదిపత్యపోరే అని తెలుస్తుంది. ఏదేమైనా అధికారులు కొండపోరంబోకు భూములు వదిలేసి చెరువు భూముల్లో ఉన్న పేదలను మాత్రమే ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. గ్రామంలోని అధికార పార్టీ నేతల మధ్య ఉన్న వర్గపోరు పేదలకు గూడు లేకుండా చేస్తుందని గ్రామంలో చర్చనీయాశంగా మారింది. దీనిపై రెవెన్యూ, పంచాయతీ అధికారులను వివరణ కోరగా పొంతనలేని సమాధానం చెబుతున్నారు.

## మా బిడ్డకు బెయిల్ వచ్చేందుకు సహకరించండి

### కోడికత్తి శ్రీను కుటుంబ సభ్యులు

**విజయవాడ,అక్టోబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం జగన్మోహనరెడ్డిని ఆయనపై విశాఖ విమానాశ్రయంలో కోడి కత్తితో హత్యాయత్నం చేసిన శ్రీను కుటుంబ సభ్యులు బుధవారం కలుసుకున్నారు. స్పందన కార్యక్రమంలోభాగంగా సిఎం జగన్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందజేసారు.నాలుగేళ్ల కితం సార్వత్రిక ఎన్నికలకు ముందు విశాఖ విమానాశ్రయంలో అప్పటి విపక్షనేత,ఇప్పటి సిఎం జగన్‌పై ఒక యువకుడు కోడి కత్తితో దాడి చేసారు. దీంతో ఆయన గాయపడ్డారు.ఈ ఘటనలో శ్రీనును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి శ్రీను ఈ కేసులో నాలుగేళ్లుగా రిమాండ్ ఖైదీగా ఉన్నారు.పలు పర్యాయాలు న్యాయస్థానం శ్రీను బెయిల్ పిటిషన్ తిరస్కరించింది.ఈ నేపథ్యంలో హత్నాయత్నం కేసులో నిందితునిగా ఉన్న శ్రీను కుటుంబం బుధవారం ఉదయం సిఎం జగన్ కార్యాలయానికి న్యాయవాది సలీమ్‌తో కలసి వచ్చారు.శ్రీను తల్లి సావిత్రి,తండ్రి సోదరుడు సుబ్బరాజులనే తనను కలుసుకునేందుకు సిఎం జగన్ అనుమతినికోరారు. మొదటఆయన అందుకు అనుమతినిచ్చినట్లు కథనాలు ప్రచారంలోకి వచ్చాయి. న్యాయస్థానం పరిధిలోని ఈ కేసు విషయంలో సిఎం జగన్‌ను కలుసుకునేందుకు సిఎంవో అధికారులు అనుమతిని నిరాకరించినట్లు సమాచారం. సిఎం జగన్‌ను నేరుగా కలిసే అవకాశం లేకపోవడంతో శ్రీను కుటుంబ సభ్యులు అతని బెయిల్ లభించేందుకు వీలుగా నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసి)ని ఇవ్వాలని సిఎం జగన్‌కు విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రాన్ని ఆయన కార్యాలయంలోని ఫిర్యాదుల విభాగంలో అందజేసారు. వయోభారంతో ఉన్న తమ పోషణ కష్టంగా మారిందని, జాలి చూపించాలని కోరుతూ సిఎం జగన్‌మోహన్ రెడ్డి కార్యాలయంలో శ్రీను కుటుంబసభ్యులు వినతి పత్రాన్ని అందజేసారు. అనంతరం శ్రీను తల్లి సావిత్రి మీడియాతో మాట్లాడుతూ సిఎం జగన్‌ను తాము కలుసుకోలేదని,అందుకు అనుమతి లభించక పోవడంతో వినతి పత్రాన్ని ఫిర్యాదుల విభాగంలో అందజేసినట్లు తెలిపారు.

వార్త

నిరంతరం ఎదుటివారి మెప్పుకోసం తాపత్రయపడేవాడు తన సహజగుణాలు, మనశ్శాంతి కోల్పోతాడు.

-శామ్యూల్ జాన్సన్

# ప్రశ్నార్థకంగా ఇంజినీరింగ్ విద్య!

కాలంతోపాటు మానవ అవసరాలు కూడా మారిపోతున్నాయి. మారిన కాలానుగుణంగా సమాజం కూడా మార్పు చెందాలి. విద్య విషయంలో గత శతాబ్దకాలంలో ఎన్నో మార్పులు, చేర్పులు చోటు చేసుకుంటున్నాయి. అంతకుముందు ఎన్నడూలేని విధంగా మూడు దశాబ్దాల క్రితం ఒక్కసారిగా ఇంజినీరింగ్ విద్యకు అత్యంత ప్రాధాన్యత లభించింది. అంతకుముందు ఇంజినీరింగ్ విద్య అనేది అత్యంత పరిమితంగా ఉండేది. కేవలం అతికొద్ది కాలేజీలే ఉండేవి. కానీ ఆ తర్వాత కంప్యూటర్, సాఫ్ట్‌వేర్ ప్రవేశంతో ఇతర దేశాలతోపాటు భారతదేశంలో కూడా ఇంజినీరింగ్ విద్యకు ఎక్కడలేని ప్రాధాన్యత లభించింది. ఇంజినీరింగ్ చదువుపై ఉన్నతవర్గాల్లోనే కాదు సామాన్యులకు సైతం ఆసక్తి పెరిగిపోయింది. ఇంజినీరింగ్ చదవగానే అమెరికా లాంటి విదేశాల్లో ఉద్యోగం, డాలర్లలో జీతం, ఇక దేశంలో కూడా పెద్దపెద్ద మహానగరాల్లో అనేక సంస్థల్లో అత్యున్నత జీతం,హోదాలభిస్తుండడంతో ఇంజినీరింగ్ విద్య అభ్యాసనం పట్ల విపరీతంగా మోజు పెరిగిపోయింది. దేశవ్యాప్తంగా పుట్టగొడుగుల్లా కాలేజీలు పుట్టుకువచ్చాయి. 1947లో భారత్‌లో 44 ఇంజినీరింగ్ కాలేజీలు ఉంటే అందులో కేవలం మూడువేల రెండు వందల సీట్లుమాత్రమే ఉండేవి.ఇప్పుడు దాదాపు మూడు వేల ఐదువందల కాలేజీలకుపైగా పెరిగిపోయాయి. సీట్ల సంఖ్య దాదాపు పదిహేడున్నర లక్షలు దాటిపోయాయి. అయినా డిమాండ్ మొన్నటివరకు విపరీతంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులతో సాఫ్ట్‌వేర్ రంగానికి కొంత ప్రాముఖ్యత తగ్గడంతో ఇప్పుడు ఇంజినీరింగ్ విద్య పట్ల మోజు తగ్గింది. కేవలం ఇంజినీరింగ్ డిగ్రీ సంపాదించినంత మాత్రాన ప్రతిష్టాకరమైన సాఫ్ట్‌వేర్ కంపెనీల్లో ఉద్యోగం సాధించడం అంత సులభం కాదనే విషయాన్ని విద్యార్థులు గ్రహిస్తున్నారు. అందుకే యేడాదియేడాదికి ఇంజినీరింగ్‌లో చేరే విద్యార్థుల సంఖ్య తగ్గిపోతున్నది. ఈ విద్యాసంవత్సరంలో తెలంగాణలో దాదాపు పదిహేనువేల సీట్లు ఖాళీగా మిగిలిపోయాయి.మరొకపక్క ఇప్పటికే మరెన్నో కాలేజీలు మూతపడ్డాయి.నిన్న ఎంసెట్ కౌన్సిలింగ్ చివరిదశ సీట్లకేటాయింపు కార్యక్రమం ముగిసిపోయింది. తెలంగాణ రాష్ట్రంలో మొత్తం 177 కాలేజీల్లో 79వేల 346 ఇంజినీరింగ్ సీట్లలో 63వేల900 మంది అభ్యర్థులకు మాత్రమే సీట్లు కేటాయించగలిగారు.మిగిలిన సీట్లభర్తీ కోసం స్పాట్ అడ్మిషన్లు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే కొన్ని కాలేజీల్లో మాత్రం ఇంజినీరింగ్ సీట్లకు ఇంకా డిమాండ్ ఉంది. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తున్న ఆ కాలేజీల్లో సీటు కోసం పోటీపడుతూనే ఉన్నారు. లక్షలాది రూపాయలు చెల్లిస్తున్నారు. ప్రభుత్వపరంగా కూడా ఈసారి ఇంజినీరింగ్ విద్యకు ఫీజులు భారీగా పెంచారు. దేశవ్యాప్తంగా పరిస్థితి ఇందుకు విరుద్ధంగా లేదు. అధికశాతం కాలేజీల్లో నాణ్యతా ప్రమాణాలు అంతకంతకు దిగజారిపోతున్నాయనే ఆందోళనలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా ఉత్తీర్ణులు అవుతున్న తొంభైశాతం మంది గ్రాడ్యుయేట్లలో సాఫ్ట్‌వేర్ పరిశ్రమల్లో పనిచేసే నైపుణ్యం అంతగా లేదనే ఆయా కంపెనీలు అభిప్రాయపడుతున్నాయి. అందుకు అవసరం మేరకు సిబ్బంది,ఉన్నసిబ్బందిలో కూడా చాలా మందికి బోధనా సామర్థ్యం లేకపోవడం కారణాలుగా చెప్తున్నారు. అఖిల భారత సాంకేతిక విద్యామండలిలో నిబంధనల ప్రకారం ఎంతమంది విద్యార్థులకుఎంతమంది అధ్యాపకులు ఉండాలి? ఉన్న ఇంజినీరింగ్ సీట్ల ప్రకారం లెక్కచూస్తే లక్షకుపైగా అర్హులైన అధ్యాపకులు అవసరం. కానీ క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి లేదు. ఇంకొకపక్క కనీస వసతులు, లైబ్రరీ, వర్క్‌షాప్ లాంటి మౌలిక సౌకర్యాలు లేని కాలేజీలు కూడా ఎన్నోఉన్నాయి.దీనికితోడు కంప్యూటర్, సాఫ్ట్‌వేర్ పరిశ్రమల్లో నిత్యం కొత్తకొత్త మార్పులు చోటు చేసుకుంటున్నాయి. యేడాదియేడాదికి అవసరాలు మారిపోతున్నాయి. దానికి అనుగుణంగా ఆ అవసరాలను తీర్చే విధంగా విద్యాబోధనలో మార్పులు చేయాలి. అది కొన్ని యాజమాన్యాలకు తలకుమించిన భారంగా తయారవుతున్నది. అందుకు తగిన అధ్యాపకులు దొరకడం కూడా కష్టతరమే. ఫలితంగా ఇంజినీరింగ్ విద్య అభ్యసించిన అధికశాతం విద్యార్థులకు అదొక డిగ్రీ లాగానే ఉపయోగపడుతున్నది. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేషన్, సరైన ఉపాధి కల్పించలేకపోతున్నది. కేవలం ఐదు, పది శాతం మాత్రమే ప్రైవేట్ కంపెనీల్లో అత్యున్నతమైన జీతభత్యాలతో చేరిఉపాధి పొందుతుంటే మిగిలిన తొంభైశాతంపైగా ఇంజినీరింగ్ విద్యార్థులు ఏళ్లతరబడి ఉద్యోగాల వేటలో కాలం గడుపుతున్నారు. దొరికిన చిన్నచిన్న ఉద్యోగాలతో జీవనం గడుపుతున్నారు. ఏ ఉద్యోగం లభించక నిరాశతో కుమిలిపోతున్న ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్ లక్షల సంఖ్యలో ఉన్నారు. కళాశాలలో ప్రమాణాల పతనంవల్ల అంతిమంగా విద్యార్థుల జీవితాలు అంధకారం అవుతున్నాయి. ఇతర విద్యాసంస్థలతోపాటు ఇంజినీరింగ్ కాలేజీలు కూడా వ్యాపారంగా రూపాంతరం చెందాయి. ఆశ్రితపక్షపాతం, అవినీతి, కుల,మత ప్రాతిపదికలు చోటు చేసుకోవడంతో చదువుల నాణ్యతకు శాపంలా మారింది. ఉన్నత విద్యలో ప్రధానంగా ఇంజినీరింగ్ విభాగాన్ని దళారులకు విడిచి పెట్టకుండా ప్రభుత్వమే నాణ్యతను కాపాడేందుకు నడుం కట్టాలి. నిధుల కొరత లేకుండా చూడాలి. ఇంజినీరింగ్ డిగ్రీ చేతికి వస్తే చాలు తమ పిల్లలు అత్యంత సుఖవం తమైన జీవితాన్ని గడుపుతారనే భ్రమను తల్లిదండ్రులు విడనాడాలి. విద్యను ఒక వ్యాపారంగా భావించే కోచింగ్ కేంద్రాలు, ఇంజినీరింగ్ కాలేజీలు యువతను మాయలో ముంచెత్తి వారి జీవితాలతో ఆటలాడుకోవడం ఏమాత్రం

అధికారయుతమైన సెన్సార్‌షిప్ ద్వారా పుస్తకాలను నిషేధించడం అవివేకం. అహేతుకం. ప్రజలు ఏం చదవాలో, ఏం చదవకూడదో నిర్ణయించే అధికారం ప్రభుత్వానికి ఉండడం ప్రమాదకరం.



నెహ్రూ

దారిద్ర్య విమోచనానికి దివ్యమంత్రాలు దీర్ఘదృష్టి, స్పష్టమైన లక్ష్యం, కఠోరపరిశ్రమ, వజ్రసంకల్పం, చక్కని క్రమశిక్షణ.



ఇందిరాగాంధీ

## ప్రజావాక్కు



### ధాన్యం ఆరబోతతో ప్రమాదాలు

పంటలో తేమను తగ్గించుకొనేందుకు రైతులు రహదారుల ఇరుపక్కల ధాన్యం ఆరబెట్టడంవల్ల చాలామంది వాహనచోదకులు ప్రమాదాలబారిన పడుతున్నారు. అప్పుడప్పుడు వర్షాలు కూడా కురుస్తుండడం వల్ల పొలాల వద్ద ఆరబెట్టుకునేందుకు తగిన సదుపాయాలు లేక రహదారులపైనే ఆరబెడుతున్నారు. నవంబర్, డిసెంబర్‌లువస్తున్నాయంటే ధాన్యం చేతికొచ్చే సమయం.ధాన్యాన్నికల్లాల్లో ఆరబెట్టే ఆనవాయితీగతంలో ఉండేది. ప్రస్తుతం రోడ్డుమీదనే ఆరబోస్తున్నారు. రోడ్డుకు సగానికిపైగా ధాన్యం పోసి చుట్టూ రాళ్లుపెడుతున్నారు. దీంతోరోడ్డపై వెళ్లే వాహనదార్లకు ప్రమాదం పొంచి ఉంది. ఈ విధానాన్ని ఆర్ అండ్‌బి అధికారులు పట్టించుకోవడం లేదు. రద్దీ లేని రోడ్లపై పెద్దగా ఇబ్బందులు లేకపోయినా రద్దీఉన్నరోడ్లపై ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రభుత్వ అధికారులు వాహనదారుల రక్షణ కొరకు తగిన చర్యలు తీసుకోవాలి.

-పిన్నింటి బాలాజీరావు, హన్మకొండ

### మునుగోడుకు ఎందుకింత పోరాటం

తెలంగాణలో మునుగోడు శాసనభకు జరిగే ఉప ఎన్నిక అన్ని పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో పోరు రసవత్తరంగా మారింది. ప్రభుత్వ యంత్రాంగం అంతా అక్కడే మకాంవేసి గెలుపుకోసం సర్వశక్తులూ ఒడ్డుతున్నది. మంత్రులు అధికారులు రాక సచివాలయం బోసిపోతోంది. ఈ ఎన్నికల్లో ఏ పార్టీ అభ్యర్థి విజయం సాధించినా అధికార పార్టీకి పోయేదిలేదు. ప్రతిపక్షాలకు ఒరిగిందీ లేదు. ఏడాది పాటు శాసనసభ్యత్వం కోసం ఇంత రాద్ధాంతం అవసరమా? అని మేధావులు తలలు పట్టుకుంటున్నారు.యూనిట్‌పరీక్షకే ఇంత హంగామా చేస్తుంటే పోలింగ్ రోజు ఎలాంటి విపత్కర పరిస్థితులు చవిచూడవలసి వస్తోందోనని ఓటర్లు ఆందోళన చెందుతున్నారు. ఎన్నికల కమిషన్ ప్రశాంతంగా అధికశాతం పోలింగ్ జరిగేందుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి.

-యర్రమోతు ధర్మరాజు, ధవళేశ్వరం

### స్పీకర్ పరిధి దాటుతున్నారు?

రాష్ట్రఅసెంబ్లీ స్పీకర్ పదవిరాజ్యాంగబద్ధమైనది. ఆ పదవిలో ఉన్నవారికి కొన్ని పరిధులు ఉన్నాయి. ఇప్పటికే రాష్ట్ర హైకోర్టు రాష్ట్ర రాజధాని అమరావతేనని విస్పష్ట తీర్పు ఇవ్వగా,స్పీకర్ న్యాయమూర్తులను వాస్తవిక దృష్టితో ఆలోచించి విశాఖను రాజధానిగా సమర్థించుకుని పత్రికా ప్రకటనలు చేయడం విడ్డూరంగాఉంది. అసెంబ్లీ స్పీకర్ న్యాయమూర్తులకు సలహాఇవ్వడం వ్యవస్థలను కించపరచడమే!

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### వృద్ధుల వెతలు

సీనియర్ సిటిజన్లకు నేడు సంక్షేమచర్యలు,రాయితీలు మృగ్యమైపోతున్నాయి.ఆస్పత్రులలో వీరికి ప్రత్యేకపడకలు, క్యూలైన్లు ఏర్పాటు చేయాలని వృద్ధపౌరుల ఆలనాపాలన చట్టం నిర్దేశిస్తోంది. కానీ, ఎక్కడా ఇది అమలవుతున్న దాఖలాలు లేవు. వైద్యం కోసం ఏ ఆస్పత్రికెళ్లినా ఇప్పుడు వీళ్లు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. దీంతో వృద్ధ రోగులు ముఖ్యంగా దీర్ఘవ్యాధిగ్రస్తులు నానా ఇక్కట్లు పడుతున్నారు. వయసురీత్యా వీరికి ప్రత్యేక విభాగాలు, కౌంటర్లు ఏర్పాటు చేయడం ఎంతైనా అవసరం. అలాగే బ్యాంకులు, పోస్టాఫీసులు, ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా వృద్ధులకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి వెసులుబాటు కల్పించాలి. ఆ దిశగా పాలకులు చర్యలు చేపట్టాలి. అలాగే రద్దైన వృద్ధుల రైళ్ల రాయితీని వెంటనే పునరుద్ధరించి వారికి ఆర్థిక చేయూత కల్పించాలి.

-పి.వి. ప్రసాద్, విజయవాడ

### భూముల ధరతో రాజధాని నిర్ణయం

అమరావతి రాజధాని అని కొందరు, కర్నూలు, విశాఖపట్నం అని మరికొందరు ఎవరిష్టమొచ్చినట్లు వారు అంటున్నారు. పదవుల్లో ఉన్న పెద్దలు కొందరు ఆస్తులు కొన్నారు. వాటి ధర పెరగాలంటే విశాఖపట్నంరాజధానిగా ప్రకటించాలి. అమరావతి రాజధాని అయితే భూమిధరలు పెరుగుతాయని పెట్టుబడిదారులు, రాజకీయనాయకులు భూములు కొన్నారు. అయితే వారి ఆశలు అడియాశలైనాయి. రెంటికిచెడ్డ రేవడిలా తయారైంది విషయం. విశాఖపట్నం రాజధాని అని ఎవ్వరూఊహించలేదు. ఎందుకంటే విశాఖపట్నం అభివృద్ధిచెందిన నగరంకాదు. చూడడానికి భవనాలు, రోడ్లు, ట్రాఫిక్ న్యూయార్క్ నగరం తలపించినా ఇక్కడ నిరుద్యోగం, పేదరికం,మురికివాడల సమస్య ఉంది. పాలకులు పునరాలోచించాలి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

### ధరలను తగ్గించండి!

ఆహారోత్పత్తుల ధరలు దేశంలో 2014నుండి2022 సంవత్సరాల మధ్యకాలంలో 80 శాతం పెరిగిందన్న నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ సంస్థ వార్షిక నివేదికలో వెల్లడికావడం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కావాలి. మరొక పక్క సదరు నివేదిక దేశంలో ఏకంగా 71 శాతం మందికి ఆరోగ్యకర ఆహారం అందుబాటులో లేదని, ఫలితంగా అత్యధికంగా గ్రామీణ భారతీయం పౌష్టికాహార లోపంతో పలు అనారోగ్యసమస్యలకు గురవుతున్నారని తెలియచేయడం ఆందోళనకర అంశం.

-సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇక భారత్ 'సూపర్ స్మార్ట్ చిప్'

*వాస్తవానికి ఇస్రోకు ఒక రోజు ముందే దీపావళి వచ్చిందని ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్ ప్రకటించారు. దీనివల్ల ఇస్రోకు వెయ్యికోట్ల ఆదాయం లభించినట్టు తెలుస్తోంది.ఆ మరుసటి రోజే రిషి సునాక్ బ్రిటన్ ప్రధానికావడం కాకతాళీయమైనా గొప్ప సందర్భం.బ్రిటన్‌కు చెందిన 'వన్‌వెబ్' సంస్థకు చెందిన ఈ ఉప గ్రహాలు అంతరిక్షంలో తిరుగుతూ సమాచారాన్ని అందిస్తాయి. మరికొన్ని నెలల్లో ఇదే సంస్థకు చెందిన మరో 36 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ఇస్రో పంపేందుకు ఓ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇక ఇప్పుడు ఇస్రో సూపర్ స్మార్ట్‌చిప్ అని సంబోధించినా ఏ మాత్రం పొరపాటు అవదు.*



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

భారత సంతతికి చెందిన రిషిసునాక్ బ్రిటన్ ప్రధాని అయ్యారు.వందల ఏళ్లు భారత్‌ను వలసదేశంగా మార్చుకుని పాలించిన బ్రిటన్‌కు ఆయన ప్రధాని కావడం ఓ చారిత్రాత్మక సందర్భం. భారత వైభవానికి, విశిష్టతకు, విద్వత్‌కు చిహ్నం. మన పొరుగు రాష్ట్రమైన కర్ణాటక రాజధాని బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న అంతర్జాతీయ దిగ్గజసంస్థ 'ఇన్ఫోసిస్' వ్యవస్థాపకుల్లో ఒకరైనా నారాయణ మూర్తి కూతురు అక్షిత రిషిసునాక్ భార్య కావడం గర్వకారణం. ఆ విధంగా ఆ ఆనందం ద్విగిణీకతమైంది. రిషి హిందువు. గతంలో భగవద్గీతపై ప్రమాణం చేసి పదవి పగ్గాలు చేపట్టాడు. ఎవరైనా చురుగ్గా, సమర్థవంతంగా పనిచేస్తే వారిని స్మార్ట్ అని, స్మార్ట్ చిప్ అని విశేషణ పదంతో ప్రశంసించడం సహజం, సర్వసాధారణం. ఆ రకంగా వారు 'స్మార్ట్ చిప్స్' అని శ్లాఘిస్తే ఎంత మాత్రం పొరపాటు అవదు. బ్రిటన్ పరిణామం తాజా గుబాళింపు అయితే అగ్రరాజ్యం అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ సైతం భారత మూలాలున్న అమెరికా మహిళ అని మరచిపోరాదు. అలాగే ప్రపంచంలో మరో ఐదు దేశాల్లో భారత సంతతికి చెందినవారు అత్యంత కీలక స్థానాల్లో, పదవుల్లో సేవలుఅందిస్తూ గొప్ప గుబాళింపును వెదజల్లుతున్నారు. అక్కడి ప్రజలవిశ్వాసాన్ని, ప్రమానురాగాల్ని అందుకుంటున్నారు. ఇదంతా దేన్ని తెలియ చేస్తోంది? అని ప్రశ్నించుకుంటే మన వర్తమాన వైభవం,వైభోగం, వికసన, విశాలత్వం, విజ్ఞత-విజ్ఞానాన్ని వెల్లడిస్తోందన్న సమాధానం లభిస్తోంది. స్మార్ట్ చిప్ అనే విశేషణం వ్యక్తులకే కాదు, దేశానికి కూడా అన్వయమవుతుంది. ఆ రకంగా భారతదేశమిప్పుడు ఓ సూపర్‌స్మార్ట్ చిప్ అని, చిప్‌సెట్ అని సంబోధిస్తే పొరపాటు అవదు. ఆ లక్షణాలు, వాతావరణం, దేదీప్యమాన ఉత్సాహ, ఉత్సవంలా కెరటాలు కెరటాలుగా ఎగిసిపడటం కనిపిస్తుంటే కాదని ఎవరైనా ఎలా అనగలరు? ఇందుగలడందు లేడన్న చందంగా ఇప్పుడు సెమీకండక్టర్లు (చిప్‌సెట్స్) అంతటా దర్శనమవుతున్నాయి. ఈ భౌతిక ప్రపంచ చలనగతులకు ఇవి కనిపించని ఇరుసుగా, చోదకశక్తిగా పనిచేస్తున్నాయి. అత్యంత కీలకమైన వీటి డిజైన్, తయారీ, సరఫరాకు ఇకపై భారత్ కేంద్రంగా నిలవబోతోంది. ఇదో గొప్ప పరిణామం. ప్రభావశీల సందర్భం సన్నివేశం. ఇండియా ఇప్పుడు 'స్మార్ట్ చిప్'గా రూపాంతరం చెందుతోందన్నా అతిశయోక్తి అవదు. అమెరికా, దక్షిణ కొరియా, తైవాన్, జపాన్‌లు భారత్‌పై దృష్టి సారించి సమకాలీన సమాజానికి అవసరమైన చిప్ డిజైన్, ఉన్నతీకరణ, తయారీ, పంపిణీకై తమ శక్తిసామర్థ్యాలను, సాంకేతిక నైపుణ్యాలను, పరపతిని పలు విధాలుగా బట్వాడా చేయనున్నాయి. నిజానికిదో అనూహ్యపరిణామం, ప్రపంచం నివ్వెరబోయే నిర్ణయం. ఇందుకు కారణం జియోపొలిటికల్ పరంగా జరుగుతున్న మార్పులు. ఓవైపు ఉక్రేయిన్, రష్యా యుద్ధం, మరోవైపు చైనా, తైవాన్‌పై దాడికి తెగబడేందుకు సిద్ధపడటం, ఇతర చోట్ల దూకుడుగా వ్యవహరించడం.ఈ నేపథ్యంలోనే సెమీకండక్టర్ల తయారీ పరిశ్రమను, చైనా, తైవాన్ నుంచి భారత్‌కు మార్చాలని పెద్దఎత్తున కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు అప్పుడేఅమెరికా తన సెమీకండక్టర్ల విధానంలో కీలక మార్పును ప్రకటించడం గమనార్హం. సెమీకండక్టర్లను, వాటిని తయారు చేసే నిపుణులు చైనా వెళ్లకుండా అమెరికా ఆంక్షలు విధించింది. ఇది సాధారణ విషయం ఎంత మాత్రం కాదు.నాలుగు ప్రధాన దేశాల స్వప్నం పూర్తిగా సాకారమవుతే భారతదేశ భవిష్యత్ సమూలంగా మారిపోవడం ఖాయం. దేశ ఆర్థిక దశ, దిశ అమాంతం కొత్త మలుపు తీసుకుంటుంది. సానుకూల పరిస్థితులు వారిని విపరీతంగా ఆకర్షిస్తుండటం ఇక్కడ కీలకాంశం. ఇప్పటికే తైవాన్‌కు చెందిన ప్రముఖ సెమీకండక్టర్



(చిప్) తయారీ సంస్థ పాక్స్‌కాన్ భారత మూలాలున్న వేదాంత గ్రూపుతో కలిసి సంయుక్తంగా గుజరాత్‌లో భారీ పెట్టుబడితో చిప్‌సెట్స్ తయారీ కంపెనీని ఏర్పాటు చేసేపనుల్లో నిమగ్నమైంది. ఈ ఒక్క చోటనే లక్షన్నర కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టడం అంత ఆషామాషి వ్యవహారం కాదు. ఈ ఒరవడిలో మరిన్ని చిప్స్ తయారీ సంస్థలు ముందుకొస్తున్నాయి. వాస్తవానికిదో గొప్ప విప్లవం, భారత బంగారుభవిష్యత్‌కు రహదారి వేయడం.స్మార్ట్‌ఫోన్లు, కార్లు, కంప్యూటర్లు, గృహోపకరణాలు ఇలా ఒకటేమిటి సమస్త రంగాల సహస్రవస్తువులకు చోదకశక్తిగా నిలుస్తున్న వీటికిడిమాండ్ అపారం. ఇండియా ఆమార్కెట్‌కు వన్నె తేవాలని, తెస్తుందని, ఇతర దేశాలు సంకల్పించడం ఓ అద్భుతం. సువర్ణావకాశం.మేధ, కృత్రిమ మేధ, పరిజ్ఞానం, ఈ పరిశ్రమకు అవసరమైన, ఇక్కడ మౌలిక సౌకర్యాలు, వసతులు, పరిస్థితులు, వాతావరణందండిగా ఉన్నాయి.అందుకే భారత్ సెమీకండక్టర్ల (చిప్స్) తయారీ హబ్‌గా ఇంద్రధనస్సులా వర్ధిల్లనున్నది.ఈ రంగంలో ప్రపంచ ప్రముఖులు ఈ అవగాహనకు వచ్చేశారు.అందుకే వేగంగా పావులు కదులుతున్నాయి. బెంగళూరులో ఇప్పటికే తైవాన్‌కు చెందిన తైవాన్ సమికండక్టర్స్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ (టిఎస్ఎంసి) కార్యాలయం పనిచేస్తోంది.ఆసియా, ఉత్తర అమెరికా,యూరప్ మార్కెట్ల వ్యవహారాలను ఆ ఆఫీసు పర్యవేక్షిస్తోంది. అంతేగాక చిప్ డిజైన్, ఉన్నతీకరణ, తయారీకి చెందిన వివిధ దశలపై అవగాహనను పెంచే పనులో పూర్తిగా నిమగ్నమైంది. దాని కార్యక్రమాలు పెద్ద ఎత్తున కొనసాగుతున్నాయి.ఇక ఎఎండి,ఇంటెల్, ఫుజిట్సు, యునైటెడ్ ఎలక్ట్రానిక్స్ కార్ప్ (యుఎంసి) లాంటి దిగ్గజ సంస్థలు సైతం భారత్‌లో తమ సెమికండక్టర్ చిప్ తయారీ కర్మాగారాలను ప్రారంభించే పనుల్లో ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం సెమికండక్టర్ల పాలసీని ఇప్పటికే ప్రకటించడంతో జోష్-జోరు పెరిగింది. కేంద్రం కూడా భారీ మొత్తాన్ని ఈ రంగంలో ఖర్చు చేస్తోంది. ఈ రంగానికి చెందిన 'ఎకోసిస్టమ్' వికసనకు కృషి చేస్తోంది. ఈ దృశ్యం సైతం పలు సంస్థల్ని ప్రభావితం చేస్తోంది. అందుకే దేశంలోని వివిధ రాష్ట్రాల్లో తమ అనుకూల, సానుకూల పరిస్థితులను ఆయా కంపెనీలు అధ్యయనం చేశాయి. చేస్తూఉన్నాయి. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ చిప్ తయారీ సంస్థలు భారీ పెట్టుబడులతో పాదం మోపినా,విస్మయం చెందనవసరం లేదు. తైవాన్‌కుచెందిన మరో దిగ్గజ సంస్థ పవర్ చిప్ సెమికండక్టర్ మాన్యుఫాక్చరింగ్ కార్పొరేషన్ (పిఎస్ఎంసి) సైతం భారత్‌లో పాదం మోపేందుకు ఎంతో ఆసక్తిని ప్రదర్శిస్తోంది. ఇది ఇలాఉంటే ఇటీవల గుజరాత్ రాజధాని గాంధీనగర్‌లో డిఫెన్స్ఎక్స్‌పో-22ను ప్రధాని ప్రారంభించారు.ఇందులో పూర్తిగా స్వదేశీ సంస్థలు, కంపెనీలు పాల్గొంచుకున్నాయి. ఆత్మనిర్భర్ భారత్, స్వావలంబనకు చిహ్నంగా ఈ ప్రదర్శన నిలిచింది. రక్షణరంగం ఉత్పత్తులోనూ విరివిగా సెమికండక్టర్ల వినియోగం జరుగుతోంది. ఈ ప్రదర్శన సందర్భంగా రూ.1.53 లక్షల కోట్ల విలువ గల రక్షణరంగ ఉత్పత్తుల అమ్మకాలకై 451 ఎంఒయులు కుదరడం శుభసూచకం.ఆజాదీకా అమృత్ మహోత్సవ్ వేళ రక్షణ రంగంలో భారత్ దిగుమతిదారు నుంచి ఎగుమతి దారుగా ఎదగడం ఇందుకు నిదర్శనం. క్షిపణులు, హెలికాఫర్లు, తేలికపాటి యుద్ధవిమానాలు, డ్రోన్లు, డిఆర్‌డిఓ రూపొందించిన ఇతర ఉత్పత్తులకు ఆగ్నేయాసియా, ఈజిప్టు తదితర దేశాల్లో మంచి గిరాకి ఉండటం, ఇప్పటికే వేల కోట్ల విలువ గల ఒప్పందాలు జరగడం ఓ అద్భుతం. ఇది కేవలం రేఖామాత్రపు చిత్రపటం మాత్రమే. సంపూర్ణచిత్రం గూర్చి తెలుసుకుంటే సంభ్రమాశ్చర్యానికి గురికావడం ఖాయం. ఏవిధంగా చూసినా నూతన శకం ఆరంభమైంది.ఇది సగర్వంగా నడిచేందుకు ఏర్పడినరహదారి (పాథటుప్రైడ్'గా నిపుణులు భావిస్తున్నారు. కొసమెరుపుఏమిటంటే తాజాగా 'ఇస్రో' ఏకంగా 36 విదేశీ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి విజయవంతంగా పంపింది. ఇదో ప్రపంచరికార్డు. తెలుగు నేల నుంచి ఈ రాకెట్‌ను ప్రయోగించడం తెలుగువారికెంతో గర్వ కారణం. విచిత్రమేమిటంటే ఇవన్నీ బ్రిటన్‌కు చెందిన ఉపగ్రహాలు. వాస్తవానికి ఇస్రోకు ఒక రోజు ముందే దీపావళి వచ్చిందని ఇస్రో చైర్మన్ సోమ్‌నాథ్ ప్రకటించారు. దీనివల్ల ఇస్రోకు వెయ్యికోట్ల ఆదాయం లభించినట్టు తెలుస్తోంది.ఆ మరుసటిరోజే రిషి సునాక్ బ్రిటన్ ప్రధానికావడం కాకతాళీయమైనా గొప్ప సందర్భం.బ్రిటన్‌కు చెందిన 'వన్‌వెబ్' సంస్థకు చెందిన ఈ ఉపగ్రహాలు అంతరిక్షంలో తిరుగుతూ సమాచారాన్ని అందిస్తాయి. మరికొన్ని నెలల్లో ఇదే సంస్థకు చెందిన మరో 36 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ఇస్రో పంపేందుకు ఓ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇక ఇప్పుడు ఇస్రో సూపర్ స్మార్ట్‌చిప్ అని సంబోధించినా ఏ మాత్రం పొరపాటు అవదు.ఇస్రో త్వరలో చంద్రయాన్, మంగళ్‌యాన్, గగన్‌యాన్ శుక్రయాన్ ప్రాజెక్టులతోపాటు అంతరిక్షంలో స్వతహాగా (రష్యా సహకారంతో) స్పేస్ స్టేషన్‌ను సిద్ధం చేయనున్నది. ●

# పాల ఉత్పత్తులపై జిఎస్టీ భారం సరికాదు!

సి.ప్రతాప్

పాలు, పాల ఉత్పత్తులపై ఇటీవల పాలకమండలి సమావేశంలో కేంద్ర ప్రభుత్వం జిఎస్టీ విధించడం ఎంతమాత్రం సమర్థనీయంకాదు. దేశంలో 45 శాతం మంది అంటే సుమారుగా 30 కోట్ల కుటుంబాలు పాలు, పాల ఉత్పత్తుల విక్రయాల్లో ఆధారపడి బతుకుతుండగా, వీటిపై కొత్తగా 5-12 శాతం జిఎస్టీ విధించడం, పాల ఉత్పత్తిలో ఉపయోగించే యంత్రాలపై 12 నుండి 18 శాతానికి పెంపు పాడి పరిశ్రమ అభివృద్ధికి విఘాతం కలిగించే అంశం. గత బడ్జెట్‌లో పాల ఉత్పత్తి రంగంలో కార్పొరేట్ సంస్థలకు ప్రవేశం కల్పించే దిశగా చర్యలు తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. అప్పుడు దేశవ్యాప్తంగా పెద్దఎత్తున నిరసనలు చెలరేగాయి. ఆ ఉద్దేశ్యాన్ని తాత్కాలికంగా విరమించుకున్నట్లు కనిపించినా తాజా జిఎస్టీ పెంపు నిర్ణయంతో తిరిగి పాలఉత్పత్తి రంగంలో కార్పొరేట్ శక్తులకు ఎర్రతివాచీ పరిచే ఆలోచన తిరిగి కేంద్ర ప్రభుత్వం చేస్తున్నట్లు అనిపిస్తుంది. ఎందుకంటే జిఎస్టీ పెంపు వలన స్వదేశీ పాల ఉత్పత్తులపై అదనపు ఆర్థికభారం కారణంగా ప్రియం అవుతాయి.కాగా కార్పొరేట్‌సంస్థలు పొరుగు దేశాల నుండి నేరుగా పాల ఉత్పత్తులను పెద్ద సంఖ్యలోదిగుమతి చేసుకొని ఆకర్షణీయమైన బ్రాండింగ్, ప్యాకింగ్ ద్వారా సింహభాగం భారతీయ మార్కెట్లో చౌకధరలకు సరఫరా చేసే అవకాశం ఉంది. 2020-21 నాటికి 21.5 కోట్ల టన్నుల ఉత్పత్తిలో



భారతదేశం పాలఉత్పత్తి రంగంలో ప్రపంచంలో అగ్రగామిగా ఉంది. ఒక దశాబ్దం క్రితమే దేశీయ పాలఉత్పత్తి, సరఫరా రంగంలో విదేశీ సంస్థలకు అవకాశం ఇవ్వాలన్న విజ్ఞప్తులు అగ్ర రాజ్యాల నుండి వచ్చాయి.అయితే విపక్షంలో ఉన్న ప్రస్తుత అధికార పార్టీ అప్పుడు ఈ ప్రతిపాదనను తీవ్రంగా వ్యతిరేకించి, పాల పరిశ్రమ పూర్తిస్థాయి కుటీర పరిశ్రమగా 100 శాతం స్వదేశీగా ఉండాలని ప్రతిపాదించింది. అప్పుడు విపక్షంలో ఉన్న పార్టీ ఇప్పుడు అధికార పక్షంలోకి వచ్చాక ఈ పరిశ్రమలో అనా లోచిత సంస్కరణలను తీసుకువచ్చే ప్రయత్నాలను చేయడం దురదృష్టకరం. మరొకవైపు నీతి ఆయోగ్ 2017వ సంవత్సరం లో దేశీయ అవసరాల కోసం దిగుమతి చేసుకుంటున్న వెన్న, ఐస్‌క్రీం, పాలపొడి ఇత్యాది పాల ఉత్పత్తులను దేశీయంగా తయారు చేసుకోగలిగినట్లయితే యేటా 95 కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేసుకోవచ్చనని సూచించింది. దేశీయంగా పాల ఉత్పత్తి రంగం అభివృద్ధికి ఇంకా ఎంత అవకాశం ఉందో పై సూచన బట్టి మనం ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఒకపక్క పౌష్టికాహార లోపంతో దేశంలో యేటా ప్రతి వెయ్యికి 55 మంది అయిదేళ్లలోపు చిన్నారులు మరణిస్తుండగా దేశీయ పాల ఉత్పత్తిరంగంలో పన్నుల భారం మోపి పౌష్టికాహారాన్ని వారికి మరింత దూరం చేయ ప్రయత్నిస్తుండడం మంచి చర్యకాదు. కేంద్ర ప్రభుత్వం తక్షణం పాలు, పాల ఉత్పత్తులు, పాల ఉత్పత్తికి వినియోగించే యంత్రాలపై ప్రవేశపెట్టిన జిఎస్టీని ఉపసంహరించుకోవాలి. ●

# దేశ ప్రజలకు బిఆర్ఎస్ చారిత్రక అవసరం



లాకవత్ చిరంజీవి నాయక్

భారతదేశానికి కెసిఆర్ లాంటి సమర్థుడైన నాయకుడు ప్రస్తుత పరిస్థితుల్లో చాలా అవసరమే. ఆయన చేపట్టబోయే మార్గంలో మనమందరం తోడైతే దేశాభివృద్ధికి భాగస్వాములైన చరిత్ర మనమందరికి ఎప్పటికీ దక్కుతుంది. దేశ ప్రజలకు బిఆర్ఎస్ చారిత్రక అవసరం ప్రజలు కోరుతున్నారు. భారతదేశ వాసులందరికీ ఉచిత విద్యుత్ ఎలా సాధ్యమవుతుందో లెక్కల ద్వారా విడమర్చి చెప్పిన అందరి అభిమానుడు కెసిఆర్ మాటలకు యావత్ భారతదేశం నివ్వెరపోయింది. సముద్ర గర్భంలో వృధాగా కలిసిపోతున్న నీటి జలాలతో దేశాన్ని ఏ విధంగా సస్యశ్యామలం చేయగలమో ఇప్పటికే కెసిఆర్ విడమర్చి చెప్పారు. అందుకే తరచుగా గుణాత్మకమైన మార్పు కోసం ఒకటవుదామని కెసిఆర్ అంటున్నారు. దీనికోసం రాజకీయ సంకల్పం కావాలి. సంకల్పం సాధన కోసం చిత్తశుద్ధితో కూడిన నేటి యువశక్తి, యుక్తులు ముందు అడుగు వేయాలి. దేశంలో రాజకీయ శూన్యత ఉన్నది. అందుకు ఆమ్ ఆద్మీ పార్టీ ఎదుగుదలే సాక్ష్యం. దేశాన్ని నడపడంలో జాతీయ, రాజకీయ పక్షాలు విఫలమవుతున్నాయి. బిజెపి, బిజినెస్ జనతా పార్టీగా మారిపోయింది. బిజెపి చేపట్టిన డిమినిటేషన్ నోట్ల రద్దు దేశ చరిత్రలోనే అత్యంత పెద్ద కుంభకోణం లాంటిది. బిజెపి ప్రభుత్వం ఫెడరల్ స్ఫూర్తికి తూట్లు పొడుస్తూ కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తూ, రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నది. ఇతర పార్టీలను నిర్మూలించడానికి చూస్తుంది. బిజెపి ప్రభుత్వం పనితీరుకు అద్దం పడుతున్నాయి. ఇక మరో జాతీయ పార్టీ కాంగ్రెస్ కనుమరుగయ్యే దశలో ఉన్నది. దేశాన్ని అతి ఎక్కువ కాలం పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ, భారత జాతి నిర్మాణంలో బలహీన పునాదులున్నాయన్న కఠోర సత్యాన్ని అంగీకరిస్తుంది. ఏ సామాజిక ఆర్థిక నినాదం ఇవ్వకుండా బిజెపిని విమర్శించడంలో ఒకింత అబాసుపాలైనట్లనని అనుకోవచ్చు. దేశానికి దిశానిర్దేశంలో రాజకీయ పార్టీలు విఫలమయ్యాయనేది స్పష్టం అయింది. జాతీయ రాజకీయ పక్షాలు వైఫల్యాలు నేపథ్యంలోనే కెసిఆర్ బిఆర్ఎస్ ఆలోచన చేయవలసి వచ్చింది. తెలంగాణ ప్రజల ఆరాధ్య నాయకుడు కెసిఆర్ జాతీయ రాజకీయ ప్రక్షాళనకు మనమందరం చేయూతనిద్దాం. రైతుబంధు, దళితబంధు, రైతుబీమా, ఆసరా పెన్షన్, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ఉచిత విద్యుత్ లాంటి తెలంగాణ మాడల్ అభివృద్ధితో సత్యాలతో నిర్మాణమైన గుజరాత్ అభివృద్ధి నమూనా డొల్లతనాన్ని ఢీకొట్టి భారతీయ అభివృద్ధి నమూనా తయారు చేద్దాం. ఆశావాహ దృక్పథంలో ముందుకు వెళితే రేపటి భవిష్యత్తులో ఏదో ఒకదారి లభిస్తుంది. నిజానికి భారతదేశం నుంచి గత 75 సంవత్సరాలలో జాతీయపార్టీ అంటూలేదు.





దేశాన్ని శాసిస్తున్న రెండు జాతీయపార్టీలు ఉత్తరాదివే. దక్షిణపదం నుంచి ఒక్క జాతీయ పార్టీ కూడా లేకపోవడంతో ఉత్తరాది వారితో పోల్చినప్పుడు మన నాయకులకు విలువ తక్కువే. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఒక్కరు మాత్రమే కేంద్రమంత్రిగా ఉన్నారంటే మనకున్న గౌరవం ఏమిటో తెలుసుకోవచ్చు. ప్రాంతీయ పార్టీని స్థాపించినంత మాత్రాన దానితోనే రాజకీయ జీవితం మొత్తాన్ని గడిపేయాలని నిబంధన లేదు. టిఆర్ఎస్ అనే ప్రాంతీయ పార్టీని స్థాపించి అనుకున్న లక్ష్యాన్ని సాధించారు. రాష్ట్రాన్ని ముందు అభివృద్ధి పథంలో నడిపించారు. ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో రాణించాలనుకుంటున్నారు. దేశం మొత్తంతెలంగాణ పథకాలను అమలు చేయాలని అనుకుంటున్నారు. అందుకోసమే జాతీయ పార్టీని పెట్టారు. తప్పేముంది కలలు కనాలి. వాటిని సహకారం చేసుకోవడం కోసం కష్టపడాలని అన్నారు మహనీయుడు డాక్టర్ అబ్దుల్ కలాం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దోపిడీకి గురి అయిన అన్ని వర్గాల తెలంగాణ ప్రజలని చైతన్యం చేసి ఆంధ్ర నాయకుల నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విడిపించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అన్ని వర్గాలకు అనేకమైన సంక్షేమ పథకాలతోపాటు ఐటి రంగంలో భారత దేశమే కాకుండా ప్రపంచ దేశాలు సైతం మెచ్చుకునేలా ముందు వరుసలో తెలంగాణ రాష్ట్రం ఉన్నదని,ప్రత్యేక తెలంగాణ లక్ష్యంగా 2001లో ఉద్యమపార్టీ స్థాపించిన కెసిఆర్ 14 ఏళ్లపాటు పోరాడి స్వరాష్ట్రాన్ని సాధించి, అధికారంలోకి వచ్చి 8ఏళ్ల కాలంలో తెలంగాణను దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా, సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ ఆదర్శంగా నిలిచారని ఉద్యమమే ఊపిరిగా తెలంగాణ వాసులు, సబ్బండ వర్గాల ఐక్యత కోసం, జనం కోసం, జగత్తు గర్వపడే దేశ నిర్మాణం కోసం ఒక్క అడుగు విచ్చిన్నం శక్తుల గుండెల్లో పిడుగై వచ్చింది. ఇలాంటి తరుణంలో భారతదేశం రోజురోజుకు నిత్యావసర ధరల పెరుగుదల, పెట్రోల్, గ్యాస్, జిఎస్టీ, వంటి ఇలా అనేక రంగాలలో పేదల నడ్డివిరిచే విధంగా కేంద్ర బిజెపి నరేంద్రమోడీ ప్రభుత్వం పేద ప్రజల చిన్నచూపు చూస్తుంది. ఒక రాష్ట్రానికి సంబంధించిన విషయాలపై ప్రాంతీయ పార్టీలకు తప్పమిగతా రాష్ట్రాల నేతలకు అవగాహన ఉండదు. ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం ప్రగతి సాధించాలంటే దేశం సమ్మైకంగా ఉండాల్సిందే. కేంద్రీకృత అధికారం కుదరని పని. దేశంలోని ప్రాంతీయ పార్టీల నేతలు తమ దృష్టిని విశాలం చేసుకొని కెసిఆర్ లాంటి మేధావి సలహాలు పాటించి వారి వారి రాష్ట్రాలకు కావాల్సిన విధానాలు రూపొందించుకొని, భారత రాష్ట్ర సమితిలో భాగస్వామ్యం పొంది, దేశాన్ని ప్రగతి పథంలో నడపాలి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన జరిగిన డిసెంబర్ 9వ తేదీన దేశ రాజధాని ఢిల్లీలో బహిరంగ సభ ఏర్పాటు చేసి జాతీయ నాయకులను ఆహ్వానించాలని కెసిఆర్ నిర్ణయించారు. అలాగే జాతీయస్థాయిలో ప్రచారం కోసం ఇప్పటికే కొన్ని ప్రముఖ మీడియా సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నారని సమాచారం. వివిధ రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలను కలుపుకోవడంలో విలీనం చేసుకోవడం చేస్తూ హిందీ భాషపై పట్టున్న వ్యక్తులను ఎన్నుకొని పార్టీ ప్రచారం కోసం వినియోగించాలని కెసిఆర్ ఆలోచిస్తున్నారు. ●

గుంటూరు వార్త



# సచివాలయాల్లో మరింత మెరుగైన సేవలు

గుంటూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి: సచివాలయాల ద్వారా ప్రజలకు అందించే సేవలు మరింతగా మెరుగుపరిచేందుకు మండలస్థాయి అధికారులు ప్రతివారం కనీసం మూడు సచివాలయాలను సందర్శించి , వివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ విసి సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి గ్రామ, వార్డు సచివాలయాల పనితీరు, సేవలు గడప గడపకు మన ప్రభుత్వం హౌసింగ్, ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం ,పాఠశాలల్లో నాడు-నేడు పనులు, ఎస్డీజీ గోల్స్ తదితరల అంశాలపై సబ్‌కలెక్టర్, ఆర్డీఒ, మునిసిపల్ కమిషనర్లు, స్పెషల్ ఆఫీసర్లు, తహ శీల్దార్లు, ఎమ్డీలు, పంచాయతీ, హౌసింగ్, ఎంఇఒలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ఈసంద ర్భంగా జిల్లా





కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామస్థాయిలో సచివాలయమే అన్ని శాఖల ప్రభుత్వ శాఖల సేవలు అందించే కార్యాలయంలోగా గుర్తింపు తీసుకురావల్సిన బాధ్యత ఎమ్డీఒ, తహశీల్దార్, ఇతర మండల స్థాయి అధికారులపై ఉందన్నారు.. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సచివాలయాల ఆవరణల ఉండేలా , ఉద్యోగులకు నిర్దేశించిన జాబ్ చార్ట్ , రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించేలా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సచివాలయాల్లో ప్రభుత్వ సేవల సంఖ్యను పెంచటంతోపాటు ప్రభుత్వ సేవల రుసుములను అదేరోజు బ్యాంకుల్లో జమ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.. నిర్దేశించి సచివాలయాల్లో ఆధార్ సేవల సంఖ్యను పెంచాలన్నారు. ఆయుష్మాన్ భవ కార్డులతోపాటు ఈ శ్రమ కార్డుల జారీకి నిర్దేశించిన లక్ష్యాలు అధిగమించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నిర్మాణం పూర్తయిన సచివాలయాలను అక్టోబర్ 31 నాటికి రపారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరు చేసిన అత్యంత ప్రాధాన్యత పనులను ఆక్టోబర్ 31న నాటికి నూరుశాతం ప్రారంభించాలన్నారు. గతంలో మంజూరు చేసిన శాతం ప్రారంభించేలా సంబంధిత సచివాలయ ఉద్యోగులందరినీ భాగస్వామ్యం చేయాలన్నారు. నిర్మాణాలు పూర్తయిన వెంటనే ఇళ్లను లేఅవుట్ల వారీగా ఎప్పటికపుడు ప్రారంభించాలని అన్నారు. బేస్మెంట్ లెవల్ పైన ఉన్న ఇళ్లను డిసెంబర్ నాటికి పూర్తిచేసేలా ప్రతివారం లక్ష్యాలు నిర్దేశించే ప్రణాళికను ఎమ్డీఒలు, మునిపిల్ కమిషనర్లు, తహశీల్దార్లు, హౌసింగ్ అధికారులు సమన్వయంతో రూపొందించాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం, పాఠశాలల్లో నాడు-నేడు పనులు, ఎస్డీజీ గోల్స్ తదితర అంశాలపై మండలాల వారీగా సమీక్షించిజిల్లా కలెక్టర్ సూచనలు అందించారు. సమావేశంలో డిప్యూటీ కలెక్టర్లు భాస్కర్ నాయుడు, మోవిడి వాణి, జిల్లా గ్రామ, వార్డు సచివాలయాల అధికారి మోహన్‌రావు, పంచాయతీ రాజ్ ఎస్ఇ బ్రహ్మయ్య, హౌసింగ్ ఇఇ సాంబశివరావు, హౌసింగ్‌ఇఇ శంకరరావు,డిఇఒ శైలజ, పశుసంవర్ధకాశాఖ జెడి వెంకటేశ్వర్లు, డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, జిల్లా సహకారశాఖ అధికారి వీరాచారి, సిపిఒ శేషశ్రీ పాల్గొన్నారు.

# సచివాలయాల్లో ఆధార్ సేవలు ప్రారంభం

**--పాఠశాల విద్యార్థులకు ఉచితంగా ఆధార్ సేవలు**
**--సేవలను ప్రజలు వినియోగించుకోవాలి**
**--కమీషనర్ శారదాదేవి**



మంగళగిరి, అక్టోబర్ 26, ప్రభాతవార్త : కీలకమైన ఆధార్ కార్డుల్లోని మార్పు చేర్పులు చేయించుకోవాలంటే ప్రైవేట్‌కేంద్రాలను ఆశ్రయించి రోజుల తరబడి నిరీక్షించలేక ప్రజలు పడే ఇబ్బందులు అన్ని ఇన్ని కావు,అరకొరగా ఉన్న ఆధార్ కేంద్రాలు ఆ కేంద్రాల్లోనూ సిబ్బంది నిర్లక్ష్యం వెరసి ప్రజలకు ఆధార్ మార్పు చేర్పుల ప్రక్రియ ఒక ప్రహసనమనే చెప్పాలి,ఈ ఇబ్బందులు అన్నింటినిపరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామవార్డు సచివాలయాల్లో ఆధార్ సేవలను ప్రవేశపెట్టింది.

8

## 'జగనన్న పాలవెల్లువ' ఫేజ్3ని

# విజయవంతం చేయాలి: కలెక్టర్ ఆదేశాలు

గుంటూరు, అక్టోబర్ 26, ప్రభాతవార్త ప్రతినిధి: జిల్లాలో జగనన్న పాలవెల్లువ, మూడవ ఫేజ్‌లో పాల సేకరణ ప్రారంభించనున్న గ్రామాల్లో పశుసంవర్ధశాఖ , ఎంపిడిఒ, డిఆర్డీఏ అధికారులు సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేయపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని డిఆర్సీ సమావేశ మందిరంలో జగనన్న పాల వెల్లువ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జెసి జె.రాజకుమారితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జగనన్న పాల వెల్లువ మూడవ ఫేజ్‌లో చేబ్రోలు, పెదనందిపాడు, పొన్నూరు, తాడికొండ, తెనాలి, తుళ్లూరు మండలాల్లో 61 గ్రామాల్లో నవంబర్ 11నుంచి పాల సేకరణ ప్రారంభిస్తున్నామన్నారు.. దీనికి సంబంధించి హౌస్ హోల్డ్ సర్వే, పాల ఉత్పత్తిదారుల గుర్తింపు, పాలసేకరణ కోసం అవసరమైన భవనాల గుర్తింపు, అవసరమైన యంత్రాల ఏర్పాటు పూర్తిస్థాయిలోసిద్ధం చేయాలన్నారు. ప్రైవేటు పాలడెయిరీల కంటే జగనన్న పాల వెల్లువ కార్యక్రమంలో అమూల్ డెయిరీకి పాలుపోయటం వల్ల దీర్ఘకాలికంగా కలిగే ప్రయోజనాలపై పాడి గేదెలు ఉన్న రైతులకు విస్తృతస్థాయిలో అవగాహన కల్గించేలా డిఆర్డీఏ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ఎంపిడిఓలు చర్యలు తీసుకోవాలనా్రను. ప్రస్తుతం మొదటి ,రెండవ ఫేజ్‌లో పాలు సేకరిస్తున్న 23 గ్రామాల్లోనూ పాలసేకరణ పరిమాణం పెంచేలా చర్యలు తీసుకోవాలని, స్థానికంగా ఉన్న సమస్యలను పశుసంవర్ధశాఖ, పంచాయతీ డిఆర్డీఏ అధికారులుక్షేత్రస్థాయలో పరిశీలించి పరిష్కార దిశగా ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు.. డ్వాక్రా సంఘ లబ్ధిఆరులకు పాడి, గేదెల కొనుగోలుకు సంబంధించి సున్నా వడ్డీకి రుణాలు సత్వరమే అందించటంతోపాటు కచ్చితంగా గేదెల కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో పశుసంవర్ధకశాఖ జెడి వెంకటేశ్వర్లు, డిఆర్డీఏ పీడీ హరిహరనాథ్, జిల్లా సహకార శాఖ అధికారి వీరాచారి, ఎపి డెయిరీ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఫణీంద్ర,ఫేజ్3లో పాలసేకరణను ప్రారంభించే ఎంపిడిఒలు, మెంటర్లు, అసిస్టెంట్ మెంటర్లు, రూట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.



-సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, చిత్రంలో జెసి జి.రాజకుమారి

vaartha.com

# చెరువుపై ఆక్రమణలకు నోటీసులు.. మరి.. కొండపోరంబోకు ఆక్రమణల సంగతేంటి?



చెరువు భూమిలో జొన్నకూటి నాగేశ్వరరావు నిర్మించుకున్న ఇల్లు
ఇన్‌సెట్లో జొన్నకూటి నాగేశ్వరరావు (ఫైల్)

**తీవ్ర మనోవేదనతో గుండెపోటుతో**

**నిరుపేద మృతి: కుటుంబ సభ్యుల ఆవేదన**

**అధికారులపై స్థానిక 'అధికారం' ఒత్తిడి!**

**వడ్డమానులో ఆక్రమణలపై రాజకీయ లొల్లి**

8



బుధవారం గుంటూరు జిజిహెచ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి (గుంటూరు మెడికల్-ప్రభాతవార్త ) వివరాలు 8లో

# మాబాబు ప్రాణాలు నిలబెట్టండి సారూ!

**--40శాతం కాలిన శరీరంతో జిజిహెచ్‌లో బాలుడు తల్లిదండ్రుల వేదన**
**--స్పందించని ఆస్పత్రి వైద్యులు**
**--కలెక్టర్ చొరవతో బాలుడికి సత్వర వైద్యం**

గుంటూరు మెడికల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త : ఆడుకుంటూ ప్రమాదవశాత్తు విద్యుద్ఘాతానికి గురై నలభై శాతానికి పైగా కాలిన శరీరంతో జిజిహెచ్‌లో చేరిన బాలుడికి సత్వర వైద్యం లభించలేదని బాలుడి తండ్రి మా బాబు ప్రాణాలు నిలబెట్టండి కలెక్టర్ గారూ అంటూ జిల్లా కలెక్టర్ వేణుగోపాలరెడ్డికి మొరపెట్టుకున్న సంఘటన బుధవారం జరిగింది.వివరాలు ఇలా ఉన్నాయి.స్థానిక ఆర్టీసీ కాలనీ గాంధీనగర్ ప్రాంతానికి చెందిన పదేళ్ళ షేక్ మెహమూద్ అలీ బుధవారం ఇనుప స్కిపి ్రంగ్ తాడుతో ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు ఆ తాడు కరెంట్ వైర్లకు తగలడంతో బాలుడికి కరెంట్‌షాక్ తగిలి పొట్ట పైభాగమంతా కాలిపోయింది.తండ్రి సుహెబ్ అలీ తక్షణమే బాలుడ్ని తొమ్మిది గంటల



ప్రాంతంలో హుటాహుటిన జిజిహెచ్ క్యాజువాలిటీ వార్డుకు తరలించారు.అక్కడి వైద్యులు బాలుడి శరీరానికి కేవలం అయింట్‌మెంట్ పూసి మిన్నకుండి పోయారని బాలుడి తండ్రి ఆవేదన వ్యక్తంచేశారు.కాలిన గాయాలతో బాలుడు వేదన అనుభవిస్తున్నా పట్టించుకున్న నాధుడే లేదని తండ్రి ఆరోపించారు.ఈ క్రమంలో జిజిహెచ్‌లో ఆకసి ్మక తనిఖీకి కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి వచ్చారని తెలుసుకొని బాలుడి తండ్రి నేరుగా కలెక్టర్ వద్దకు వచ్చి తమ బాబు ప్రాణాలు నిలబెట్టాలని కన్నీరుమున్నీరుగా విలపించి జరిగిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్ళారు.కలెక్టర్ తక్షణమే స్పందించి బర్న్సువార్డులో ఉన్న బాలుడ్ని సందర్శించి సత్వర వైద్యం అందేలా చూడాలని సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతిని ఆదేశించారు.ఆస్పత్రికి ఉదయం వచ్చిన బాలుడికి మధ్యాహ్నం వరకు చికిత్స ఎందుకు అందించలేదని వైద్యులపై కలెక్టర్ అసహనం వ్యక్తంచేశారు.విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేదిలేదిన గట్టిగా మందలించినట్లు తెలిసింది.కలెక్టర్ తక్షణమే స్పందించడం వలన వైద్యులు తమ బాలుడికి సత్వరవైద్య సేవలు మొదలుపెట్టారని తండ్రి సుహెబ్ అలీ కలెక్టర్ వేణుగోపాలరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.కలెక్టర్ వెంట జిల్లా ఎస్పీ ఆరీఫ్ హపీజ్,తూర్పు డిఎస్పీ సీతారామయ్య,ఆస్పత్రి వైద్యాధికారులు,సిబ్బంది ఉన్నారు.

# హోంగార్డు ఉద్యోగాల ప్రకటన అవాస్తవం: ఎస్పీ

గుంటూరు క్రైం, అక్టోబరు 26, ప్రభాతవార్తః ఏపీలో హోంగార్డు ఉద్యోగాలపై ప్రకటన విడుదల అంటూ ప్రచార మాధ్యమాల్లో వస్తున ్న సమాచారం అవాస్తవమని జిల్లా ఎస్పీఅరిఫ్ హఫీజ్ బుధవారం ఒక



ప్రకటనలో తెలిపారు. ఏపీ పోలీసు శాఖ నుంచి హోమ్ గార్డుల పోస్టులకు సంబంధించి ఎలాంటి ప్రకటన విడుదల కాలేదన్నారు. ఈ విషయాన్ని యువతీయువకులు గమనించాలని చెప్పారు. ఇలాంటి అవాస్తవమైన ప్రకటనలు ఎవరు పోస్ట్ చేశారు అనే అంశంపై విచారిస్తున్నామని, వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకొంటామని ఆయన వెల్లడించారు. తప్పుడు పోస్ట్‌చేసిన వారిని గుర్తించే పనిలో ఉన్నామని ఎస్పీ వివరించారు.

# మైనార్టీల హక్కులు,వక్ఫ్ ఆస్తుల పరిరక్షణే ధ్యేయం

## --ఏపి మైనార్టీస్ కమీషన్ చైర్మన్ డాక్టర్ కే.అహ్మద్‌ఖాన్

మంగళగిరి, అక్టోబర్ 26, ప్రభాతవార్త : ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మైనార్టీల హక్కులు, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణే ద్యేయమని ఏపి మైనార్టీస్ కమీషన్ చైర్మన్ డాక్టర్ కె.అహ్మద్ ఖాన్ పేర్కొన్నారు.బుధవారం ఆయన మంగళగిరిలోని తన కార్యాలయానికి విచ్చేసి మైనార్టీ ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు.

8

# శాంతి భద్రతల పరిరక్షణే పోలీసుల ధ్యేయం: డీఐజీ

గుంటూరు క్రైం, అక్టోబరు 26, ప్రభాతవార్తః సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణతో పాటుగా నేరాల నియంత్రణకు పోలీసులు నిత్యం సిద్దంగా ఉంటారని దాని కోసం కొన్నిసందర్భాల్లో ఆయుధాలను వినియోగించాల్సి ఉంటుందని డీఐజీ త్రివిక్రమ వర్మ సూచించారు. గుంటూరు నగరంలోని పోలీసు పేరేడ్ గ్రౌండ్‌లో బుధవారం ఓపెన్ హౌస్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అత్యవసర సమయంలో శాంతి భద్రతల కోసం పోలీసులు వినియోగించే ఆయుధాలు, సాంకేతిక పరికరాలు, వాటి పనితీరు గురించి విద్యార్థులకు చక్కగా వివరించారు. ఈ సందర్భంగా



ఎస్పీ అరిఫ్ హఫీజ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు అనంతరం సేవారంగాలను ఎంచుకోవాలని, యువత భారత బలగాలతో పాటుగా పోలీసు శాఖలో సేవలు అందించడానికి ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా నేర పరిశోధనలో కీలక పాత్ర పోషించే జాగిలాల విన్యాసాలు అలరించాయి. విద్యార్థులకు డీఐజీ, ఎస్పీలతో పాటుగా పోలీసు సిబ్బంది వివిధ రకాల తుపాకులు గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో నేరవిభాగం ఏఎస్పీ శ్రీనివాసరావు, ఏఆర్ ఏఎస్పీ కోటేశ్వరరావు, ఏఆర్ డీఎస్పీ చంద్రశేఖర్‌రావు, ఎస్‌బీ సీఐ నరసింహారావు, ఆర్ఐలు థామస్‌రెడ్డి, రాజారావు, రాఘవయ్య, సీఐలు, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి



గుంటూరు క్రైం, అక్టోబరు 26, ప్రభాతవార్తః పోక్సో కేసులతో పాటుగా వివిధ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని డీఐజీ త్రివిక్రమ వర్మ ఆదేశించారు. బుధవారం ఆయనపెండింగ్ కేసులలో పురోగతికి సంబంధించి జూమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పోక్సో కేసులకు సంబంధించి ఎఫ్ఎస్ఎల్, ఆర్ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు, కేసులో ఫిర్యాదికి సంబంధించి 164 స్టేట్మెంట్ రికార్డు త్వరగా పూర్తిచేసి కోర్టులో ఛార్జిషీటు వేయాలని అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డీఐజీతో పాటుగా జిల్లా ఎస్పీ అరిఫ్‌హఫీజ్, ఏఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ సీతారామయ్య, ఎస్‌బీ సీఐ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీకి 'టైమ్స్' అంతర్జాతీయ ర్యాంకు-

నాగార్జున విశ్వవిద్యా లయం, అక్టోబరు26, ప్రభాతవార్త: వర్సిటీకి మరోక అంతర్జాతీయ ర్యాంకు వచ్చింది. లండన్‌కు చెందిన ప్రముఖ టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ సంస్థ ప్రపంచ స్థాయిలో విశ్వ విద్యాల యాలకు నిర్వహించిన సర్వేల్లో ఆచార్య నాగార్జున విశ్వ విద్యా లయం మెరిసింది. టైమ్స్ సం స్థ ప్రకటించిన ర్యాంకుల్లో సబ్జెక్ట్ కేటగిరిలో సత్తాచాటింది. ఇంజనీరింగ్ విభాగంలో అంతర్జాతీయ స్థాయిలో 801-



1000వ ర్యాంకు, జాతీయ స్థాయిలో 37వ ర్యాంకు, రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు పొందింది. ఫిజికల్ సైన్సెస్‌లో అంతర్జాతీయ స్థాయిలో 1001ప్లస్ వ ర్యాంకు, జాతీయ స్థాయిలో 40, రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంకు సాధించి తన దిశను మరొకసారి విశ్వవ్యాప్తం చేసుకుంది. వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ ఆచార్య నాగారు ్జన విశ్వవిద్యాలయం దినదినా భివృద్ధి చెందుతూ మరోమారు అంతర్జాతీయ స్థాయిలో మెరవడం గొప్ప విషయమన్నారు.

# పారిశుధ్ధ్య పనులు పక్కాగా అమలు జరగాలి

గుంటూరు నగరపాలకసంస్థ, అక్టోబర్ 26, ప్రభాతవార్త : నగరంలో పారిశుధ్ధ్య పనులు పక్కాగా జరగాలని,రోడ్లుమీద,కాల్వల్లో వ్యర్థాలు వేసే షాప్స్‌ని సీజ్ చేయాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి ప్రజారోగ్య అధికారులకు శానిటేషన్ కార్యదర్శులకు స్పష్టంచేశారు.బుధవారం కమీషనర్ కృష్ణనగర్,బ్రాడీపేట,అరండల్‌పేట,నాయుడుపేట,రామన్నపేట,చంద్రమౌళి నగర్,తదితర ప్రాంతాలను పరిశీలించి ప్రజారోగ్య అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్య అధికారులు,శానిటేషన్ కార్యదర్శులు తమకు కేటాయించిన ప్రాంతాల్లో నూరుశాతం పారిశుధ్య పనులు పక్కాగా జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు.మైక్రో ప్యాకెట్ల వారిగా ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరగాలని,ఏ ఒక్కరూ తమ ఇంటిలోని చెత్తను డంపర్ బిన్ వద్ద లేదా రోడ్లమీద వేయకుండా పకడ్బందీగా ఇంటింటి చెత్త సేకరణ జరగాలన్నారు.పారిశుధ్య కార్మికులు ఇంటింటికి వెళ్ళినా చెత్త ఇవ్వకుండా తర్వాత సమయంలో రోడ్లమీద వేసేవారిని గుర్తించి అపరాధ రుసుము విధించాలని ఆదేశించారు.కమర్షియల్ సంస్థలు ఆయఆ వ్యర్థాల సేకరణ వాహనాలకే ఇవ్వాలని,లేకుంటే వారి సంస్థల సీజ్ తప్పదని హెచ్చరించారు.నగరంలో ఎక్కడా గార్బేజ్ వల్నరబుల్ పాయింట్స్ ఉండకూడదని,అందుకు అనుగుణంగా డిప్యూటీ కమీషనర్ ,సీఎంఒహెచ్, ఎంహెచ్‌ఓలు శానిటరీ సూపర్‌వైజర్లు,ఇన్‌స్పెక ్టర్లతో సమన్వయం చేస్తూ ప్రతిరోజూ సమీక్ష చేయాలన్నారు.మధ్యాహ్నం గ్యాంగ్ వర్క్ ద్వారా సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక పారిశుధ్య పనుల చేపట్టాలన్నారు.నగర ప్రజలనుద్దేశించి కమీషనర్ మాట్లాడుతూ నగర పరిశు భ్రత కోసం ప్రజారోగ్య కార్మికులు నిరంతరం తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి పనిచేస్తున్నా రన్నారు. హరిహరమహల్ సెంటర్,బిగ్ బజార్ సెంటర్లో గార్బేజ్ వల్నబుల్ పాయింట్ ్స గమనించి,సంబంధిత శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎన్‌విఎస్ ప్రసాద్‌కు చార్జి మెమో,144,126వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీచేయాలని సీఎంఒహెచ్‌ని ఆదేశించారు.పర్యటనలో సీఎంఒహెచ్ డాక్టర్ విజయలక్ష్మీ,ఎంహెచ్‌ఓ డాక్టర్ భాను ప్రకాష్, ఎస్.ఎస్.రాంబాబు,శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.



# అధికారులు లక్ష్యాన్ని చేరుకోవాలి

### - సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ

**పొన్నూరు, అక్టోబరు 24,ప్రభాతవార్త:** అధికారులు ఆయా శాఖల పరిధిలో అమలవుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను పక్కాగా ముందుకు తీసుకెళ్ళే విధంగా, లక్ష్యాన్ని చేరుకొనే విధంగా శ్రద్ధ పెట్టి పనిచేయాలని ఆదేశించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన



అధికారులతో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ

అధికారుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తొలుత జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి జరిగిన వీడియో కాన్ఫరెన్సులో ఆమె పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ సూచించిన విధంగా కిందిస్థాయి అధికారులు నడుచుకోవాలన్నారు. ప్రతి అంశంలో పురోగతి ఉండాలన్నారు. ఇంటి నిర్మాణాలు, నాడు–నేడు పనులు, గడప గడపకు కార్యక్రమం, ఇతర పథకాలకు సంబంధించిన అంశాలపై ఆమె సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాధ్, మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్, సిడిపిఓ ఎస్.వెంకటరమణ, గృహనిర్మాణశాఖ డిఇ డియన్‌వి కోటేశ్వరరావు, ఈఓపిఆర్డీ పూషడపు శివ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు పూర్తిస్థాయి శిక్షణ పొందాలి

**పొన్నూరు, అక్టోబరు 24,ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు పూర్తిస్థాయిలో శిక్షణను అవగాహన చేసుకొని విద్యార్థులకు సులభ రీతిలో విద్యాబోధన చేయాలని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోబాచంద్ సూచించారు. స్థానిక శెట్టి కోటయ్య మెమోరియల్ పాఠశాలలో జరుగుతున్న శిక్షణా కేంద్రాన్ని



బుధవారం ఆయన సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. విద్యార్థుల స్థాయిని బట్టి విద్యాబోధన చేసినప్పుడు వారికి సులభంగా అర్థమవుతుందన్నారు. విద్యార్థుల స్థాయి ఉపాధ్యాయులు దిగి విద్యాబోధన చేయాలన్నారు. ట్రైనర్లు పి.రవి, షేక్ నజీర్, ఎ.వీరవర్ధన్, జి.వెంకటేశ్వర్లు, శిక్షణ ఇచ్చారు. వివిధ రకాల కృత్యాల ద్వారా ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు పాల్గొన్నారు.

# పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే సంగం ధ్యేయం

### - సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, అక్టోబరు 24,ప్రభాతవార్త:** పాల ఉత్పత్తిదారుల సంక్షేమమే ధ్యేయంగా సంగం డెయిరీ పనిచేస్తోందని డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామానికి చెందిన యడం సుబ్బారావు ఇటీవల మృతి చెందారు. ఎన్నో ఏళ్ళ నుంచి




సంగం డెయిరీకి సేవలందిస్తున్నారని చెప్పారు. సంగం డెయిరీ తరపున డీవీసి అభయ్ పథకం ద్వారా రూ.55వేల చెక్కును సుబ్బారావు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ నరేంద్రకుమార్ మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారులు సంగం డెయిరీని ఆదరిస్తున్నందువల్లే డెయిరీ దినదినాభివృద్ధి చెందుతూ ముందుకు సాగుతుందన్నారు. డెయిరీకి వచ్చిన ఆదాయాన్ని కూడా పాల ఉత్పత్తిదారులకు వివిధ పథకాల రూపంలో అందిస్తున్నట్లు చెప్పారు. పాల ఉత్పత్తిదారులు సంగం డెయిరీ ఆదరించి, డెయిరీ అభివృద్ధి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు, ఉపాధ్యక్షుడు రామకృష్ణ, మండల తెలుగుయువత అధ్యక్షుడు మొవ్వా వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# అన్నమయ్య భవనాన్ని తక్షణమే నిర్మాణం చేయాలి

**పొన్నూరు, అక్టోబరు 24,ప్రభాతవార్త:** తిరుమలలో కూల్చేసిన అన్నమయ్య గృహాన్ని వెంటనే నిర్మాణం చేయాలని అన్నమయ్య గృహ సాధన సమితి జాతీయ అధ్యక్షులు శ్రీశ్రీశ్రీ విజయ శంకరస్వామి డిమాండ్ చేశారు. అన్నమయ్య గృహాన్ని తక్షణమే నిర్మాణం చేయాలని కోరుతూ తలపెట్టిన చైతన్యయాత్ర బుధవారం పొన్నూరుకు చేరుకొంది. ఈ సందర్భంగా విజయ శంకరస్వామి, సభ్యులు శ్రీ వీరాంజనేయస్వామివారిని దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా విజయ శంకరస్వామి మాట్లాడుతూ తిరుమలలో సమతా ఆధ్యాత్మికమూర్తి అన్నమయ్య గృహాన్ని, ఆంజనేయస్వామి విగ్రహాన్ని, అన్నమయ్య విగ్రహ ప్రాంగణాన్ని పునఃప్రతిష్ఠ చేయాలని కోరారు. వీటి సాధన



కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో జైభారత్ కార్యకర్తల బృందాలు అన్నమయ్య జయంతి నుంచి వినాయక చతుర్థి నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 11.50లక్షల సంతకాలతో కూడిన అన్నమయ్య గృహ సాధన రథయాత్ర సాగుతుందన్నారు. పదకొండు లక్షల సంతకాల పుస్తకాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం.త్రిమూర్తులు, సత్యనారాయణ గోల, జెవి రమణ, కొన బాబూరావు, రాఘవదాస్, సత్యం, నిమ్మకూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసికోల్లాసానికి దోహదం

**పొన్నూరు, అక్టోబరు 24,ప్రభాతవార్త:** క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ సూచించారు. నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మండలస్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ వివిధ క్రీడల్లో రాణించిన వారిని మండల టీముకు ఎంపిక చేస్తామన్నారు. ఆ తర్వాత జిల్లా స్థాయి వరకు జట్టును రాణించిన విధానాన్ని బట్టి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. క్రీడాకారులకు ఈ ఎంపిక ప్రక్రియ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఎంపిక కానటువంటి క్రీడాకారులు దిగులు చెందకుండా రాబోయే రోజుల్లో ఎంపికయ్యే విధంగా తర్ఫీదు పొందాలని కోరారు. అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రుద్రపాటి వసుంధరాదేవి, వ్యాయామ ఉపాధ్యాయులు షేక్ కరీముల్లా, ఆంజనేయులు, సరళ, పోతురాజు, ఎస్తేరు రాణి, శివయ్య, విజయదుర్గ, ఉమ, అర్జున్, రుకేష్, వెంకటేశ్వర్లు, శోభారాణి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మునిసిపల్ కమిషనర్‌పై విచారణ

**పొన్నూరు, అక్టోబరు 24,ప్రభాతవార్త:** మునిసిపల్ కమిషనర్ డాక్టర్ నలమలపు రాధపై వచ్చిన అభియోగాలను విచారించేందుకు మునిసిపల్ కార్యాలయానికి వచ్చినట్లు మునిసిపల్ ఆర్డీ గొట్టిపాటి శ్రీనివాసరావు చెప్పారు. స్థానిక మునిసిపల్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. మునిసిపల్ కార్యాలయంలో జూనియర్ ఎకౌంటెంట్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న బాజిబాబు ఇచ్చిన ఫిర్యాదును విచారించేందుకు వచ్చినట్లు చెప్పారు. మునిసిపల్ కమిషనర్ బాజిబాబు జాబ్‌చార్టును వేరొకరికి బదలాయించిందని, దీని ద్వారా ఆర్థిక



అవకతవకలు జరుగుతున్నాయని బాజిబాబు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. సదరు ఫిర్యాదును విచారించి నివేదికను ఉన్నతాధికారులు సమర్పిస్తామని ఆర్డీ శ్రీనివాసరావు వివరించారు.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# జిల్లాలో గృహనిర్మాణ పనులు వేగవంతంచేయాలి

**బాపట్ల,ఆక్టోబర్26,ప్రభాతవార్త:** జిల్లాలో గృహనిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ విజయకష్ణన్ తెలిపారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని స్పందన సమావేశపు మందిరంలో గృహనిర్మాణాలు ,నాడు నేడుపనుల పురోగతిపై అధికారులతో సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాల్లాడుతూ డిసెంబర్ నాటికి గృహనిర్మాణాలు నూరుశాతం పూర్తి చేయాలన్నారు. జిల్లాలో లేఅవుట్స్ వారిగా అధికారులకు కేటాయించిన గృహినిర్మాణ లక్ష్యాలను పూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

చేయాలన్నారు. గృహనిర్మాణాలు చేసిన పనులు చెప్పలేని పరిస్థితుల్లో అధికారులు ఉన్నారని అమె మండిపడ్డారు. గృహనిర్మాణాల పురోగతిపై పొంతనలేని సమాధానాలు చెప్పవద్దన్నారు. జిల్లాలో గృహనిర్మానాలు యుద్ద ప్రాతిపధికను చెపట్టాలన్నారు. గృహనిర్మానాల లేఅవుట్స్‌లో మౌళిక వసతులు కల్పించాలన్నారు. జిల్లాలో మంజూరు చేసిన పనులు తప్పని సరిగా మంజూరు చేయాలన్నారు. జిల్లాలో నాడు నేడుపధకం కింద 798 పనులు మంజూరు చేయడం జరిగిందన్నారు. దానిలో 763 పనులకు నిధులు మంజూరయ్యాయన్నారు. ఇంజనీరింగ్ అధికారులు నిధులు ఖర్చు చేయడంలో నిర్లక్ష్యం వీడాలన్నారు. పనులు ముమ్మరంగా చేపట్టి మంజూరుచేసిన పనులు పూర్తి చేసి నిధులు ఖర్చు చేయాలన్నారు. ఈ సమావేశంలో గృహనిర్మాణాల శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి రామారావు, గ్రామీణీ నిటి సరఫరాశాఖ ఎస్‌ఈ విద్యాసాగర్, పంచాయితి రాజ్ శాఖ ఎస్‌ఈ శ్రీనివాసరావు, ఈఈలు ధాసరధి, రవికుమార్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం మరోకరికి ప్రాణదానం

**బాపట్లరూరల్,,ఆక్టోబర్26,ప్రభాతవార్త:** రక్తదానం మరోకరికి ప్రాణదానంతో సమానమని, రక్తదానం చేసిన ప్రతి ఒక్క రక్తబిందువు మరోకరికి ప్రాణం పోసే అమృత బిందువు అవుతుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. పోలీసు అమర వీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా స్థానిక సూర్యకాళీ కళ్యాణమండపంలో బుధవారం రక్తదాన శిభిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిభిరాన్ని జిల్లా పోలీసు అధికారి వకుల్ జిందాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా పోలీసు శాఖ అద్వర్యంలో రెడ్‌క్రాస్ బ్లెడ్ బ్యాంకు సెంటర్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రేపల్లె సారధ్యంలో రక్తదాన శిభిరాన్ని నిర్వహించటం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా పలు పోలీసు స్టేషన్ పరిదిలో విధులు నిర్వహించే పోలీసు సిబ్బంది



,గ్రామవార్డు, సచివాల య మహిళా పోలీసులు విద్యార్ధులు, ఆటో డ్రైవర్లు, మొత్తం 124 మంది ఈ శిభిరంలో పాల్గొని రక్తదానం చేశారన్నారు. సమాజశ్రేయస్సు, రక్షణకు ,శాంతియుత వాతావరణాన్ని కల్పించడానికి ప్రాణాలు అర్పించిన పోలీసు అమర వీరుల త్యాగాలకు గుర్తుగా ఈ రక్తదాన శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసులు ప్రజల శాంతి భద్రలత పరిరక్షణతో పాటు సమాజ శ్రేయస్సుకు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు, ప్రాణాంతకరమైన వ్యాదులు, ఇతర అపద సమయాల్లో రక్తం దోరకక చాలా మంది మరణిస్తున్నారన్నారు. మన దేశం, రాష్ట్రంలో రక్తపు నిల్వల కోరత ఉందన్నారు. మనం దానం చేసే ప్రతి రక్తపు బిందువు మరోకరికి ప్రాణప్రోసే అమృత బిందువు అవుతుందన్నారు. రక్త దానం చేయడం సేవ కాదని అది పౌరుడి బాధ్యత అని ఆయన అన్నారు. అనంతరం రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి ఫ్రూట్‌జ్యూస్, బిస్కెట్‌లను అందించారు. రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఆయన అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్పి పి.మహేష్, బాపట్ల డిఎస్పీ శ్రీనివాసరావు, చీరాల డిఎస్పీ శ్రీకాంత్, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్ పెక్టర్ ఎ.శ్రీనివాస్, అదికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజల దీవెనలు నిండుగా ఉన్న నాయకుడు కోనా

**బాపట్ల,ఆక్టోబర్26,ప్రభాతవార్త:**

రాష్ట్ర మాజి డిప్యూటీ స్పీకర్, శాసన సభ్యులు కోనా రఘపతికి బాపట్ల ప్రజలందరి దీవెనలు నిండుగా ఉన్నాయని వైసిపి నాయకులు దగ్గుమల్లి జోసఫ్ కెనడీ అన్నారు. ఇటివల స్వల్ప అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకుని బెంగుళూరు నుంచి తిరిగి బాపట్ల వస్తున్న కోనా రఘుపతిని బుధవారం



విజయవాడ గన్నవరం విమానాశ్రయంలో దగ్గుమల్లి జోసఫ్ కెనడి మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ బాపట నియోజవర్గ ప్రజల మన్ననలు పొందిన నాయకులు కోనా అని అన్నారు. ప్రజలందరూ కోనాకు అండగా ఉన్నారని రానున్న ఎన్నికల్లో కూడా ఆయన విజయం తధ్యమన్నారు. ఆయన నిండు నూరేళ్ల అయురాగ్యోలాతో ఉండి బాపట్ల అభివృద్ధి పాటు పడాలని ఆయన అన్నారు. అనంతరం కోన రఘువతి అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పెరికల జోసఫ్, బిళ్ళా స్టాన్లీ విమల కుమార్, చెరుకుపల్లి అశ్వీని, గుండాల వినయ్‌సాల్మన్‌రాజు, తదితరులు పాల్గోన్నారు.

# 28 నుంచి తెదేపా ఆధ్వర్యంలో అన్నక్యాంటీన్ ప్రారంభం

### -పేదల అకలిని తీర్చడానికే ఏర్పాటు: తెదేపా ఇన్‌చార్జి 'వేగేశన'

**బాపట్ల, ఆక్టోబర్26, ప్రభాతవార్త:** బాపట్ల నియోజకవర్గంలోని బాపట్ల తెలుగుదేశం పార్టీ కార్యాలయ అవరణలో ఈనెల 28వ తేది నుంచి అన్నా క్యాంటిను ప్రారంభిస్తున్నట్లు బాపట్ల నియోజవకర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వేగేశన మాట్లాడుతూ పేదవాడికి పట్టెడు అన్నం పెట్టాలనే ఉద్దేశ్యంతో గత తెలుగుదేశం పాలనలో నారా చంద్రబాబు నాయుడు అన్నా క్యాంటిన్‌ను ఏర్పాటు చేసి రూ.5లకే పేదవాడికి కడుపు నింపారన్నారు. కాని దురదుష్టవశాత్తు రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైఎస్ జగన్ అద్వర్యంలో పేదవాడి అకలిని తీర్చడానికి చంద్రబాబు ఏర్పాటు చేసిన అన్నాక్యాంటిన్లను పూర్తిగా తొలగించారన్నారు. ఈ విషయంపై క్యాంటిన్లను ఎందుకు రద్దు చేశారు అని అసెంబ్లీలో తెలుగుదేశం పార్టీ ప్రశ్నించటం కూడా జరిగిందన్నారు. కానీ ప్రభుత్వం మాది మా ఇష్ట వచ్చినట్లు చేస్తా అని అధికార పార్టీ సమాదానం ఇచ్చారన్నారు. రాష్ట్రంలో అనేక మంది మేధావులు, కార్మికులు అన్నా క్యాంటన్లు రద్దు చేయడం దేనికని ఒకవేల అన్నా కా ్యంటిన్లు పేరు ఇష్టం లేకపోతే జగనన్న క్యాంటిన్లు, వైఎస్‌ఆర్ క్యాంటిన్లు అని పేరు పెట్టుకుని వాటిని కొనసాగించాలని చెప్పినా అధికార వైసిపి నాయకులు దానిని పెడచెవినపెట్టారన్నారు. ప్రజలకు పట్టెడు అన్నం పెట్టడానికి ఏర్పాటు చేసిన అన్నా క్యాంటిన్లు చంద్రబాబు నాయుడు ప్రారంబించనుండగా ముందుగానే వైసిపి రౌడీలు, కిరాయి గూండాలు దానిని ద్వంసం చేశారన్నారు. ద్వసం చేసిన వైసిపి కిరాయిరౌడీలే మరలా అన్నా క్యాంటిన్లో భోజనం చేశారన్నారు. పల్లెటూరినుంచి ,గ్రామీణ ప్రాతాల నుంచి పట్టణాలకు వచ్చే



సమావేశంలో మాట్లాడుతున్న వేగేశన నరేంద్రవర్మ

కూలీలు పట్టనంలో రూ.70.80 రూపాయాలు పెట్టి భోజనం చేయలేరు కనుక వారి అకలిని తీర్చడానికి అన్నా కా ్యంటిన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వైసిపి పార్టీ అధ్వర్యంలో వైఎస్‌ఆర అన్నా కా ్యంటిన్లు ప్రారంబించినా సంతోషిస్తామన్నారు. ఈ నెల 28వ తేది నుంచి పండుగ, అధివారాలతో సంబందం లేకుండా ప్రతి రోజు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటిన్ నిరంతరం 11 గంటలకు టోకెన్‌లు ఇచ్చి మధ్యాహ్నం 12 గంటల నుంచి 1.30 వరకు కొనసాగుతుందన్నారు. ఈ క్యాంటిన్‌కు తాము నిర్వహిస్తామని అనేక మంది దాతలు ముందుకు వచ్చారన్నారు. వారి పుట్టిన రోజులు, పెళ్ళిరోజుల, ఏదైనాసందర్భాన్ని బట్టి వారి అధ్వర్యంలో ఆ రోజు అన్నా క్యాంటిన్‌కు సహకరించవచ్చునన్నారు. ఈ క్యాంటిన్ నిర్వహాణనకు ప్రతి రోజు రూ.10వ వేల వరకు ఖరు ్చ అవుతుందని అంచనా వేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని పేద ప్రజలు, కూలీలు, కార్మికులు, సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అద్యక్షులు గొలపల శ్రీనివాసరావు, పార్టీ పార్లమెంట్ నాయకులు దయాబాబు, విన్నకోట వీరయ్యానాయుడు, అబ్రార్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారం లేకున్నా సమాజిక సేవతో ప్రజల మన్నలను పోందుతున్ననాయకులు వేగేశన

**కర్లపాలెం, ఆక్టోబర్26, ప్రభాతవార్త:** అధికారం లేకున్నా సమాజిక సేవతో ప్రజల మన్నలను పోందుతున్ననాయకులు వేగేశన నరే ంద్రవర ్మ అని కర్లపాలెం మండల టిడిపి నాయకులు పిట్ల వసంతరెడ్డి అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి చెందిన వైసిపి నాయకులు




నరే ంద్రవర్మ పై అసత్య వాఖ్యలు చేస్తున్నారని ఆస్థాయి వారికి లేదన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అక్రమార్జనే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారన్నారు. ఇసుక, మట్టి దందాలు చేస్తూ ప్రజలను దోచుకుంటున్నారన్నారు. నరేంద్రవర్మ గురించి ప్రజలందరికి తెలుసనని ప్రతి గ్రామానికి మంచినీరు, నిరుపేద విద్యార్ధులకు ఆర్ధిక సహాయం, ఆగ్నిప్రమాద బాధితులకు తక్షనసహాయం, కులమత పార్టీలకు అతీతంగా అందిస్తున్న నాయకులు వేగేశన అని అన్నారు. కంపెనీలు స్థాపించి వేల కుటుంబాలకు ఉపాధి కల్పించిన ఘనత నరేంద్రవర్మదేనన్నారు. నిభందనలకు విరుద్దంగా కంపెనీలు నడుపుతున్నారని వైసిపి నాయకులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. రెండు సార్తు శాసనసభ్యులుగా గెలిచినా నాయకులు బాపట్లకు చెసింది ఎమి లేదన్నారు. కర్లపాలెం మండలంలోని నాగరాజుపాలెం, యేత్రావారిపాలెం రహదారులు అద్యానంగా ఉన్నాయన్నారు. ప్రజలకు వాస్తవాలు అర్ధమయ్యాయని రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు. మరోకసారి నరేంద్రవర్మ మీద నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నక్కల వెంకటస్వామి, షేక్‌బాజీ, ఎన్ వెంకటరరమారాజు, ఎ .ప్రకాషరావు, బి.విజయ, కె.సుజాత. ఎం ముసలయ్య, సయ్యద్‌రఫీ, డి. అప్పారావు, ఎన్ అప్పయ్య, కె.శివనాగిరెడ్డి, టి తిరుపతిరెడ్డి, ఎం సత్యంరాజు, ఎ ఏడుకొండలు, ఎం సాంబశివరావు, డి.కొండలురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆటస్థలం జోలికి రావద్దు

**పొన్నూరు, అక్టోబరు 24,ప్రభాతవార్త:** విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలను ప్రోత్స హించేందుకు ఉపయోగిస్తున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆటస్థలం జోలికి రావద్దని లోక్ సత్తా పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సోమరౌతు వీరశేఖరరావు విజ్ఞప్తి చేశారు. స్థానికంగా జరిగిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల పరిధిలోని వెల్లలూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ప్రభుత్వం ఎలాంటి అనుమతులు లేకుండా గ ో ద ా వ ు నిర్మాణానికి పూనుకొందని, ఇది సరైన విధానం కాదన్న విషయాన్ని ప్రభుత్వం, నాయకులు గుర్తించాలని కోరారు. 2002 ఫిబ్రవరి 13న సర్వే నెం.160/1లో పేదలకు ఇళ్ళ స్థలాలను ఇవ్వడం జరిగిందన్నారు. సదరు స్థలంలో



మిగిలిపోయిన స్థలాన్ని ఉన్నత పాఠశాల పిల్లలు ఆడుకొనేందుకు 1050 చదరపు గజాలను క్రీడా ప్రాంగణంగా ఉపయోగించుకొనేందుకు అప్పటి సర్పంచి, విద్యా కమిటి ఛైర్మన్ పంచాయితీలో తీర్మానం చేసి ఉన్నతాధికారులకు పంపడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం సదరు స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా గోదాము నిర్మాణానికి ప్రభుత్వం ముందుకు రావడం సరైన విధానం కాదన్నారు. గోదాము నిర్మాణం చేసుకోవాలంటే వేరే చోట చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు సంబంధించిన స్థలమే దొరికిందా..? అని ప్రశ్నించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు స్పందనలో 2022 జూన్ 6వ తేదీన వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వగా సదరు అర్జీకి సమాధానంగా పొన్నూరు తహశీల్దార్ వారు సదరు స్థలంలో ఎలాంటి స్కూల్ లేదని తప్పుగా సమాధానం ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు, అధికారులు స్పందించి క్రీడా మైదానాన్ని గోదాములకు ఉపయోగించవద్దని కోరుతున్నారు. పాఠశాలకు సంబందించిన స్థలంలో గోదాము నిర్మాణం చేయడం ద్వారా పిల్లలకు అసౌకర్యం ఏర్పడుతుందన్నారు. గ్రామస్థులంతా వ్యతిరేకిస్తున్నా స్థానిక అధికార పార్టీ నాయకులు పట్టించుకోకుండా గోదాము నిర్మాణం చేయడం సరైన విధానం కాదన్నారు. పిల్లల ఆటల మైదానం కోసం రానున్న రోజుల్లో ఉద్యమిస్తామని చెప్పారు. సమావేశంలో జనసేన నాయకులు యరసాని నాగభూషణరావు, ఇమ్మడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# తిరుపతిలో అన్నమయ్య గృహాన్ని పునఃనిర్మించాలి

**రేపల్లె, అక్టోబరు 26, ప్రభాతవార్తః**

ప్రముఖ ఆధ్యాతి ్మక కేంద్రంగా ఉన్న తిరుమలలో కూల్చివేసిన సమతా ఆధ్యాత్మిక మూర్తి అన్నమయ్య గృహాన్ని వెంటనే పునఃనిర్మించాలని, ఆంజనేయస్వామి విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించాలని అన్నమయ్య గృహ సాధన సమితి జాతీయ అధ్యక్షుడు విజయశంకర్ స్వామి డిమాండ్ చేశారు.




యాత్ర చేస్తున్న విజయశంకరస్వామి

అన్నమయ్య గృహ సాధన రథయాత్ర బుధవారం శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం వద్దకు చేరుకుంది. ఆలయ అర్చకులు స్వామికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జయంతి నాటి నుంచి వినాయక చతుర్థినాటికి రాష్ట్ర వ్యాప్తంగా జైభారత్ క్యాకర్తలు 11,50,000 సంతకాలను సేకరించారన్నారు. ఉద్యమాన్ని గ్రామగ్రామానికి తీసుకువెళ్తామన్నారు. టిటిడి వెంటనే స్పందించి అన్నమయ్య గృహాన్ని పునఃనిర్మించి, ఆంజనేయస్వామి విగ్రహాన్ని పునః ప్రతిష్ఠించాలన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎం త్రిమూర్తులు, కార్యదర్శి సత్యనారాయణ గోల, జివి రమణ, కోన బాబూరావు, రాఘవదాస్, సత్య, యడ్లపల్లి కిషోర్, ఎస్‌కె బాబూ, నల్లూరి తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈ క్రాప్ బుకింగ్ చేసినటువంటి పోలాల పరిశీలన



**దాచేపల్లి,అక్టోబర్ 26, ప్రభాతవార్త:** మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ క్రాప్ బుకింగ్ చేసుకొన్నటువంటి పోలాలను సూపర్వైజర్ చెకింగ్‌లో భాగంగా బుదవారం గురజాల ఆర్‌డిఓ అద్దెయ్య పరిశీలంచడం జరిగింది. ఈ క్రాప్ చేసుకొన్నటువంటి పోలాల స్వరూపాన్ని రికార్డులను పరిశీలించడం జరిగింది. ఈ కార్యాక్రమంలో యంఆర్ఓ ఆర్.వెంకటేశ్వర్లు నాయక్, మండల వ్యవసాయాధికారిణి పాపకుమారి, ఆయా గ్రామాల విఆర్వోలు, విఏఏ, విహెచ్‌లు పాల్గోన్నారు.

# దాచేపల్లి మండలంలో వరుస దొంగతనాలతో బెంబేలు ...!



**దాచేపల్లి, అక్టోబర్ 26, ప్రభాతవార్త:** దాచేపల్లి మండలంలో వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మండళవారం మండలంలోని చెట్టినాడ్ సిమెంటు ఫ్యాక్టరీకాలనీలో బ్లాక్ 2లో 204 డోర్ నంబర్‌లో 37లక్షల బంగారం, 4లక్షల నగదు చోరీ బుధవారం మండలంలోని మాదినపాడు గ్రామంలో పట్టపగలే దొంగతనం 17సెవర్ల బంగారం, 30వేల నగదు దొంగలించడం జరిగింది. వివరాల ప్రకారం మాదినపాడు గ్రామానిక చెందిన తుమాటి బుజ్జి ఇంటికి తాళం వసి పోలం పనులకు వెళ్ళి వచ్చేసరికి బిరువా పగుల కొట్టి బంగారం నగదు తో ఉడాయించారని సమాచరం తెలుసుకొన న్న దాచేపల్లి సిఐ బిలాలుద్దీన్ సంఘటనా స్దలానిక చెరుకొని వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యప్తు చేస్తున్నారు. ఈ దొంగతనంలో సుమారు 20 సంవత్సరాల యువకులు 4గురు పాల్గోన్నట్లు ప్రాధిమిక సమాచారం.

# హరహర మహాదేవ: 'కార్తీక' పూజలు ప్రారంభం

## భక్తులతో కిక్కిరిసిన శైవక్షేత్రాలు



**మాచర్ల, అక్టోబరు 26 ప్రభాతవార్తః** కార్తీక మాసం ప్రారంభం కావడంతో పట్టణ, నియోజకవర్గంలోని శైవాలయాలు భక్తుల రాకతో కిక్కిరిసిపోయాయి. హరహర మహాదేవ.. నమ:శివాయ అంటూ భక్తులు శివనామస్మరణ గావిస్తూ ఆలయాలకు చేరుకున్నారు. మంగళవారం గ్రహణం ముగియడంతో అర్చకులు బుధవారం ఉదయాన్నే ఆలయాన్ని శుద్ధి చేసి స్వామి వార్లకు ప్రత్యేక అభిషేకాలు జరిపారు. పట్టణంలోని నగరేశ్వరస్వామి, వీరభద్రస్వామి, రామప్ప ఆలయాలకు భక్తులు అధికంగా చేరుకున్నారు. ప్రభుత ్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి కుటుంబసమేతంగా నగరేశ్వరస్వామి ఆలయానికి చేరుకున్నారు. స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# 'గడప గడపకు మన ప్రభుత్వం'కు ప్రజల నుంచి అనూహ్య స్పందన: పీఆర్కే

**కారంపూడి, అక్టోబరు 26 ప్రభాతవార్త:** ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులై గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన వచ్చిందని ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఒప్పిచర్లలో మూడో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే మాట్లాడుతూ నియోజకవర్గం లోని అన్ని గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్య లను తెలుసు కొని పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేస్తామన్నారు. ఎమ్మెల్యే పీఆర్కేకు వైసీపీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, మండల కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం, యూత్ మండల అధ్యక్షుడు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, బొమ్మిన అల్లయ్య, పంగులూరి చిన వెంకటనరసయ్య, సర్పంచ్ ఇరికిదిండ్ల రమణ, రామిదేని లక్ష్మి ఆంజనేయులు, చిరుమామిళ్ల బుచ్చయ్య చౌదరి, ఒగూరి రామయ్య, చిరుమామిళ్ల శ్రీకాంత్, పంగులూరి నీలంజయ్య, ఆదినారాయణ పాల్గొన్నారు.




ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే పీఆర్కే

# 'డొంక పోరంబోకు స్థలాన్ని సర్వే చేయిస్తాం'

**కారంపూడి, అక్టోబరు 26 ప్రభాతవార్తః** మండల కేంద్రమైన కారంపూడిలోని సర్వే నంబరు 393లోని 1.95 సెంట్ల భూమిని సర్వే చేపిస్తామని తహసీల్దార్ శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. రైతులు ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించి డొంక పోరంబోకు స్థలాన్ని సర్వే చేపిస్తామని అన్నారు. సదరు స్థలంలో ఆక్రమణ చేసిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ భూమిని కాపాడాలని రైతులు కోరడంతో స్థలాన్ని పరిశీలిస్తామని చెప్పారు. ఇప్పటికే ఆ భూమిలో డొంక పోరంబోకు స్థలంగా బోర్డు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ తెలిపారు.

# బుగ్గవాగులో గుర్తుతెలియని మృతదేహం




**దుర్గి, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** శ్యాంరాజుపురం బుగ్గవాగు రిజర్వాయర్‌లో బుధవారం గుర్తు తెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. సమాచారం అందుకున్న కారంపూడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జయకుమార్, దుర్గి ఇన్‌చార్జి యస్.ఐ సమీర్‌భాషాలు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీశారు. సుమారు 40 సంవత్సరాలు వయస్సు కలిగి బట్టతల ఉన్న మృతుడు ఫుల్‌హ్యాండ్ షర్ట్, ఫుల్‌డ్రాయిర్ ధరించివున్నాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ట్రాక్టర్ ఢీకొని ఒకరికి గాయాలు

**దుర్గి, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** ట్రాక్టర్ ఢీకొని ఒకరికి గాయాలైన సంఘటన ముటుకూరు సమీపంలో బుధవారం జరిగింది. గ్రామానికి చెందిన మిరియాల కోటేశ్వరరావు ద్విచక్రవాహనంపై పొలం వెళ్ళి పొలం వద్ద ఆగివున్న కోటేశ్వరరావును వెనుకనుంచి ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ సంఘటనలో కోటేశ్వరరావుకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్సకు మాచర్లకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్సకు గుంటూరుకు తరలించారు.

# తప్పిపోయిన బాలుడ్ని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



**దుర్గి, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** ముటుకూరుకు చెందిన మతిస్థిమితం లేని మ(రె)పల్లి నాగరాజు ఆగస్టు 23న ఇంటి నుంచి వెళ్లిపోయాడు. ఈ మేరకు తండ్రి ఆంజనేయులు దుర్గి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు నాగరాజు హైదరాబాద్‌లో ఉన్నట్లు గుర్తించి దుర్గికి తరలించారు. బుధవారం నాగరాజును తహశీల్దారు రమేష్‌కుమార్ ఎదుట హాజరుపరిచి పోలీసులు తల్లిదండ్రులకు అప్పగించారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో ఓపెన్ హౌస్

**నరసరావుపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ అసాంఘిక శక్తుల అణచివేతలో, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు వినియోగించే ఆయుధాలను ప్రదర్శించడం జరుగుతుందన్నారు. సమాజ శ్రేయస్సు కొరకు పోలీసులు నిర్వహించే విధులలో విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. భారత బలగాలలో సేవలందించేందుకు ఎటువంటి కార్యక్రమాల ద్వారా స్ఫూర్తి పొంది యువత ముందుకు రావాలని ఎస్పీ రవిశంకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. పోలీస్‌శాఖలో నేర దర్యాప్తులో ప్రముఖ పాత్ర పోషించే జాగిలాల ప్రదర్శనలను చూపించారు. అదే విధంగా సాంకేతిక పరికరాల వివరాలు, వాటి పనితీరు, ఉపయోగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బిందుమాధవ్, ఏఆర్ రామచంద్రరాజు, చిన్నికృష్ణ, ఆర్.ఐ.రవికిరణ్, రమణారెడ్డి, రాజకుమార్, వెంకటరమణ పాల్గొన్నారు.



కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, కలెక్టర్ ఎల్.శివశంకర్

# కెవిపిఎస్ మహాసభలను జయప్రదం చేయాలి

**నరసరావుపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** కుల నిర్మూలన పోరాటసమితి జిల్లా కమిటీ ఏరియా మహాసభలను విజయవంతం చేయాలని నాయకులు కె.కృష్ణ, చిన్న, రామారావు, ఏడుకొండలు, షరీఫ్‌లు కోరారు. స్థానిక ఎన్‌జిఓహోంలో వారు మాట్లాడుతూ ఈ నెల 29న గుంటూరు పట్టణంలోని కొరిటాల సత్యనారాయణ భవన్‌లో మహాసభలు జరుగుతాయన్నారు. మనదేశంలో కులవివక్షత కొనసాగుతుందన్నారు. ఉపాధ్యాయుని చేతిలో మంచినీళ్ళు తాగేందుకు ప్రయత్నించిన బలహీన వర్గాల బాలుడు మృత్యువుపాలయ్యాడని తెలిపారు. గుజరాత్‌లో బలహీన వర్గాలపై మారణకాండ కొనసాగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 11 మంది హంతకులను విడుదల చేసిందన్నారు. 22 ఏళ్ళుగా కుల వ్యవస్థను తొలగించేందుకు పోరాటం చేస్తున్న కుల నిర్మూలన పోరాటసమితి జిల్లా 7వ మహాసభలను విజయవంతం చేయాలని కె.కృష్ణ కోరారు.

# అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలుస్తాం : టిడిపి

**నరసరావుపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** అగ్ని ప్రమాద బాధితులకు అండగా నిలుస్తామని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. దీపావళి పర్వదినం రోజున అగ్ని ప్రమాదం జరిగి చిరు వ్యాపారులకు నష్టం కలగడం దురదృష్టకరమన్నారు. చిరు వ్యాపారుల భవిష్యత్తు బాగుండాలని తెలుగుదేశం పార్టీ కోరుకుంటుందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ బాధితులకు ఒక్కొక్కరికి




కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబు, టిడిపి నాయకులు

రూ.10 వేల చొప్పున వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు. ప్రభుత్వం కంటే తానే ముందుగా స్పందించానని తెలిపారు. ప్రభుత్వ అధికారులు బాధితులను ఆదుకునేందుకు సానుకూలంగా ఉండాలని తెలిపారు. బాధితులతో కలిసి జిల్లా కలెక్టర్‌ను కలవడం జరిగిందన్నారు. చిరు వ్యాపారులు తక్షణమే వ్యాపారం నిర్వహించుకునేందుకు తెలుగుదేశంపార్టీ తరపున అందిస్తున్న రూ.10 వేలు దోహదపడతాయని తెలిపారు. అదే విధంగా వారు మరింతగా కోలుకొని సాధారణ వ్యాపారాలు నిర్వహించుకునేందుకు ముద్ర లోన్లు మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరడం జరిగిందన్నారు. ఎక్కడ ఎటువంటి ఆపద వచ్చినా తెలుగుదేశం పార్టీ తరపున తాము ముందుంటామని డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు గొట్టిపాటి జనార్ధన్‌బాబు, పంగులూరి విజయ్‌కుమార్, సీతారామాంజనేయులు, కొల్లి బ్రహ్మయ్య, వెన్నా బాలకోటిరెడ్డి, కొట్టా కిరణ్, కొల్లి వెంకటేశ్వర్లు, మెట్టు వెంకటేశ్వరరెడ్డి, న్యాయవాదులు, మైనార్టీ సెల్ నాయకులు పాల్గొన్నారు.

# ఎంఐఎం నాయకులు మస్తాన్‌వలిని విడుదల చేయాలి

**నరసరావుపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** ప్రజా సంఘాల నాయకులు బుధవారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మౌలాలి, కరిముల్లా, గోదా జాన్‌పాల్, గోదా రమేష్, మీరయ్య, నగేష్, సిపిఐ నాయకులు ఉప్పలపాటి రంగయ్య తదితరులు పాల్గొని మాట్లాడారు. అక్రమాలను ప్రశ్నిస్తే అరెస్ట్ చేస్తారా అని వారు అన్నారు. మస్తాన్‌వలి అరెస్ట్‌ను ఖండించారు. కేవలం కక్ష్యసాధింపు చర్యగా అరెస్ట్ జరిగిందని తెలిపారు. ప్రజా సమస్యలపై మాట్లాడే వారిని కట్టడి చేయాలనుకోవడం శోచనీయమన్నారు. బస్టాండ్ వద్ద ఆర్టీసీకి సంబంధించిన స్థలం లీజు విషయంలో ఈ అరెస్ట్ జరిగిందన్నారు. కరోనా సమయంలో మంచి జరగాలని మస్తాన్‌వలి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారని గుర్తు చేశారు. మస్తాన్‌వలిపై కేసు పెట్టిన ఎస్.ఐ, సి.ఐ.లను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాదుగున్నల శ్రీను, జిలానీ, రమాదేవి, శివ, నాగూర్‌వలి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# త్రికోటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు



**నరసరావుపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండపై వేంచేసియున్న శ్రీ త్రికోటేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు జరిగాయి. సూర్యగ్రహణం అనంతరం దేవాలయంలో సంప్రోక్షణ నిర్వహించి అర్చకులు స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. కార్తీకమాస పూజలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు ఆయా పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పూజా కార్యక్రమాలను ఆలయ ఈఓ వేమూరి గోపి, సూపరింటెండెంట్ నాగిరెడ్డిలు పర్యవేక్షించారు.

# రూ.60 లక్షలతో కలెక్టర్ కార్యాలయం వద్ద బి.టి.రోడ్డు



**నరసరావుపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో ఉన్న కలెక్టర్ కార్యాలయం వద్ద బి.టి.రోడ్డుకు రూ.60 లక్షలు వ్యయం చేయనున్నట్లు కలెక్టర్ ఎల్.శివశంకర్ తెలిపారు. బుధవారం రోడ్డుకు కలెక్టర్ శివశంకర్‌తో పాటు ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే గోపి రెడ్డి, జేసి శ్యామ్‌ప్రసాద్‌లు శంఖు స్థాపన చేశారు. కలెక్టర్ కార్యాలయానికి వచ్చే ప్రజలకు రోడ్డు సౌకర్యంగా ఉండాలని తెలిపారు. నాణ్యతతో రోడ్డును నిర్మించాలని అధికారులకు కలెక్టర్ శివశంకర్ సూచించారు.

# అయ్యప్ప దీక్షాస్వాములకు సిద్ధి వితరణ



**వినుకొండ, అక్టోబర్26, ప్రభాతవార్త:** పట్టణంలోని మార్కాపురం రోడ్డు నందు గల అయ్యప్పస్వామి దేవస్థానం నందు అయ్యప్పస్వామి మాలధారణ చేసిన దీక్షా స్వాములకు సిద్ధి వితరణ కార్యక్రమం మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లిఖార్జునరావు బుధవారం ప్రారంభించారు. కరోనా కారణంగా గత రెండు సంవత్సరాలుగా నిలిచిపోయిన ఈ కార్యక్రమం పవిత్ర కార్తీక మాసంలో తిరిగి ప్రారంభించడం ఆనందంగా ఉందని మక్కెన అన్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో నియమ నిష్ఠలతో కూడిన అయ్యప్పస్వామి దీక్ష దిగ్విజయంగా పూర్తి చేసుకొని స్వామివారి ఆశీస్సులు ప్రతి ఒక్కరు పొందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మక్కెనను దేవస్థానం కమిటీ సభ్యులు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. కార ్యక్రమంలో ధర్మకర్త గుడివాడ గరునాధం, రెడ్డి వెంకటరత్నం, ఎలిశెట్టి నరసింహారావు, అన్నా సుబ్బారావు, కొత్తమాసు శివ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయిని మాచర్ల శారమ్మకు సన్మానం



**వినుకొండ, అక్టోబర్26, ప్రభాతవార్త:** పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల తరువాత ఉపాధ్యాయులు ముఖ్య స్థానం దక్కుతుందని మాజీ ఎంపి డాక్టర్ మందా జగన్నాధం అన్నారు. ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని సికింద్రాబాద్ అమృతవాణి హాలులో రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ మేరకు కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు, మాజీ ఎంపి జగన్నాధం తదతరులు ఉత్తమ ఉపాధ్యాయురాలు మాచర్ల శారమ్మకు మెమొంటో అందజేసి ఘనంగా సన్మానించి సత్కరించారు.

# జ్ఞానబుద్ధ చిత్రానికి జాతీయ స్థాయి అవార్డు



**వినుకొండ, అక్టోబర్26, ప్రభాతవార్త:** విశాఖపట్నం చోడవరం చిత్రకళా పరిషత్ నిర్వహించిన జాతీయ స్థాయి చిత్రలేఖనం పోటీల్లో పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు బొడ్డుచర్ల ప్రసాదరావు చిత్రించిన జ్ఞానబుద్ధకు జాతీయ స్థాయి అవార్డు (సిసికెఎన్)కు ఎంపికైంది. ఈ సందర్భంగా పలువురు పట్టణానికి చెందిన మేధావులు, కళాకారులు ప్రసాదరావుకు అభినందనలు తెలిపారు. ఆయన మరెన్నో పోటీల్లో పాల్గొని వినుకొండ ప్రాంతానికి మంచి గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# రైతులను ఇబ్బంది పెడితే ఉద్యమిస్తాం

**వినుకొండ, అక్టోబర్26, ప్రభాతవార్త:** రియల్‌ఎస్టేట్ వ్యాపారులు నిబంధనలకు వ్యతిరేకంగా వెంచర్లు వేసి రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ఉద్యమిస్తామని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కె. హనుమంతరెడ్డి అన్నారు. బుధవారం మాట్లాడుతూ శావల్యాపురం కనమర్లపూడి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పైప్ లైన్‌పై వెంచర్ వేసి ఆక్రమించే ప్రయత్నం సరైంది కాదన్నారు. రైతాంగ పోరాటంతో 1995లో కనమర్లపూడి, శావల్యాపురం, బోడేశంభునివారిపాలెం, పిచికలపాలెం తదితర గ్రామాల 5వేల ఎకరాలకు కొంకేరువాగు నీటి ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇటీవల కొందరు వ్యక్తులు రైతుల వద్ద నుంచి 11 ఎకరాలు భూమి కొనుగోలు చేసి వెంచర్ వేశారని దానిలో పైపులైన్ ఉండటం వల్ల సిమెంట్ రోడ్లు వేసి విక్రయించేందుకు ప్రయత్నించడం సరైంది కాదన్నారు. భవిష్యత్‌లో పైపులైన్ నిర్మాణాలకు ఇబ ్బందులు తలెత్తుతాయని కావున పైపులైన్ భూమిని మైనర్ ఇరిగేషన్ శాఖకు అప్పగించి నిబందన ప్రకారం 20శాతం భూమిని పంచాయితీకి వదిలివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఎస్‌జిఎఫ్ఐ నియోజకవర్గ స్థాయి సెలక్షన్స్

**వినుకొండ, అక్టోబర్26, ప్రభాతవార్త:** ఎస్‌జిఎఫ్ఐ వినుకొండ నియోజకవర్గం స్థాయి యు-14, యు-17 బాల బాలికల సెలక్షన్ ఈ నెల 28వ తేది శు క్రవారం స్థానిక నర్సరావుపేట రోడ్డులోని లయోలా హై స్కూల్ నందు నిర్వహించడం జరుగుతుందని నియోజకవర్గ ఎస్‌జిఎఫ్ఐ కో ఆర్డినేట్ బీరెల్ల శ్రీనివాసరావు ఒక ప్రకటనలో బుధవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మండల ఎంపిపి, ఎంఈవో తదితరులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

# సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం



**రాజుపాలెం, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన రాజుపాలెం రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామ వ్యవసాయ సహాయకులకు సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమం, పంట కోత ప్రయోగములపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి పి.వెంకటనరసయ్య మాట్లాడుతూ ఈ నెల 28వతేదీ శుక్రవారం అన్ని గ్రామ పంచాయితీలలో వరి పండించే రైతులకు ఉచితంగా బ్రోమోడయోలిన్ అనే ఎలుకల మందును రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమంలో భాగంగా ఎలుకల విషపు ఎరను తయారు చేసి అందించడం జరుగుతుందన్నారు. కావున గ్రామంలో ఉండే ప్రతి వరి రైతు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని, ఎలుకల నుండి వరి పంట నష్టం జరగకుండా అరికట్టుకోవాలని తెలిపారు. రైతులు ఒక ఎకరాకు సరిపడా బియ్యపు నూక 480 గ్రాములు, వంట నూనె 10 గ్రాముల చొప్పున తీసుకువచ్చినట్లయితే రైతులకు ఎర తయారు చేసి ఇవ్వటం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రైతులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కిడ్నాపర్ల చెరకు చేరి రెండేళ్ళు పూర్తి

## - పుట్టిన రోజు నాడే అదృశ్యమైన కీర్తి జాడ తేల్చలేని పోలీస్ బాసులు



చిన్నారి కీర్తి (ఫైల్ ఫోటో)

**పెదకూరపాడు, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పాటిబండ్ల గ్రామానికి చెందిన పాటిబండ్ల రమేష్ - లక్ష్మిల చిన్న కుమార్తె కీర్తి ఆచూకీ లభించక నేటికీ రెండేళ్ళు పూర్తైందని ఆమె తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత రెండేళ్ళుగా ఆచూకీ కోసం గాలిస్తున్న పోలీసులు ఎటూ నిగ్గు తేల్చలేకున్నారు. స్పెషల్ టీం లు వచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని రమేష్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కొత్తగా విధులు చేపట్టిన సి.ఐ.ని కలవడం జరిగిందని, పాప కిడ్నాప్ విషయంలో పున: విచారణ ప్రారంభిస్తామని సి.ఐ. చెప్పినట్లు రమేష్ తెలిపారు. ఈ రెండేళ్ళలో పాప ఆచూకీ కోసం తిరగని ఊరు లేదని, వెతకని గ్రామం లేదని రమేష్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పుట్టిన రోజు నాడే చిన్నారి కనిపించకుండా పోవడం, పాప ఆచూకీ లభ్యం కాకపోవడం, అసలు ఏ స్థితిలో ఉందో తెలియకపోవడం నరకయాతనంగా ఉందని రమేష్ తెలిపారు. ఇప్పటికైనా పున: విచారణలో మా పాప ఆచూకీ లభిస్తే బాగుంటుందని, పోలీసులకు ఎంతో రుణపడి ఉంటామని రమేష్ దంపతులు వాపోయారు.

# మాలధారణ స్వాములకు అన్నదానం



**అచ్చంపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన అచ్చంపేటలోని శ్రీ అచ్చమ్మ పేరంటాలమ్మ మణికంఠ అన్నదాన సేవా సంఘం ఆధ్వర్యంలో మాలధారణ స్వాములకు బుధవారం సద్ది కార్యక్రమం నిర్వహించారు. శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానం నందు జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సతీమణి వసంతకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె స్వాములకు సద్ధి ప్రసాదాన్ని అందించారు. 41 రోజుల పాటు స్వాములకు సద్ధి ప్రసాదాన్ని అందించడం జరుగుతుందని వసంతకుమారి తెలిపారు.

# జిజిహెచ్‌లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

**గుంటూరు మెడికల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** జిజిహెచ్‌కు వచ్చే రోగులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆస్పత్రి అధికారులు పటిష్ట చర్యలు చేపట్టాలని గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి పేర్కొన్నారు.బుధవారం గుంటూరు ప్రభుత్వ సమగ్రాసుపత్రిని ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్‌తో కలసి కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీచేశారు.ఆస్పత్రిలో రోగులకందుతున్న వైద ్య సేవల గురించి ఆరా తీశారు.ముఖ్యంగా ఇటీవల ఐదేళ ్ళ బాలుడు జిజిహెచ్‌లో

**--రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా**

**--ఆస్పత్రిలో పటిష్ట భద్రతకు చర్యలు**

**--రద్దీ ప్రదేశాల్లో నిఘా పెంపు**

**--గైనిక్,పిడియాట్రిక్,క్యాజువాలటీ వార్డులపై ప్రత్యేకదృష్టి**

**--కలెక్టర్ వేణుగోపాలరెడ్డి**

అపహరణకు గురై చివరకు పోలీసుల చొరవతో తల్లి ఒడికి చేరిన నేపధ్యంలో ఆస్పత్రిలో నెలకొన్న భద్రతా లోపాలను పరిశీలనకు వచ్చినట్లు కలెక్టర్,ఎస్పీలు తెలిపారు.అనంతరం కలెక్టర్ వేణుగోపాలరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఐదు జిల్లాలకు ఆరోగ్య ప్రధాయినిగా నిలిచిన గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రికి జిల్లా నుండే కాక ఇతర సుదూర ప్రాంతాల నుండి పెద్దఎత్తున రోగులు రావడంతో ఆస్పత్రిలో రోగుల రద్దీ పెరిగిందన్నారు.ఈ నేపధ్యంలో రద్దీకి తగ్గట్లుగా ఆస్పత్రి వైద్యాధికారులు చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు.ఆస్పత్రిలో భద్రతకోసం 180సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షణ జరుగుతుందన్నారు.అలాగే 175కాంట్రాక్టు సెక్యూరిటీ సిబ్బంది పనిచేస్తున్నారన్నారు.ఆస్పత్రిలో పనిచేయని సిసి కెమెరాలను యుద్ధప్రాతిపదికన మార్చాలని అధికారులను ఆదేశించారు.

--ఆస్పత్రిలో బాలుడి అపహరణ వంటి సంఘటనలు పునరావృతం కాకూడదని సెక్యూరిటీ సిబ్బందిని ఆదేశించారు.అలాగే రోగుల రద్దీ ఎక్కువగా ఉన్న వార్డుల్లో నిఘా మరింతగా పెంచాలని ఆస్పత్రి సిబ్బందిని ఆదేశించారు.ఆస్పత్రిలో ఉన్నరోగిని చూసేందుకు సందర్శకుల తాడికి నియంత్రించాలి ఉనన అవశ్యకత ఉందన్నారు.దీనివలన ఇతర రోగులకు అసౌకర్యం ఒక రోగిని చూసేందుకు ఒకసారి ఇద్దరు సందర్శకులను మాత్రమే అనుమతించాలన్నారు. ఆస్పత్రిలోని గైనిక్, పిడియాట్రిక్ ,క్యాజువాలిటీ వార్డుల్లో సమస్యలున్నట్లు తమ దృష్టికి వచ్చాయన్నారు.వాటిని త్వరలో జరగనున్న ఆస్పత్రి అభివృద్ధి సంఘం సమావేశంలో చర్చించి తగు చర్యలు తీసుకుంటామన్నారు.ఆస్పత్రిలో ఏసీలు,కంప్యూటర్ల రిపేర్లకు ఇప్పటికే రూ.19లక్షలు విడుదల చేశామన్నారు.ఆస్పత్రి అభివృద్ధికి అవసరమైన నిధులు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్ మాట్లాడుతూ ఆస్పత్రిలో భద్రతా లోపాలు తలెత్తకుండా సెక్యూరిటీ సిబ్బందితో పాటుగా పోలీసుల నిఘా నిరంతరం ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఆస్పత్రి బ్లూ ప్రింట్ మా ్యప్‌ను పరిశీలించి అవసరమైన ప్రాంతాల్లో బద్రతను మరింత పటిష్టం చేస్తామని స్పష్టంచేశారు.ఆస్పత్రిలో ద్విచక్ర వాహనాల చోరీలు జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు.పార్కింగ్ ప్రదేశంలో సిసి కెమెరాలు ఏర్పాటుచేసి వాటిపై ప్రత్యేక నిఘా పెడతామన్నారు .భద్రతా కట్టుదిట్టం చేసేందుకు ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్



జిజిహెచ్‌లో రోగులకు అందుతున్న వైద్యసేవలపై ఆరా తీస్తున్న కలెక్టర్ వేణుగోపాలరెడ్డి,చిత్రంలో ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్

డాక్టర్ నీలం ప్రభావతి,సీఎస్ఆర్ఎంఒ డాక్టర్ సతీష్,ఆస్పత్రి అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్,తూర్పు డిఎస్పీ సీతారామయ్య,కొత్తపేట సిఐ శ్రీనివాసులురెడ్డి,ఆస్పత్రి వైద్యాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి..ప్రజా సంక్షేమమే లక్ష్యం

**కొల్లిపర,అక్టోబరు 26 ప్రభాతవార్త:**

గ్రామాభివృద్ధి..ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పెట్టుకుని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహనరెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ పేర్కొన్నారు.బుధవారం మండల పరిధిలోని కొత్తూరులంక,అన్నవరంలంక గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం



కొత్తూరులంకలో ప్రభుత్వ పధకాల బ్రోచర్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే శివకుమార్,స్థానిక నాయకులు

కార్యక్రమం నిర్వహించారు.గడప గడపకు తిరిగారు..ప్రతి ఒక్కరినీ పలకరిస్తూ ప్రభుత్వ పధకాలు అందాయా..ప్రభుత్వపధకాలు విషయంలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ గడప గడపకు కార్యక్రమం నిర్వహిస్తుంటే ప్రతి గ్రామంలో ప్రజల నుంచి మంచి ఆదరణ లభిస్తుందన్నారు.వైసీపీ ప్రభుత్వాన్ని మరలా అధికారంలోకి రావటానికి ప్రతి ఒక్కరి అండదండలు అవసరమన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోడేటి రాజేశ్వరి,ఎంపీపీ భీమవరపు పద్మావతి,వైసీపీ మండల కన్వీనర్ ఆరిగ చంద్రశేఖర్‌రెడ్డి,ఈఓపిఆర్‌డి సమతావాణి,డిప్యూటి తహశీల్ధార్ బాలకృష్ణారెడ్డి,పరిపాలనాధికారి చంద్రమోహన్,సీనియర్ అసిస్టెంట్ భీమవరపు మధుసూధనరెడ్డి,ఎంపీటీసీ తుమాటి భీమారాణి,మాజీ సర ్పంచ్ బొమ్ము శ్రీనివాసరెడ్డి,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆధార్ సేవలను వినియోగించుకోవాలి

**కొల్లిపర,అక్టోబరు 26 ప్రభాతవార్త:** ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉచితంగా అందిస్తున్న ఆధార్ సేవలను వినియోగించుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాసులు పేర్కొన్నారు.ఎంపీడీఓ స్థానిక



నాయకులతో కలసి మండల పరిధిలోని తూములూరులో బుధవారం ఆధార్ సేవలను ప్రారంభించారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ ఆధార్ కార్డులో చేర్పులు,మార్పులు,పోన్ నెంబరు లింక్ వంటివి సరిచేయించుకోవాలన్నారు.కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి సమతావాణి,పరిపాలనాధికారి చంద్రమోహన్,పంచాయతీ కార్యదర్శి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణానదికి నిలకడగా కొనసాగుతున్న వరద

**తాడేపల్లి, అక్టోబరు 26, ప్రభాతవార్త:** ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాల కారణంగా కృష్ణానదికి వరద కొనసాగుతున్నది. ప్రకాశం బ్యారేజి వద్ద 2,45,000క్యూసెకు ్లల నీటి మట్టం



నమోదైంది. రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటి మట్టం కొనసాగుతున్నది. 70 గేట్లు 5 అడుగులమేర ఎత్తి నీటిని అధికారులు దిగువకు విడుదల చేస్తున్నారు. 15,300 క్యూసెక్కుల నీటిని తూర్పు, పశ్చిమ కాలవలకు వదులుతున్నారు.

# శ్రీనారాయణ దాస 158వ జయంతి ఉత్సవాలు

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీపద్మావతి గోదా సమేత శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో 25నుండి 28వరకు శ్రీ మదజ్జాదాదిభట్ల నారాయణ దాస కథాగాన కళాపరిషత్ కర్రా సూర్యనారాయణ దాసు,డాక్టర్ ఉపాధ్యాయుల రాజరాజేశ్వరీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్స వాల్లో భాగంగా పరిషత్ వ్యవస్థాపకులు స్వర్గీయ కర్రా ఈశ్వరరావు శతజయంతి ఉత్స వాల సభా కార్యక్రమంలో సభాధ్యక్షులుగా డాక్టర్ శ్రీష్టి లక్ష్మీకుమారశర్మ, డాక్టర్ కోగంటి,వెంకట శ్రీ రంగనాయకి పాల్గొన్నారు.శ్రీష్టి లక్ష్మీకుమార శర్మ మాట్లాడుతూ సకల కళా సమాహారుడు హరికథా పితామహుడు,కారణ జన్ముడు ఆదిభట్ల నారాయణ దాసు అన్నారు.అనేక మెరుగులతో హరికథకే వన్నె తెచ్చారన్నారు.కోగంటి వెంకట శ్రీ రంగనాయకి మాట్లాడుతూ ఇటువంటి విశేష కార్యక్రమాలను నిర్వహిస్తూ మన సనాతన సాంప్రదాయాన్ని భావితరాలకు అందిస్తున్న సంస్థవారిని ప్రశంసిస్తూ ఆదిభట్ల నాయారణదాసు చిరస్మరణీయుడు,అత్యంత ప్రతిభావంతుడని అన్నారు.తొలుత కార్యక్రమాన్ని సిహెచ్ మస్తానయ ్య జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు.

# ‘బిసీలకు 88సీట్లు కేటాయించేలా వైకాపా డిక్లరేషన్ చేయాలి’

**గుంటూరు విద్య, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ 88అసెంబ్లీ స్థానాలను రిజర్వ్ చేస్తూ అలాగే 13పార్లమెంట్ స్థానాలను బిసీలకు ప్రకటించాలని ఆ దిశగా వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహనరెడ్డి బిసి డిక్లరేషన్ చేయాలని ఓబిసి సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల ప్రసాద్ డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక ఓబిసి సంఘం రాష్ట్ర కార్యాలయంలో వరప్రసాద్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు వైసీపీ బిసి సమావేశంలో చట్టసభల్లో జనాబా దామాషా ప్రకారం బిసీలకు రిజర్వేషన్ కల్పించాల్సి నటువంటి అవసరాన్ని వైసీపీ పార్లమెంట్ పార్టీ నాయకులు విజయసాయిరెడ్డి పేర్కొనటం హర్షణీయమన్నారు.అయితేపార్టీ పరంగా చట్టసభలో 50శాతం సీట్లు వైసీపీ తరుపున ప్రాతినిధ్యం కల్పించేలా పార్టీ అధ్యక్షుడు జగన్మోహనరెడ్డిని ఒప్పించాలని వరప్రసాద్ విజ్ఞప్తి చేశారు.మండల్ కమీషన్ 38సిఫార్సుల్ని కేంద్ర ప్రభుత్వం అమలుచేసే దిశగా వైసీపీ పార్లమెంటరీ పార్టీ రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో పోరాడాలని వరప్రసాద్ యాదవ్ విజయసాయిరెడ్డికి విజ్ఞప్తి చేశారు.

# కాకాని శివాలయంకి 50సెంట్లు భూమి అందజేత

**పెదకాకాని, అకోబర్26,ప్రభాతవార్త:** నిడమర్రు గ్రామ వాస్తవ్యులు మానుకొండ బ్రహ్మారెడ్డి పెదకాకాని శ్రీమల్లేశ్వరస్వామిదేవస్థానానికి 50సెంట్లు భూమిని విరాళంగా అందజేశారు. వెంకటకృష్ణపు రంగ్రామ పంచియితీ పరిధిలోని దేవరాయబోట్లు పాలెంలో 50సెంట్లు భూమి తాలూకా రిజిస్ట్రేషన్ దస్తావేజులను కుటుంబ సభ్యులతో కలిసి ఆలయసహాయ కమీషనర్ నల్లకాల్వ శ్రీనివాసరెడ్డికి అందజేశారు.దాతలకు ప్రత్యేక దర ్శనం చేయించి శ్రీస్వామివారి



అమ్మవారి తీర్థప్రసాదములు అందజేసి,శ్రీస్వామివారి శేష వస్త్రంతో దాతలను సత్కరించిరు.అలయ అభివృద్ధికి దాతలు సహకరించవలసిందిగా సహయకమీషనర్ శ్రీనివాసురెడ్డి భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

# చెరువుపై ఆక్రమణలకు నోటీసులు.. మరి కొండపోరంబోకు ఆక్రమణల సంగతేంటి?

**తుళ్లూరు, అక్టోబర్26, ప్రభాతవార్త:** తుళ్లూరు మండల పరిధిలోని వడ్డమాను గ్రామంలో ఆక్రమణలపై తీవ్ర దుమారం రేగుతోంది. వడ్డమాను గ్రామ పరిధిలోని 123 సర్వే నంబరులో చెరువు భూములు ఉన్నాయి. 176 సర్వే నంబరులో కొండ పోరంబోకు భూములు ఉన్నాయి. అయితే గత టీడీపీ ప్రభుత్వంలో పేదలు చెరువు, కొండపోరంబోకు భూములను 120 కుటుంబాలు ఆపుకుని ఇళ్లు నిర్మించుకున్నారు. అప్పట్లో అధికారులు తూతూమంత్రంగా హడావుడి చేశారే గానీ ఆక్రమణలు

**తీవ్ర మనోవేదనతో గుండెపోటుతో నిరుపేద మృతి: కుటుంబ సభ్యుల ఆవేదన**

**అధికారులపై స్థానిక ‘అధికారం’ ఒత్తిడి..**

**వడ్డమానులో ఆక్రమణలపై రాజకీయ లొల్లి**

తొలగించలేదు. అయితే వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక ఆక్రమణలు తొలగించి ప్రభుత్వం వాటిని స్వాధీన పరుచుకుంటుందేమో అనుకున్నారు. కానీ అధికార పార్టీ నేతలు చెరువు భూములలో జరిగిన ఆక్రమణలు మాత్రమే తొలగించాలని అధికారులపై ఒత్తిడి చేస్తున్నారు. గ్రామంలో ఇళ్లు ఉన్న కొందరు కూడా కొండ పోరంబోకు భూములను అక్రమించుకున్నారని స్థానికులు అంటున్నారు. అయితే అక్టోబర్ 18వ తేదీన రెవెన్యూ, పంచాయతీ అధికారులు ఉమ్మడిగా చెరువు భూములను అక్రమించుకున్న వారికి నోటీసులు ఇవ్వటం జరిగిందని అంటున్నారు

**అధికారుల నోటీసులు.. గుండెపోటుతో నిరుపేద మృతి**

అధికారులు చెరువు అక్రమణలు తొలగించాలని సంబంధిత వ్యక్తులకు నోటీసులు ఇచ్చారు. జొన్నకూటి నాగేశ్వరరావు అనే పేద రైతుకు కూడా అక్టోబర్ 18వ తేదీన నోటీసులు ఇచ్చారు. అప్పు చేసి సదరు స్థలంలో ఇళ్లు నిర్మించుకున్నామని.. ఇప్పుడు ఒక్కసారిగా ఖాళీ చేసి వెళ్లిపోమంటే ఎక్కడకు వెళ్లాలని.. మరో చోట ప్రత్యామ్నాయంగా చూపించాలని అధికారులను నాగోశ్వరరావు కోరారు. ఖాళీ చేయకపోతే ఇళ్లను కూల్చేస్తామని హెచ్చరించడంతో జొన్నకూటి నాగేశ్వరరావు మనోవేదనకు గురయ్యాడని ఆయన కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఇంటిపై ఉన్న కప్పును తొలగిస్తూ జొన్నకూటి నాగేశ్వరరావు ఒక్కసారిగా గుండెపోటు వచ్చి కుప్పకూలిపోయి మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు.

**అధికార పార్టీనేతల మధ్య కుమ్ములాటే మూల కారణమా?**

గతంలో ఎవరైతే సదరు చెరువు స్థలాల్లో ఇళ్లు నిర్మించుకోమని చెప్పారో.. వారే ఇప్పుడు అధికారులపై ఒత్తిడి తెచ్చి అక్రమణలు తొలగించాలని పట్టుబట్టినట్టు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీనికి కారణం గ్రామంలోని అధికారపార్టీ నేతల మధ్య ఉన్న ఆధిపత్యపోరే మాట విన్పిస్తోంది.. ఏదేమైనా అధికారులు కొండపోరంబోకు భూములు వదిలేసి చెరువు భూముల్లో ఉన్న పేదలను మాత్రమే ఖాళీ చేయాలని ఒత్తిడి చేస్తున్నారు. గ్రామంలోని అధికార పార్టీ నేతల మధ్య ఉన్న వర్గపోరు పేదలకు గూడు లేకుండా చేస్తుందని గ్రామంలో చర్చనీయాశంగా మారింది. దీనిపై రెవెన్యూ, పంచాయతీ అధికారులను వివరణ కోరగా పొంతనలేని సమాధానాలు ఇవ్వటం గమనార్హం.

# విద్యాప్రదాత మాజేటి గురవయ్య

**--ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫోనో సర్జన్స్ వ్యవస్థాపకుడు ప్రొఫెసర్,డాక్టర్ వి.ఫణీంద్రకుమార్**

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**

తాను పెద్దగా చదువుకోకపోయినా ప్రజలకి విద్య ప్రాధాన్యత మీద ఉన్న అవగాహనతో కీర్తిశేషులు శ్రీమాజేటి గురవయ్య స్వాతంత్ర్యానికి పూర్వమే 1945లో విద్యాసంస్థను ఏర్పాటుచేసి శాఖలుగా



విస్తరించి నగరంలోని పేద మధ్యతరగతి ప్రజల విద్యాభివృద్ధి ఉన్నతికి తోడ్పడిన గొప్ప విద్యాప్రదాత అని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫోనో సర్జన్స్ వ్యవస్థాపకులు ప్రొఫెసర్ డాక్టర్ వి.ఫణింద్ర కుమార్ పేర్కొన్నారు.బుధవారం స్థానిక బ్రాడీపేటలోని శ్రీ మాజేటి గురవయ్య విద్యాసంస్థల వ్యవస్థాపకులు కీర్తిశేషులు మాజేటి గురవయ్య 73వ సంస్కరణ సభ ఘనంగా నిర్వహించారు.విశిష్ట అతిధులుగా పాల్గొన్న హిందూ కళాశాల,హైస్కూల్ కౌన్సిల్ అధ్యక్ష,కార్యదర్శులు జి.శివరామకృష్ణప్రసాద్,కె.ఎస్.ఆర్.కుటుంబరావులు మాట్లాడారు. సభకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మంచాల బోసుబాబు అధ్యక్షత వహించారు. కీర్తిశేషులు గురవయ్య స్మారక సంచికను అతిధుల చేత ఆవిష్కరించారు.కార్యక్రమంలో గురవయ్య డిగ్రీ జూనియర్ కళాశాలల అధ్యక్షులు రూప చంద్రరావు,కార్యదర్శి మరియు కరస్పాండెంట్ ఎం.వి.ఆర్‌కె ముత్యాలు,హైస్కూల్ కార్యదర్శి ఎంవిఎస్ రామ్‌ప్రసాద్,.జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాదవపెద్ది విజయలక్ష్మీ,హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శారదాదేవి,అధ్యాపకులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ‘చింతామణి సొంతమొగుడు’ సినిమా వేడుక

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :**

స్థానిక గుజ్జనగుండ్ల శ్రీ విఘ్నేశ్వర డ్రామా డ్రెస్ కంపెనీ వేదికగా శ్రీ స్కందాగ్రజా బ్యానర్‌పై నిర్మించిన చిత్రం చింతామణి సొంతమొగుడు సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా బుధవారం ఉదయం విలేకరుల సమావేశం జరిగింది.సమావేశంలో చిత్ర యూనిట్,దర్శక నిర్మాత శివనాగేశ్వరరావు వీరేళ్ళ,ముఖ్యఅతిధిగా హీరో జూనియర్ పవన్ కళ్యాణ్ రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.జూనియర్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ హీరోగా జూనియర్ పవన్ కల్యాణ్ రాజేంద్రప్రసాద్,హీరోయిన్ మధుప్రియ,విలన్ ఆనంద భారతి,రెండవ హీరోగా రమేష్‌బాబు,జబర్ధస్త్ అప్పారావు,చిట్టిబాబు నరేంద్ర,ఎన్ఎస్ నాయుడు,చెన్నకేశవ హరిబాబు,మనోహర్ జయసింహ,అవంతిక మహీర ప్రియాంక లక్ష్మ ప్రసన్న,ప్రకర్ష లక్కీ కీర్తి తదితరులు నటీనటులు నటిస్తున్నారని అన్నారు .పెదకాకాని మండల జనసేన అధ్యక్షులు వి.వెంకటేష్,యూనిట్ వారు జూనియర్ పవన్ కళ్యాణ్ రాజేంద్రప్రసాద్‌ను పూలమాలతో సత్కరించారు.

# హిందూ ఫార్మసీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**గుంటూరు విద్య, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార ్మసీ కళాశాల బి.ఫార్మసీ విద్యార్థులు ఆంధ్ర యూనివర్సిటీ,విశాఖపట్నం, జవహర్ లాల్ నెహ్రు టెక్నాలాజికల్ యూనివర్సిటీ కాకినాడలో ఎం.ఫార్మసీ చదవటానికి ప్రవేశం పొందినట్లు కళాశాల అధ్యక్ష కార్యదర్శులు జూపూడి రంగరాజు,డాక్టర్ ఎస్ మధుసూదన రావులు తెలియజేశారు.సిహెచ్ త్రివేణి,వి.నాగదుర్గా భవాని లకు విశాఖపట్నంలోని ఆంధ్ర



యూనివర్సిటీలో రెగ్యులేటరీ అఫైర్స్ విభాగంలోను, పి.జ్యోతి తిరుపతిలోని పద్మావతి మహిళా యూనివర్సిటీ ఫార్మాస్యూటికల్ ఎనాలసిస్ విభాగంలోను,షేక్ కరిష్మా జెఎన్‌టియు కాకినాడలో ఫార్మాస్యూటికల్ ఎనాలసిస్ విభాగంలోలను సీట్లు పొందినట్లు తెలిపారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.నాగభూషణం,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.రవికుమార్,ఫారా ్మడి డైరెక్టర్ డాక్టర్ పి.సీతారామయ్య తదితరులు సీట్లు పొందిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# సచివాలయాల్లో ఆధార్ సేవలు ప్రారంభం

**--కమీషనర్ శారదాదేవి**

**మంగళగిరి, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** కీలకమైన ఆధార్ కార్డుల్లోని మార్పు చేర్పులు చేయించుకోవాలంటే ప్రైవేట్‌కేంద్రాలను ఆశ్రయించి రోజుల తరబడి నిరీక్షించలేక ప్రజలు పడే ఇబ్బందులు అన్ని ఇన్ని కావు,అరకొరగా ఉన్న ఆధార్ కేంద్రాలు ఆ కేంద్రాల్లోనూ సిబ్బంది నిర్లక్ష్యం వెరసి ప్రజలకు ఆధార్ మార్పు చేర్పుల ప్రక్రియ ఒక ప్రహసనమనే చెప్పాలి,ఈ ఇబ్బందులు అన్నింటినిపరిష్కరించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామవార్డు సచివాలయాల్లో ఆధార్ సేవలను ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా తొలుత మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో మంగళగిరిలో ఐదు సచివాలయాల్లో తాడేపల్లిలో మూడు సచివాలయాల్లో బుధవారం నుండి ఆధార్ సేవలను అందుబాటులోనికి తీసుకొచ్చారు. మంగళగిరిలోని



1,2,3,5,8సచివాలయాల్లో ఆధార్ సేవలు ప్రారంభమయ్యాయి.పాఠశాల విద్యార్థుల కోసం ఈనెల 25నుంచి 31వరకు ఆధార్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆమె తెలిపారు.గ్రామవార్డు సచివాలయాల ద్వారా విద్యార్థులకు బయోమెట్రిక్,కొత్త ఆధార్ నమోదు ఉచితంగా చేయనున్నట్లు చెప్పారు.నవంబర్ నెలాఖరు వరకు మాత్రమే ఉచిత సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.అవసరమైతే పాఠశాలల్లోనూ మొబైల్ ఆధార్ కేంద్రాలను ఏర్పాటుచేస్తామని అన్నారు.5,15 సంవత్సరాలు పూర్తయిన వారు వెంటనే బయోమెట్రిక్ ను అప్‌డేట్ చేయించుకోవాలని సూచించారు.2010-2016మధ్య ఆధార్ కార్డు పొంది ఏ విధమైన మారు ్ప చేర్పులు చేయించుకోని వారి విధిగా అప్‌డేట్ చేయించుకోవాలని పేర్కొన్నారు.

# మైనార్టీల హక్కులు,వక్ఫ్ ఆస్తుల పరిరక్షణే ధ్యేయం

**--ఏపి మైనార్టీస్ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ కే.అహ్మద్‌ఖాన్**

**మంగళగిరి, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మైనార్టీల హక్కులు,వక్ఫ్ ఆస్తుల పరిరక్షణే ద్యేయమని ఏపి మైనార్టీస్ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ కె.అహ్మద్‌ఖాన్ పేర్కొన్నారు.బుధవారం ఆయన మంగళగిరిలోని తన కార్యాలయానికి విచ్చేసి మైనార్టీ ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు.ముస్లీం మైనార్టీలలో సామాజికంగా,విద్యాపరంగా వెనుకబడిన



సయ్యద్‌లకు కూడా బిసి ఈ కేటగిరి కింద సర్టిఫికేట్ లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మైనార్టీస్ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ కె.ఇక్బాల్ అహ్మద్‌ఖాన్‌కు పలువురు ముస్లీం సోదరులు విజ్ఞప్తిచేశారు.మస్జీద్ లకు చెందిన కోట్లాది రూపాయల విలువైన స్థలాలను కబ్జా చేస్తున్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.స్పందించిన రాష్ట్ర మైనార్టీస్ కమీషన్ ఛైర్మన్ డాక్టర్ కె.ఇక్బాల్ అహ్మద్ ఖాన్ మైనార్టీల సమస్యలను పరిష్కరించడంతో పాటు వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు కృషిచేయడమే ధ్యేయమనానరు.అనంతరం ఆయన అధికారులతో కలసి రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న పలు ముసీ ్లం మైనార్టీ కేసులపై విచారణ చేపట్టారు.త్వరితగతిన కేసులను పరిష్కరించేందుకు మైనార్టీ కమీషన్ తనవంతు కృషిచేస్తుందన్నారు.

# బ్రిటన్ ఆర్థిక సంక్షోభం నుండి కోలుకుంటుందని ఆశిద్దాం

**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** బ్రిటిష్ ప్రధానిగా రిషి సునాక్ సరికొత్త బాధ్యతల్లో విజయం సాదించి ఆదేశానికి రాజకీయ,ఆర్థిక సుస్థిరత అందిస్తారని ఆశిద్దామని అవగాహన సంస్థ సభ్యుల సమావేశం ఆశాభావం వెలిబుచ్చింది.మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ బ్రిటన్ పీఠంపై భారతీయ మూలాలున్న తొలి ప్రధానిగా 200ఏళ ్ళ బ్రిటన్ చరిత్రలో అతి పిన్న వయస్కుడైన 42ఏళ్ళ రిషి సునాక్ అవతరించడం ఆశ్చర్యకరమైన విషయమన్నారు..విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య మాటా ్లడుతూ ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వమే ప్రధానలక్ష్యంగా ఒక ఆర్థికవేత్తను అతడి మూలాలతో రంగుతో నిమిత్తం లేకుండా బ్రిటన తన దేశ పాలకుడిగా ప్రతిష్ఠించుకుందన్నారు.కార్యక్రమంలో హరి,వెంకటరత్నం,జయకుమార్,తదితరులు ప్రసంగించారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 829
# దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,45,768

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,అక్టోబర్26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 829 కేసులు నమోదయ్యాయి. ఒక్కరు మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,45,768కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,40,95,180 మంది కోలుకోగా 21,607మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,981కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.77 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,29,894కి చేరగా,79,79,019మంది వరకు కోలుకున్నారు.1,48,379మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,20,261కి చేరింది.అందులో 67,45,275మంది కోలుకున్నారు.71,357మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,68,111కి చేరింది.అందులో 40,25,673మంది కోలుకున్నారు.40,296మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,91,043కి చేరింది.



# ఆర్థిక మంత్రిని తొలగించేందుకు
# సీఎం విజయన్ నో

## గవర్నర్, సర్కారు మధ్య నలుగుతున్న వివాదం

**తిరువనంతపురం, అక్టోబరు 26:** కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్‌ఖాన్, పినరయి విజయన్ సర్కారుమధ్య అభిప్రాయబేధాలు తారస్థాయికి చేరాయి. కేరళ గవర్నర్ ఆర్థికమంత్రి కెఎన్ బాల గోపాల్‌ను మంత్రిపదవినుంచి తప్పించాలని ఒత్తిడి తెస్తుంటే సిఎం విజయన్ మాత్రం రాజ్యాంగ పరమైన హక్కులను వదులుకోనని, మంత్రులను నియమించడం, తొలగించడం అనేది రాష్ట్ర ముఖ్యమంత్రికి రాజ్యాంగపరంగా లభించిన హక్కు లని వాదిస్తున్నారు. అంతేకాకుండా సిఎం విజయన్ గవర్నర్ సలహాలను పదేపదే తిరస్కరించారు. రాజ్యాంగంపరంగా సిఎంకు ఉన్న హక్కులను తెలియజేయడంతో గవర్నర్ అసంతృప్తిని పక్కనపెట్టాల్సి వచ్చిందని విజయన్ మంత్రివర్గ సభ్యులు పేర్కొంటున్నారు. ముఖ్యమంత్రి అభిప్రాయం లేకుండా గవర్నర్ ఎవ్వరినీ తొలగించేందుకు అధికారం లేదని, అలాగేసూచించినా తిరస్కరించే హక్కు ముఖ్యమంత్రికి ఉందన్నారు. కేరళలో యూని వర్సిటీలు అనుసరిస్తున్న విధానాలు తప్పితే ఇతర ప్రాంతాల్లోని ప్రజలు కొన్ని ఆచారాలు సాంప్ర దాయాలకు అలవాటుపడి పోయారని, ఉత్తం ప్రదేశ్ వంతి వాటిలో మరింతగా ఉందని, ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన లేకపోవడమే ఇందుకు కారణమని వ్యాఖ్యలుచేసారు. అయితే గవర్నర్ పరంగా చూస్తే బాలగోపాల్ కేరళ యూనివర్సిటీ కర్తవ్యవత్తొమ్ క్యాంపస్‌లోజరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించే ఈ పరోక్ష వ్యాఖ్యలుచేసారన్నారు. బాలగోపాల్ వ్యాఖ్యలపైనే గవర్నర్ సమీక్షించి వెంటనే తొలగించాలనికూడా సూచించారు. ఇలాంటి వ్యాఖ్యలవల్ల జాతీయ సమైక్యతకు భంగం వాటిల్లుతుందన్నారు. బాలగోపాల్‌చేసినవ్యాఖ్యలు రాజ్యాంగపరంగా సవాల్‌చేసేవిధంగా ఉన్నాయని అంతేకాకుండా ప్రతిరాష్ట్ర గవర్నర్‌ను బయటి రాష్ట్ర వ్యక్తులనే నియమించాలన్న రాజ్యాంగ సూత్రాలకు విరుద్ధంగా ఉందన్నారు. అంతేకాకుండా గవర్నర్ తన వ్యాఖ్యల్లో కేరళ విద్యామంత్రి, న్యాయమంత్రులు తనపై వ్యక్తిగత వ్యాఖ్యలతో దాడికి దిగారని, వ్యక్తిగతంగా ఎంతో బాధించాయన్నారు. బాలగోపాల్‌చేసిన వ్యాఖ్యలపై స్పందించకపోతే తన విధులపట్ల తానునిర్లక్ష్యం వహించినట్లేనని పేర్కొన్నారు. అంతేకాకుండా కేరళ గవర్నర్ కేరళ యూనివర్సిటీల చట్టాలసవరణ బిల్లు,కేరళ లోకాయుక్త సవరణ బిల్లులపై సంతకం చేసేందుకు కూడా తిరస్కరించారు. కేరళ అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మానాలను కూడా గవర్నర్ అభ్యంతరం తెలిపారు. పౌరసత్వ సవరణ చట్టం, కేంద్ర వ్యవసాయ చట్టాలపై కేంద్రానికి వ్యతిరేకంగాచేసిన చట్టాలపైనా గవర్నర్ అభ్యంతరం వ్యక్తంచేసారు.

# ఉక్రెయిన్ డర్టీబాంబ్ ప్రయోగంపై రష్యా కలవరం

**మాస్కో, అక్టోబరు 26:** అత్యంత ప్రమాదకరమైన డర్టీబాంబ్‌ప్రయోగంపై ఉక్రెయిన్ కసరత్తులుచేస్తోందన్న వ్యూహాలపై రష్యా రక్షణ మంత్రి సెర్గేయి షోయిగు స్పందించారు. మాస్కోరక్షణ మంత్రిత్వశాఖకు అందిన సమాచారం మేరకు చైనా రక్షణమంత్రి వేయిఫెంగీతో చర్చల్లో డర్టీబాంబ్ ప్రస్తావించిందని వాదిస్తోంది. ఆర్మీజనరల్ షోయిగుఇందుకు సంబంధించి రష్యా ఆందోళనను చైనాకు తెలియజేసినట్లు తెలిపారు. డర్టీబాంబు వినియోగిస్తే సంభవించే పరిణామాలు అత్యంత ప్రమాదకరంగా ఉంటాయని తెల్లడించింది. రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌లోజరిపిన టెలిఫోన్ సంభాషణలో కూడా షోయిగు ఇదే అంశం ప్రస్తావించారు. రేడియోధార్మిక ప్రకంపనలతోకూడిన బయోలాజికల్, రసాయనిక ముడి వనరులు ఉపయోగించి తయారుచేసిన ఈ బాంబు అత్యంతప్రమాదకరమని తెలుస్తోంది. ఉక్రెయిన్ తనకున్న నాటో సహకారంతోనే ఈ బాంబు వినియోగించాలని ప్రయత్నిస్తోందని వాదించారు. క్రెమ్లిన్ ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉక్రెయిన్‌నుంచి డర్టీబాంబ్ ముప్పు ఉందని ఉక్రెయిన్ రష్యాపై పైచేయి సాధించేందుకు ఇలాంటి విద్రోహక, ఉగ్రవాదచర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రపంచదేశాలకు ఉక్రెయిన్ వైఖరిని మరింత వివరంగా తెలియజెప్పే లక్ష్యంతో మాస్కో ఉందని ఉక్రెయిన్ బాధ్యతారాహిత్య వైఖరిని బాహ్యప్రపంచం కూడా తెలుసుకోవాల్సి ఉందని పెస్కోవ్ తెలిపారు.

# ప్రధానిగా రిషి తొలి కేబినెట్ సమావేశం



**లండన్, అక్టోబరు 26:** ప్రధానిగా బాధ్యతలుస్వీకరించిన బ్రిటన్‌ప్రధాన మంత్రి రిషిసునక్ తన మొట్టమొదటికేబినెట్‌సమావేశం నిర్వహించారు. బాధ్యతలుస్వీకరించిన తొలిరోజు తన కేబినెట్ సభ్యులందరినీ కలుసుకున్న సునక్ విపక్ష నాయకుడు కైర్ స్టార్మర్‌నుంచి పార్లమెంటులో ప్రశ్నలను ఎదుర్కోనున్నారు. ప్రధానమంత్రి ప్రశ్నలు(పిఎంక్యూ) అనేది యుకె రాజకీయాల్లో వారంలోనే అతిపెద్ద ఈవెంట్‌గా నిలుస్తుంది. పార్లమెంటు హౌసాఫ్ కామన్స్ సమావేశంలోనే ఈ ప్రశ్నల పరంపర కొనసాగుతుంది.ఎంపిలు ఏ అంశానికి సంబంధించి ప్రశ్నలు సంధించినా రిషిసునక్ ప్రధాని హోదాలో సమాధాలనాలు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రతిపక్ష నేత ఈసందర్భంగా పిఎంక్యూలో ఆరు ప్రశ్నలుసంధిస్తారు. ఆర్థిక మంత్రిగా జెరేమీ హంట్‌నే కొనసాగించిన రిషిసునక్ తన కీలక కేబినెట్ నియామకాలన్నింటినీ ముందురోజే పూర్తిచేసారు.

అలాగే భారతీయ సంతతికే చెందిన స్యూయెల్లా బ్రేవర్‌మాన్‌ను మళ్లీ హోంమంత్రిగానే నియమించారు. విదేశాంగమంత్రిగా జేమ్స్ క్లెవర్లీని కూడా యధాతథంగా కొనసాగించారు. తన కేబినెట్‌లో విబిన్న వర్గాలకు చెందిన అందరినీ చేర్చుకోవడంద్వారా కన్సర్వేటివ్‌పార్టీని మరింత సమైక్యంగా ఉంచేందుకు కృషిచేస్తామని సునక్ హామీ ఇచ్చారు. అయితే బ్రేవర్‌మాన్ పునర్నియామకాన్ని విపక్ష లేబర్‌పార్టీ విమర్శించింది. అయితే సునక్ కేబినెట్‌సభ్యులు మాత్రం బ్రేవర్‌మాన్ నియామకాన్ని సమర్థించారు. అంతేకాకుండా లిజ్‌ట్రస్ తాను తప్పుచేసానని క్షమాపణలుకూడా కోరిన అంశాన్ని సునక్‌కేబినెట్ సభ్యులు గుర్తుచేసారు. బ్రేవర్‌మాన్ సరిహద్దులను పటిష్టంచేసి నేరాలను కట్టడిచేయడం శాంతిభద్రతలను పునరుద్ధరిస్తానని హామీ ఇచ్చిన అంశాన్ని గుర్తుచేసారు. ప్రధానిగా సునక్ ఎంపికయ్యే డీల్‌లోభాగంగానే బ్రేవర్‌మాన్‌కు తిరిగి పదవిని కట్టబెట్టారని లేబర్‌పార్టీ విమర్శించింది. 42 ఏళ్ల సునక్ భారతీయ సంతతికి చెందిన ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్‌గా రాజకీయాల్లోకి వచ్చారు. బ్రిటన్ 210ఏళ్ల చరిత్రలో అత్యంత పిన్నవయస్కుడైన ప్రధానిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. అంతేకాకుండా బ్రిటన్‌లో మొట్టమొదటి హిందూ ప్రధానమంత్రిగా పగ్గాలుచేపట్టారు.

# 27,28 తేదీల్లో రాష్ట్రాల హోంమంత్రుల సదస్సు
# వర్చువల్‌గా ప్రారంభించనున్న ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** పోలీస్ బలగాల ఆధునీకరణ, సైబర్‌క్రైమ్ మేనేజ్‌మెంట్ వంటి అంశాలపై పాల్గొనేందుకు ప్రధాని నరేంద్రమోడీ వచ్చే శుక్రవారం రాష్ట్రాల డిజిపిలు, హోంమంత్రుల చింతన్‌శివిర్‌లో ప్రసంగిస్తారు. 27,28 తేదీల్లో హర్యానాలోని సూరజ్‌కుండ్‌లో ఈసదస్సు జరుగుతుందని పిఎంఒ వెల్లడించింది రాష్ట్రాల హోం కార్యదర్శులు, సిఎపిఎఫ్, సిపిఒలు, డైరెక్టర్ జనరల్లు కూడా దీనికి హాజరవుతారని పిఎంఒ తెలిపింది. స్వాతంత్ర దినోత్సవ ప్రసంగంలో మోడీ ప్రకటించిన ఐదు ప్రతిజ్ఞల ప్రకారం అంతర్గత భద్రతకు సంబంధించిన అంశాలపై విధాన రూపకల్పనకు జాతీయ దృక్పథాన్ని అందించేందుకు ఈకసరత్తుచేస్తున్నట్లు పిఎంఒ ఒక ప్రకటన జారీ చేసింది. సహకార సమాఖ్య స్ఫూర్తితోకూడిన శివిర్ కేంద్రం మరియు రాష్ట్ర స్థాయిలలో వివిధ వాటాదారులమధ్య ప్రణాళిక సమన్వయంతో మరింత సమన్వయాన్ని తెస్తోంది. పోలీస్ బలగాల ఆధునీకరణ, సైబర్‌క్రైమ్ మేనేజ్‌మెంట్, క్రిమినల్ న్యాయవ్యవస్థలో ఐటి వినియోగం పెరుగుదల భూ సరి హద్దు నిర్వహణ, తీరప్రాంతభద్రత, మహిళల భద్రత ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా వంటి ఇతర అంశాలపై ఉన్నతాధి కారులంతా చర్చలు జరుపుతారు. 2047 నాటికి నవీనభారతావని సృష్టి ప్రధాన లక్ష్యంగా ఈ ఐదు ప్రతిజ్ఞలు అమలవుతాయని మోడీ తెలిపారు. దాస్య శృంఖలాలకు చెందిన అన్ని జాడలను చెరిపివేసి భారత దేశ వార సత్వంపై ప్రతిష్టను పెంపొందించి ఐక్యతను కాపాడుకోవడం ఒకరివిధులను మరొకరు పరస్పరం చర్చించి అవగాహన పెంచుకోవడమే లక్ష్యంగా రాష్ట్రాలహోంమంత్రుల సదస్సు జరుగుతుందని అంచనా.

# పీఠాధిపతి ఆత్మహత్య వెనుక మహిళ హనీట్రాప్

**బెంగళూరు, అక్టోబరు 26:** కర్ణాటకలో 45 ఏళ్ల లింగాయత్ పీఠాధిపతి గత సోమవారం జరిగిన ఆత్మహత్యవెనుక హనీట్రాప్ ఉందని పోలీసులు గుర్తించారు. ఒక మహిళ తన విడియోకాల్స్‌తో ఆయనను బ్లాక్‌మెయిల్‌చేసిందని చెప్పారు. ఒక మహిళతో పీఠాధిపతి ప్రైవేటు కదలికలను మరో మహిళ తన ఫోన్‌లో రికార్డుచేసిందనితెలిపారు. ఇదే అంశాన్ని సదరు పీఠాధిపతి తన సూసైడ్‌నోట్‌లో పేర్కొన్నారని వెల్లడించారు. ఒక గుర్తుతెలియని మహిళ ఈ దారుణానికి పాల్పడిందని సూసైడ్‌నోట్‌లో వెల్లడించారు. దీని వెనుక హనీట్రాప్ ఉందని పోలీసులు తెలిపారు. కర్ణాటకలోని రామనగర జిల్లాలోని కంచుగల్ బండే మఠంలో తన ప్రార్థనా గదిలో పీఠాధిపతి బసవలింగస్వామి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. తనను పీఠాధిపాతి స్థానంనుంచి తొలగించేందుకు కొందరు కుట్రలుచేస్తున్నారని స్యూసైడ్‌నోట్‌లో వెల్లడించారు. ఇదే విషయం కూడా పోలీసులు ధృవీకరించారు. నాలుగు అసభ్యకర విడియోలను విడుదలచేయడం ద్వారా ఒక మహిళతోపాటు మరికొందరు ఆయన్ను వేధించారని తెలిపారు. ఆ వ్యక్తులకు సంబంధించిన వివరాలు తమకు తెలుసునని తెలిపారు. ఆయన ఆత్మహత్యవెనుక మఠంలోని, మఠం వెలుపలి రాజకీయాలు కారణం అని పోలీసులు వెల్లడించారు. కొందరు పీఠాధిపతులకు రాజకీయ నాయకులతో బలమైన పరిచయాలున్నాయని, వీరు ఇతర పీఠాధి పతులను దెబ్బతీసేలా వ్యవహరిస్తుంటారన్నారు. అయితే ఈ స్వామి హత్యవెనుక రాజకీయ కారణాలు లేవన్నారు. ఈ ఆత్మహత్యను అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నట్లు తెలిపారు. 400 ఏళ్లక్రితం స్థాపించిన మఠంలో ఆత్మహత్యకు పాల్పడిన పీఠాధిపతి 20 ఏళ్ల వయసులోనే మఠాధిపతిగా బాధ్యతలను స్వీకరించారు. బాధ్యతలను స్వీకరించి వజ్రోత్సవాలు కూడా నిర్వహించుకున్నారు.



# కరెన్సీనోట్లపై దేవుళ్ల చిత్రాలతో ఆర్థిక వృద్ధి

## ప్రధానిమోడీకి ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ సూచన

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** ప్రధాని నరేంద్రమోడీకి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరుదైన విజ్ఞప్తి చేశారు. కొత్త కరెన్సీ నోట్లపై మహాత్ముడి చిత్రంతో పాటు లక్ష్మి, విఘ్నేశ్వరుడి దేవతా రూపాలను ఉంచాలని కోరారు. కొత్త కరెన్సీ నోట్లపై ఒకవైపు మహాత్మాగాంధీ చిత్రాన్ని, మరోవైపు దేవతా మూర్తులు లక్ష్మి గణేశుడి రూపాలను ఉంచవచ్చు. దేవతల చిత్రాలు ఉంచడం వల్ల దేశం అభివృద్ధిమార్గంలో పయనించేందుకు ఉపయోగపడుతుంది. మనం శ్రమించినా దైవం ఆశీస్సులు లేకపోతే మన ప్రయత్నాలు ఫలించవు. అందుకే నోట్లపై వారి రూపాలు చిత్రించాలని ప్రధాని మోడీని అభ్యర్థిస్తున్నాను. ఇండోనేషియాలో ముస్లిం జనాభా అధికంగా ఉన్నప్పటికీ ఆ దేశ నోట్లపై గణేశుడి చిత్రం ఉంటుంది. ఇండోనేషియానే చేయగలిగినప్పుడు మన వల్ల ఎందుకు కాదు? డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్షీణిస్తుండటంతో దేశం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కుంటోంది.

దేశ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించేందుకు మన ప్రయత్నాలతో పాటు దేవుడి ఆశీస్సులు కూడా అవసరం అని వ్యాఖ్యానించారు. దీనిపై త్వరలో ప్రధాని మోడీకి లేఖ రాస్తానని వెల్లడించారు. దేవుళ్ల గురించి ఆప్ నేతల మాటతీరు వేరేగా ఉండేది. వారు ఇంకా పార్టీలోనే కొనసాగుతున్నారు. ఎన్నికల వేళ ఇప్పుడు కొత్త యత్నాలు చేస్తున్నారు.

రామ మందిరాన్ని వ్యతిరేకించిన వారు, కశ్మీరీ పండిట్ల వలసలు అబద్ధమని వ్యాఖ్యానించినవారు ఇప్పుడు కొత్త ముసుగు ధరించారు. ప్రస్తుతం కేజ్రీవాల్ రాజకీయాలు యూ టర్న్‌తీసుకుంటున్నాయి అని బిజెపి నేతలు కేజ్రీవాల్‌సూచనను తీవ్రంగా విమర్శించారు.

# ప్రపంచదేశాల్లో 63.39 కోట్లకు పెరిగిన కేసులు
# 65.86 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, అక్టోబరు 26:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ విజృంభిస్తూనే ఉంది. బుధవారం నాటికి 63.39 కోట్లమందిక ఇకరోనాసోకి 65.86 లక్షలమందిచ నిపోయారు. మరో 36,204 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 61.29 కోట్లవరకూ ఉంటే మరో 1.44 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్‌దేశాల్లో మొత్తం 23.37 కోట్లకు కేసులుపెరిగి 19.38 లక్షలమంది చనిపోయారు. మరో 7781 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 22.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 56.73 లక్షలమంది వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.75 కోట్లమందికి కరోనాసోకి వారిలో 15.50 లక్షలమంది చనిపోయారు. మరో 7788 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.29 కోట్లకుపైగా నమోదుకాగా మరో 30.25 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు.ఆసియా దేశాల్లో మొత్తం 19.30 కోట్లమందిక ఇకరోనాసోకి వారిలో 14.86 లక్షలమంది చనిపోయారు. మరో 9485 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 14.86 కోట్లకుపైగా నమోదుకాగా మరో 47.59 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.43 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.32 లక్షలమంది చనిపోయారు. మరో 10,155 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.27 కోట్లకుపైగా నమోదుకాగా 3,14,031 మందిపరిస్థితి విషమించింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2,57,786 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకగా మరో 4,08,022 మందిపరిస్థితిసీరియస్‌గా ఉంది. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.25 కోట్లకుపైగా రోగులుంటే వారిలో 21,489 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

రికవరీలు 1.23 కోట్లకుపైగా నమోదుకాగామరో 2,16,756 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు.

# కుప్వారాలో మిలిటెంట్ హతం



**శ్రీనగర్, అక్టోబరు 26:** టెర్రిస్టుల ఏరివేత కార్యాచరణలోభాగంగా భద్రతా బలగాలు బుధవారం ఒక మిలిటెంట్‌ను మట్టుబెట్టారు. కుప్వారా జిల్లాలోని వాస్తవాధీన రేఖవద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న మిలిటెంట్‌ను లొంగిపోవాలని హెచ్చరికలుచేయగా కాల్పులకు తెగబడటంతో భద్రతా బలగాలు కూడా ఎదురుకాల్పులుజరిపాయి. సరిహద్దు రేఖవద్ద కర్ణాహ్ సెక్టార్‌లోని సుద్‌పోరా ప్రాంతంలో ఈ కాల్పులుజరిగాయి ఒక విదేశీ ఉగ్రవాది ఈ ఎదురుకాల్పుల్లోచనిపోయినట్లు తెలిపారు. ఏవిధంగా సరిహద్దుల్లోకి చొరబడింది ముందు స్థానికంగా ఆరాతీస్తున్నారు. అలాగే ఈ విదేశీ టెర్రిస్టు ఏప్రాంతంనుంచి భారత్‌లోకి చొరబడిందీ అన్న వివరాలను కూడా భద్రతా బలగాలు రాబడుతున్నాయి.

# నోబెల్ వేడుకలకు రష్యా, బెలారస్ రాయబారులకు నో

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** నోబెల్ ఫౌండేషన్ ఈ సారి వేడుకలకు ఉక్రెయిన్‌పై యుద్ధం కారణంగా రష్యా, బెలారస్ రాయబారులు స్టాక్‌హోంలో నిర్వహించే వేడుకలకు ఆంక్షలు విధించారు. స్వీడన్ డెమొక్రాట్లను మినహాయించాలన్న గత నిర్ణయంలో కూడా మార్పులేదని నోబెల్‌ఫౌండేషన్‌ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా నోబెల్ ఫౌండేషన్ అత్యుత్తమ పరిశోధనలు జరిపిన వారికి ఈ బహుమతులను ప్రధానంచేస్తుంది. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర కారణంగా నోబెల్ ఫౌండేషన్ ఈసారి రష్యా, బెలారస్ రాయబారులను ఆహ్వానించకూడదని నిర్ణయించింది. స్టాక్‌హోంలో జరిగే ఈ వేడుకలకు ఈ రెండుదేశాల రాయబారులకు ఆంక్షలు ఉన్నాయి. అలాగే స్వీడన్‌పార్లమెంటులో అన్ని పార్టీల నాయకులను ఆహ్వానించే సాంప్రదాయాన్ని కొనసాగిస్తామని, అయితే యాంటి ఇమిగ్రేషన్ స్వీడన్ డెమొక్రాట్లు మినహా అందరినీ ఆహ్వానించనున్నట్లు కమిటీ ప్రకటించింది. అలాగే అతివాద సిద్ధాంతాలున్న వాటికి దూరంగా ఉండాలనినిర్ణయించింది. గతసెప్టెంబరు 11వ తేదీజరిగిన ఎన్నికల్లో ఎన్నికయిన అతిపెద్ద పార్టీ ఈసారి అతివాద భావజాలం ఉన్న పార్టీని కూడా కూటమిలోకి ఆహ్వానించింది. ఈసారి ఆ పార్టీలు 20శాతానికిపైగా ఓట్లు సాధించాయి. నోబెల్ బహుమతులు అనేవి సైన్స్, సంస్కృతి, మానవత్వం, అంతర్జాతీయతత్వం ఆధారంగా ఎంపికచేయబడతాయని అందువల్ల యాంటి ఇమ్మిగ్రేషన్ డెమొక్రాట్ వంటి వారికి మినహాయింపు ఉండదని వెల్లడించారు నోబెల్ బహుమతులు ప్రతి ఏటా డిసెంబరు 10వ తేదీ ప్రధానంచేస్తారు. నోబెల్ వ్యవస్థాపకుడు ఆల్‌ఫ్రెడ్ నోబెల్ 1896నాటి వర్ధంతిని పురస్కరించుకుని ఆరోజేనే ఈ వేడుకలునిర్వహిస్తారు.

# ఎఐసిసి అధ్యక్షుడు ఖర్గేకు పూర్తిగా సహకరిస్తా సీనియర్ కాంగ్రెస్‌నేత శశిథరూర్

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** కాంగ్రెస్ పార్టీ కొత్త జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గేకు తన సంపూర్ణ సహకారం అందిస్తానని ప్రత్యర్థి సీనియర్ నాయకుడు శశిథరూర్ పేర్కొన్నారు. బుధవారం ఎఐసిసి కార్యాలయంలో పార్టీ అధ్యక్షబాధ్యతలు స్వీకరించిన వెనువెంటనే ఆయన వివిధ సీనియర్లతో కలిసి చర్చలుజరిపారు. ఈ సందర్భంగా ఖర్గేకు పూర్తి సహకారం అందిస్తామని మాజీ అధ్యక్షురాలుసోనియా సమక్షంలోనే థరూర్ స్పష్టంచేసారు. కాంగ్రెస్‌పార్టీని మరింతముందుకు తీసుకెళ్లే క్రమంలో ఖర్గేకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని ఆయన ట్విట్టర్‌లోపోస్టుచేసారు. ఖర్గే,సోనియాలతో కలిసి కూర్చుని ఉన్న ఫోటోను ఆయన పోస్టుచేసారు. అంతకుముందు బాధ్యతల స్వీకరణపై ఆయన మల్లిఖార్జున్ ఖర్గేకు అభినందనలు తెలిపారు. 80ఏళ్ల ఖర్గే ఎన్నికల్లో 66 ఏళ్ల థరూర్‌పై విజయం సాధించారు. అధ్యక్ష ఎన్నికల్లో 84శాతం ఓట్లను ఆయన సాధించారు. ఖర్గేకు 7897 ఓట్లు రాగా థరూర్‌కు కేవలం 1072 ఓట్లు మాత్రమే వచ్చాయి.

# నా జీవితంలో ముఖ్యమైన రోజు ఇది: మల్లికార్జున ఖర్గే



**న్యూఢిల్లీ, అక్టోబరు26:** కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన ఈ రోజు తనకు ఎంతో ముఖ్యమైనదని మల్లిఖార్జున ఖర్గే వెల్లడించారు. ఢిల్లీలోని ఎఐసిసి ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మల్లిఖార్జునఖర్గే పార్టీ 98వ అధ్యక్షుడిగా ప్రమాణ స్వీకా రం చేశారు. అనంతరం కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి ఖర్గే మాట్లా డారు. తనమీద విశ్వాసం ఉంచి పార్టీ అధ్యక్షుడిగా గెలిపించినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యకర్తలతో పాటు సోనియాగాంధీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని పేర్కొన్నారు. ఒక కార్మికుడి కొడుకు, పార్టీ సాధారణ కార్యకర్త ఈ రోజు ఇలా అధ్యక్ష బాధ్యతలు చేపట్టడం కలలో కూడా ఊహించలేమని ఖర్గే భావోద్వేగానికి లోనయ్యారు. తన అనుభవంతో కాంగ్రెస్ పార్టీని ఉన్నత స్థాయిలో నిలబెట్టేందుకు అహర్నిశలు కృషి చేస్తానని చెప్పారు. కాంగ్రెస్‌ను కాపాడుకోవడం, పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడం మనందరి ముందున్న లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడం గర్వించదగ్గ విషయమని ఖర్గే పేర్కొన్నారు. సిద్ధాంతాలకు అనుగుణంగా పార్టీని ముందుకు తీసుకెళ్లడమే తన లక్ష్యమన్నారు. దేశ ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని తెలిపారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్‌తో లక్షలాది మంది కలిసి నడుస్తున్నారని తెలిపారు.

రాహుల్ భారత్ జోడో యాత్ర లక్ష్యాన్ని వృధా కానివ్వబోమని ఖర్గే ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ మాట్లాడారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవి చాలా పెద్ద బాధ్యతని పేర్కొన్నారు. ఇంతకాలం తాను చిత్తశుద్ధితో తన విధులను నిర్వర్తించానని, ఇప్పుడు ఖర్గే కూడా అదేవిధంగా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.




# కారుంబాబుపేలుడు కేసు ఎన్‌ఐఎకు అప్పగింత

## సిఎం స్టాలిన్ ప్రభుత్వం నిర్ణయం

**చెన్నైఅక్టోబరు 26:** కోయంబత్తూరులో జరిగిన కారు బాంబు పేలుడు కేసును జాతీయ దర్యాప్తుసంస్థ (ఎన్ఐఎ)కు అప్పగించాలని తమిళనాడు ప్రభుత్వం నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ అధ్యక్షతన ఉన్న ఉన్నతస్థాయి కమిటీ ఇలాంటికేసుల్లో అంతర్‌రాష్ట్ర దర్యాప్తులు, అంతర్జాతీయ లింకులు కూడా ఉండటంతో ఈకేసును ఎన్‌ఐఎకు అప్పగించాలని సమావేశంలోనిర్ణయించారు. అంతేకాకుండా ఇలాంటిసంఘటనలు పునరావృతం కాకుండా మరింత కఠినమైన భద్రతా ఏర్పాట్లుచేయాలని సిఎం స్టాలిన్ ఆదేశించారు. కరుంబుకడై, సుందరాపురం, కవుందంపలయంప్రాంతాల్లో కొత్త పోలీస్ స్టేషన్లను కూడా ఏర్పాటుచేసి భద్రతను మరింత కట్టుదిట్టంచేయాలనినిర్ణయించారు. జనరద్దీ ఉన్న ప్రాంతాల్లో మరిన్ని సిసి కెమేరాలు ఏర్పాటుచేసేందుకు నిర్ణయించారు. కోయంబత్తూరులో మరింతగా దృష్టిపెట్టాలని ఇంటెలిజెన్స్ విభాగాన్ని మరింత పటిష్టంచేయాలని ఆదేశాలు జారీచేసారు. రాష్ట్రంలోని శాంతిభద్రతలపరిస్థితిపైనా సమావేశంలో చర్చించారు. ఈనెల 23 వతేదీ కోయంబత్తూరులోని ఉక్కడంలో జరిగి ఈ పేలుడు సంఘటనపై స్థానిక పోలీస్ దర్యాప్తును కూడా సమీక్షించారు. ప్రధాన కార్యదర్శి వి.ఇరై అంబు, హోం కార్యదర్శి కె.ఫణీందర్‌రెడ్డి, డైరెక్టర్‌ఘునరల్ సి.సైలేంద్రబాబు, అదనపు డిజిపి ఇంటిలిజెన్స్ ఎస్ దేవిడ్సన్ దేవాసీర్వాదం, ఇతర సీనియర్ అధికారులు ఈసమావేశంలో పాల్గొన్నారు.

# అంతర్‌రాష్ట్ర ద్విచక్ర వాహనాల దొంగల ముఠా అరెస్టు

## రూ.50 లక్షలు విలువైన 40 ద్విచక్రవాహనాలు స్వాధీనం - ఏడుగురు నిందితులు అరెస్టు - నగర డిఎస్పీ సుధాకర్‌రెడ్డి



ద్విచక్రవాహనాల దొంగల ముఠా అరెస్టు చూపుతున్న చిత్తూరు వెస్ట్ సర్కిల్ పోలీసులు

**చిత్తూరు, అక్టోబర్ 27 ప్రభాతవార్త:** చిత్తూరు పరిసరాల్లో ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడే ఓ అంతర్‌రాష్ట్ర దొంగల ముఠాను బుధవారం పోలీసులు పట్టుకొన్నారు. ఈ ముఠా సభ్యుల నుండి పోలీసులు 50 లక్షల రూపాయల విలువైన 40 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకొని ఏడు మంది నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. చిత్తూరు నగర డిఎస్పీ సుధాకర్‌రెడ్డి బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఈ అంతర్‌రాష్ట్ర ద్విచక్రవాహనాల దొంగల ముఠా పాల్పడిన నేరాలను వెల్లడించారు. చిత్తూరు వెస్ట్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో గుడిపాల ఎస్‌ఐ కె.రాజశేఖర్, ఐడి పార్టీ సిబ్బంది గుడిపాల మండల పరిధిలోని బెంగళూరు-చెన్నై జాతీయ రహదారిలో ఎంసిఆర్ క్రాస్ వద్ద ఉదయం 6 గంటలకు వాహనాల తనిఖీ చేస్తుండగా చిత్తూరు

వైపు నుండి మూడు ద్విచక్రవాహనాల్లో ఏడు మంది వ్యక్తులు తనిఖీలు చేస్తున్న పోలీసులను చూసి తమ మోటర్ సైకిళ్ళను ఆపకుండా వెళ్ళిపోవడానికి ప్రయత్నించగా గుడిపాల ఎస్‌ఐ కె.రాజశేఖర్, సిబ్బంది వెంబడించి వారిని పట్టుకొన్నారు. ఈ మేరకు పట్టుబడిన వ్యక్తులను విచారిస్తే వీరు ద్విచక్రవాహనాల దొంగతనాలు చేసే ముఠా సభ్యులుగా వెలుగు చూసింది.

ఈ మేరకు వారి వద్ద లభ్యమైన మూడు ద్విచక్రవాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకొని వారు ఇచ్చిన వాగ్మూలం మేరకు వివిధ ప్రాంతాల్లో దొంగలించి వుంచిన 40 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొన్నారు. పోలీసులకు పట్టుబడిన వారిలో తమిళనాడు రాష్ట్రం వేలూరు కాట్పాడి తాలుకా కాళియమ్మన్‌వీధికి చెందిన డి.సతీష్(27), వళ్ళత్తూరుకు చెందిన రాజీవ్‌గాంధీ(36), గుడియాత్తం కాట్పాడి రోడ్డుకు చెందిన డి.గోకులకన్నన్(22), కాట్పాడి కంగైనెల్లూరుకు చెందిన పి.యువరాజ్(23), రాణిపేట జిల్లా వాలజా తాలుకా, సత్యనగర్‌కు చెందిన వి.హరి(20), బి.అకాష్(20), బాల(20)లను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ద్విచక్రవాహనాల దొంగల ముఠాను పట్టుకోవడంలో ప్రతిభ కనబరచిన గుడిపాల ఎస్‌ఐ రాజశేఖర్, ఐడి పార్టీ సిబ్బందిని చిత్తూరు డిఎస్పీ సుధాకర్‌రెడ్డి అభినందించారు.

# కార్తీక మాసం పూజలకు శ్రీకాళహస్తీశ్వరాలయం ముస్తాబు

## - సోమవారాల్లో ప్రత్యేక ఏర్పాట్లు



విద్యుత్‌వెలుగుల్లో బిక్షాల గోపురం దృశ్యం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 26 ప్రభాతవార్త:** పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన శ్రీకాహస్తీశ్వరాలయాన్ని కార్తీక మాసానికి ముస్తాబు చేసామని ఇఒ వికె సాగర్‌బాబు వివరించారు.ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి ఆలయంలో కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా కోట మండపం వద్ద ఆకాశ దీపాన్ని వెలిగించి శ్రీకారం చుట్టారు.కార్తీక మాసం "సోమవారాల్లో" అత్యధిక రద్దీ ఉంటుంది. సాధారణంగానే రద్దీ ఉంటుంది. ఇక కార్తీక మాసం కాబట్టి ప్రత్యేక ఏర్పాట్లు చేసామన్నారు. వచ్చిన మహిళా భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఇఒ వివరించారు.ఈ సందర్భంగా కార్తీక మాసం విశేష రోజుల గురించి తెలిపారు.కార్తీక మాసం ఈ నెల 26నుంచి వచ్చే నెల 23 వరకు ఉంటుందని తెలిపారు.ఈ నెల 31న మొదటి కార్తీక సోమవారం నిర్వహిస్తామని ఆ రోజు స్వామి అమ్మవార్లను అంబారి ఉత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రాకారం లోపలచిన్న నంది ఉత్సవం నిర్వహిస్తామన్నారు.ఈ మేరకు ఆలయ అర్చకులు,పారోహితులు, వేదపండితులతో చర్చించిన మీదట ఖరారు చేసామన్నారు.ప్రతి రోజూ ఆలయంలోని కోట మండపం వద్ద బంగారు ఆకాశ నంది ఎదురుగా ఆకాశ దీపాన్ని వెలిగించబడుతుందన్నారు.ఈ నెల 29న నాగుల చవితి నిర్వహించబడుతుందన్నారు.ఈనెల 30న స్కందషష్టి,31న మొదటి కార్తిక సోమవారం వస్తుందన్నారు.నవంబర్ 1న కోటి సోమవారాల వ్రతాలు ప్రారంభం అవుతాయని ఈ మేరకు నిర్ణయించినట్లు వివరించారు.ఈ నెల 7న 2వ కార్తిక సోమవారం అంబారి ఉత్సవం, చిన్ననంది సేవలను నిర్వహిస్తామన్నారు. 13న లక్ష బిల్వార్చన, లక్ష కుంకుమార్చన పది రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. 14న కార్తీకసోమవారం 3వ వారం నిర్వహించబడుతుందన్నారు. 8న ప్రధాన ఉత్సవాలు: శ్రీకాళహస్తీశ్వరాలయంలో కార్తీక మాసం నిర్వహించే ప్రధాన ఉత్సవాలు ఉన్నాయన్నారు. నవంబర్ మాసం 8న పలు కార్యక్రమాలు నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నామన్నారు.8న కార్తీక పౌర్ణమి వచ్చిందన్నారు.అదే రోజు సాయంత్రంచంద్రగ్రహణం వస్తుందన్నారు. మంగళవారం సాయంత్రం 5.45 గంటల నుంచి సాయంత్రం 6.19 గంటల వరకు ఉంటుందన్నారు. మోక్ష కాలంలో శ్రీజ్ఞాన ప్రసూనాంబసేమత శ్రీకాళహస్తీశ్వరునికి శాంతి అభిషేకం నిర్వహిస్తామన్నారు. తరువాత అభిషేకం,నైవేద్యం, దీపారాధన, శైవాగం ఆచారం ప్రకారం నిర్వహించ బడుతుందన్నారు.ఆర్థిక సేవలు, రాహుకేతుదోష నివారణ పూజలు యథావిధిగా నిర్వహించ బడుతుందన్నారు. సాయంత్రం 4వ కాలంలో అభిషేకాలు మాత్రమే నిర్వహిస్తామన్నారు. నవంబర్ 9న బుధవారం కృత్తికా నక్షత్రం రోజున సద్యోముక్తి చిన్న నందిసేవ నిర్వహిస్తామన్నారు.నవంబర్ 23న 108కలశాలతో కలశాభిషేకం నిర్వహిస్తామన్నారు. కుంభం, తిరుప్పావడ బిల్వములు,కుంకుమ నదిలో నిమజ్జనం చేస్తామన్నారు.

# 3వ సౌత్ ఇండియా అడ్వకేట్స్ క్రికెట్ టోర్నమెంట్

**విజయవాడ, అక్టోబరు 26, ప్రభాతువార్త" :** విజయవాడలోని మూలపాడు క్రికెట్ స్టేడియంలో 28 నుండి 30వరకు 3వ సౌత్ ఇండియా అడ్వకేట్స్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఏపి అడ్వకేట్ క్రికెట్ అసోసియేషన్ పి.సురేష్‌కుమార్ వెల్లడించారు. బుదవారం ఏపి అడ్వకేట్స్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ టోర్నమెంట్‌లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు పాల్గొంటున్నాయని తెలిపారు. జస్టిస్ ఎవి శేషసాయి, న్యాయమూర్తులు జస్టిస్ శ్రీనివాస్‌రెడ్డి, జస్టిస్ రావు రఘునందన్ రావు, జస్టిస్ డివిస్ సోమయాజులు, ఇతర ప్రముఖులు ఏపి హైకోర్టు అడ్వకేట్ జనరల్ శ్రీరామ్, కృష్ణామిల్క్ యూనియన్ చైర్మన్ చలసాని ఆంజనేయులు, ఏపి బార్ కౌన్సిల్ చైర్మన్ గంటా రామారావు, ఏపి బార్ కౌన్సిల్ మాజీ చైర్మన్ రాజేంద్రరెడ్డి, సంతానకృష్ణన్ ఇండియన్ అడ్వకేట్స్ క్రికెట్ అసోసియేషన్ ఈ వేడుకకు రానున్నారని, 30న ముగింపు సభకు ముఖ్య అతిధిగా జస్టిస్ కె.సురేష్‌రెడ్డి, గౌరవ అతిధిగా జస్టిస్ డి.రమేష్, జస్టిస్ కె.శ్రీనివాసరెడ్డి, జస్టిస్ రవి చమలపాటి, చలసాని ఆంజనేయులు, ఏపి అడ్వకేట్ క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షుడు పి.సురేష్ కుమార్ పాల్గొంటారని తెలిపారు.

# శివయ్య సన్నిధిలో కార్తీక మాసం దీపాల శోభ



**శ్రీకాళహస్తి, అక్టోబర్ 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి కార్తిక మాసంలో వచ్చే భక్తుల్లో దీపాలు వెలిగిస్తే మంచిదనే అభిప్రాయం ఉందని ఇందుకు అనుకూలంగా ఏర్పాట్లుచేపట్టినట్లు ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు బుధవారం తెలిపారు.ఈ మేరకు దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఆలయం లోపల పర్యావరణ పరిరక్షణలో భాగంగా దీపాలు వెలిగించటాన్ని నిషేధించామన్నారు.అయితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లును చేపట్టామన్నారు.గతంలో ఉన్న సంప్రదాయాన్ని కొనసాగిస్తామన్నారు. బుధవారం ఆలయానికి భారీ ఎత్తున భక్తులు తరలి వచ్చారన్నారు. దీపాలు వెలిగించుకొనుటకు ఆలయానికి పడమర వైపు ఉన్న నాగాల పుట్టల వద్ద దీపాలు వెలిగించుటకు అలాగే బిక్షాల గాలిగోపురం లోపల రంగుల గోపురం ముందు దీపాల వెలిగింపుకు ప్రత్యేక ఏర్పాటు చేశామన్నారు.వర్షానికి కూడా రక్షణ కల్పించామన్నారు.గతానుభవాలతో ఏర్పాట్లును ఇంజనీరిగ్ విభాగం చేపట్టారని సాగర్‌బాబు వివరించారు. 29న నాగుల చవితి: కాగా ఆలయంలో కార్తీక మాసంలో కార్యక్రమాల్ని వివరిస్తూ ఈ నెల 29న నాగుల చవితి నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీపావళి తరువాత ఐదవ రోజు వచ్చే నాగుల చవితి ఎంతో ముఖ్యమన్నారు. అందుకే నాగుల పుట్ట వద్ద ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుచేశామన్నారు.

# రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు విద్యార్థులు సుశిక్షితులు కావాలి

## - మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

**జగ్గయ్యపేట, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆధ్వర్యంలో జరుగనున్న రాష్ట్రస్థాయి ఆటల పోటీల్లో పాల్గొనే అర్హత సాధించేందుకు విద్యార్థులు సుశిక్షితులు కావాలని, నైపుణ్యాలను పెంపొందించుకుని పతకాలు సాధించి జగ్గయ్యపేటకు ఖ్యాతి సమపార్జించాలని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర ఉత్సాహ పూర్వకంగా యువతకు పిలుపునిచ్చారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట జెడ్‌పి బాలుర హైస్కూలు క్రీడా మైదానంలో బుధవారం నియోజకవర్గ స్థాయి క్రీడోత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా కారణంగా గత రెండు సంవత్సరాలుగా విద్యార్థులు ఆటపాటలకు దూరమయ్యారన్నారు. ఇప్పుడు నిర్వహిస్తున్న కబడ్డీ, ఖోఖో, బాల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, త్రో బాల్, లాంగ్ జంప్, హై జంప్, షటిల్ తదితర క్రీడల్లో తమ ప్రతిభను ప్రదర్శించి జిల్లా, రాష్ట్రస్థాయి పోటీలకు పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను విద్యార్థులను ఎంతగానో ప్రోత్సహిస్తున్నారని, రాష్ట్ర-జాతీయ-అంతర్జాతీయ స్థాయిలో జరిగే పోటీలకు కూడా జగ్గయ్యపేట నుండి క్రీడాకారులు తమ ప్రతిభతో ముందుకు రావాలని కోరుతున్నారన్నారు. కాగా కార్యక్రమంలో వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, పార్టీ నాయకులు ఆకుల శ్రీకాంత్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, హైస్కూలు హెచ్‌ఎం ఏ మాధవీలత, ఫిజికల్ డైరెక్టర్ గంటా వెంకటేశ్వర్లు, మండల క్రీడల కన్వీనర్ శ్రీనివాసరావు, విశ్రాంత ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, కోటేశ్వరరావు తదితర పిఇటిలు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట పట్టణ వాసులకోసం గతంలో అసంపూర్తిగా, అసమగ్రంగా నిర్మాణమైవున్న ఈత కొలనును రూ.30 లక్షలతో పరిపుష్టంచేసి ఈనెల 31వ తేదీన ప్రారంభించేందుకు సిద్ధంచేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. బుధవారం ఈత కొలను ముగింపు పనులను ఆయన పరిశీలించారు. రోడ్లు భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా, రాష్ట్ర శాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డిలతో ఈప్రాజెక్టును ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను ప్రారంభింపజేయనున్నట్లు వెల్లడించారు. ఈత కొలను చుట్టూ ప్రహరీ గోడ, యంత్రాలు, స్విమ్మింగ్ ఫూల్‌లో నీటిని తొలగించేందుకు మినీ మోటార్, ఎలక్ట్రికల్ త్రీఫేస్ కరెంటు ప్రత్యేక ట్రాన్స్‌ఫారం, ప్రత్యేక పైపులైన్లు, కావల్సినంత నీటిని ఏర్పాటుచేయటం వంటి పనులను పూర్తిచేసి ప్రారంభానికి



జగ్గయ్యపేట జెడ్‌పి బాలుర హైస్కూలు క్రీడా మైదానంలో క్రీడోత్సవాలను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కౌన్సిలర్లు, వైఎస్ఆర్‌సిపి నాయకులు.

సిద్ధం చేస్తున్నామన్నారు.

కాగా ఈకార్యక్రమంలో చైర్మన్‌తోపాటు వైస్‌చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కౌన్సిలర్ కొలగాని రాము, పార్టీ నాయకులు ఆకుల శ్రీకాంత్, పంచాయితీరాజ్ ప్రత్యేక ఇంజనీరింగ్ విభాగం అధికారి ఎం రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలోని ఒకటి, ఐదు వార్డుల సరిహద్దులోగల ద్వారకా అపార్ట్‌మెంట్ ముందున్న గ్రావెల్ రోడ్డును అభివృద్ధిపర్చాలని నివాశిత ప్రాంతవాసులు కోరటంతో సమస్యను బుధవారం పరిశీలించిన చైర్మన్ వెంటనే మట్టి రోడ్డుకు ఇరువైపులాగల ముండ్ల కంపలను తొలగించటంతోపాటు రోడ్డును అభివృద్ధిపర్చాలని ఇంజనీరింగ్ విభాగాధికారులకు సూచనలిచ్చారు.

# విద్యార్థులకు ఆయుధాల గురించి వివరించిన నగర పోలీసులు

## పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఓపెన్‌హౌస్ కార్యక్రమం




**విజయవాడ క్రైం,అక్టోబరు 26,ప్రభాతవార్త** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ పరిధిలోని పోలీస్ స్టేషన్‌లలో ఓపెన్‌హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిపి క్రాంతి రాణా టాటా ఆదేశాల మేరకు పోలీసు అమర వీరుల సంస్మరణ దినోత్సవాలలో భాగంగా ఈ నెల 21 నుండి 10 రోజుల పాటు ఓపెన్‌హౌస్ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. దీనిలో భాగంగా ఎన్టీఆర్ పోలీస్ కమీషనరేట వ్యాప్తంగా ఉన్న పోలీసు స్టేషన్‌లలో పోలీసు కార్యాలయం వద్ద ఓపెన్‌హౌస్ కార్యక్రమం స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్‌ఓలు,పోలీసు అధికారులు, విద్యార్థిని, విద్యార్థులకు పోలీసులు వినియోగించే ఆయుధాలు,వైర్‌లెస్ సెట్,యల్‌హ హెచ్‌ఎంఎస్, కెమేరాలు,డయల్ 112,14400,14500, 1930, దిశ యాప్ తదితరాల గురించి వివరించారు. కళాశాల యాజమాన్యాలు,స్కూలు యాజమాన్యాలు, తప్పని సరిగా విద్యార్థిని, విద్యార్థులు ఓపెన్‌హౌస్ కార్యక్రమానికి హాజరయ్యే విధంగా చూడాలని ఈ సందర్భంగా సిపి క్రాంతి రాణా టాటా కోరారు.



తారులేచి గోతులు రాళ్లతో జడ్పీ రహదారి, సైడ్ రెయిలింగ్స్ లేక ప్రమాదకరంగా పాలవాగు వంతెన

# ఎంపి కేశినేని గారు! మీరైనా మా తండా రహదారిని అభివృద్ధి చేయండి

**ఎ కొండూరు, అక్టోబరు 26, ప్రభాతువార్త" :** ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కేశాతండా గిరిజన ఎస్టీ మహిళ నూతన పంచాయతీ గ్రామం నుండి జాతీయ రహదారి-30 వరకు సుమారు 2.5 కి.మీ జిల్లా పరిషత్ రహదారికి సుమారు 10 సంవత్సరాల క్రితం ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద నిర్మించిన తారురోడ్డు తారులేచి, రాళ్లు బైటపడి, గోతుల మయంగా మారడంతో సుమారు 5 సంవత్సరాల నుండి రోడ్డు సౌకర్యం సరిగా లేక కేశా, గ్యామా తండాల గిరిజనులు (లంబాడాలు) తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రహదారిని సౌకర్యం సక్రమంగా లేని వైనం గురించి తిరువూరు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొనివెళ్లి 5 సంవత్సరాలు దాటినా ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని గిరిజనులు ఆవేదన చెందుతున్నారు. ఈ 2.5 కి.మీ రహదారిపై రాత్రిపూట ప్రయాణం నరకయాతన అనుభవిస్తున్నామని, దీనివల్ల గర్భిణీలు, వికలాంగులు వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రాత్రి సమయాల్లో గోతుల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని (లంబాడాలు) ఆరోపించారు. ఈ రహదారిపై పాలవాగుపై ఉన్న వంతెనకు సైడ్ రెయిలింగ్స్ లేక ప్రమాదకరంగా వుంది. సైడ్ రెయిలింగ్స్ ఏర్పాటు చేయాలి.

-- ఎంపిగారు.. మీరైనా పట్టించుకోండి..

విజయవాడ పార్లమెంట్ పరిధిలోని తిరువూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎ కొండూరు మండలం కేశాతండా గ్రామానికి వెళ్లే జడ్పీ రహదారి (ఎన్‌హెచ్-30) నుండి సుమారు 2.5 కి.మీ గత 5 సంవత్సరాలుగా తారులేచి గుంటలతో అధ్వాన్నంగా మారడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రహదారి అభివృద్ధిపై స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని, అందువల్ల తమరైన ఎంపినిధుల నుండి ఈ రహదారిని అభివృద్ధి పర్చి తమ కష్టాలను గట్టెంక్కించాలని కేశా తండా, గ్యామా తండాల గిరిజనులు (లంబాడాలు) విజ్ఞప్తి చేశారు.

# దుర్గమ్మ దర్శనానికి బారులు తీరిన భక్తజనం

## - దుర్గమ్మకు స్నపనాభిషేకం, పూజలు నిర్వహించిన అనంతరం దర్శనానికి అనుమతి

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 26, ప్రభాతువార్త" :** దుర్గమ్మ ఆలయంలో బుధవారం పాక్షిక సూర్యగ్రహణం కారణంగా నిలిపివేసిన దర్శనాన్ని బుధవారం పునరుద్ధరించారు. దుర్గమ్మ ఆలయంలో స్నపనాభిషేకం, గ్రహణానంతర పూజలను ఆగమశాస్త్ర నియమానుసారం అర్చక స్వాములు నిర్వహించారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు దర్శనానికి భక్తులను అనుమతించడంతో భక్తులు పెద్దఎత్తున దుర్గమ్మ దర్శనానికి తరలివచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా త్వరితంగా దర్శనమయ్యేలా ఇఒ డి భ్రమరాంబ చర్యలు తీసుకున్నారు.

- ప్రారంభమైన కార్తీకమాస పూజలు:

దుర్గమ్మ ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా ప్రదోషకాల పూజలను నిర్వహించారు. ఆకాశదీపం ఏర్పాటు కార్యక్రమంలో ఇఒ డి భ్రమరాంబ స్వయంగా పాల్గొన్నారు. కార్తీకమాసం సందర్భంగా సాయం సంధ్యా కాలం నిర్వహించిన సంధ్యాకాంతి దీపాల వెలుగుల్లో దేదీప్యమానంగా స్వామి అమ్మవార్లు భక్తుల సేవలందుకున్నారు.

- కార్తీకమాసం ప్రత్యేక పూజలు:

కార్తీక మాసం సందర్భంగా ఆలయంలో సాయంకాలం సహస్రదీపాలంకరణ, తదితర పూజలను మాసాంతం వరకు నిర్వహిస్తామని ఇఒ పేర్కొన్నారు.

- దుర్గమ్మ సేవలో తిరువన్నామ్మలై స్వామిజి:

దుర్గమ్మను బుధవారం తమిళనాడు లోని పురాతీన శ్రీమత్ పరసమయం కొలరినాథర్ మఠంయొక్క 39వ తరం మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శివరాజా జ్ఞానాచార్య గురు స్వామిగల్‌వారు దర్శించుకున్నారు. వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అనంతరం దుర్గమ్మ దర్శనానికి ఏర్పాట్లు చేసిన ఇఒ అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, శ్రీ అమ్మవారి చిత్రపటం అందజేశారు.



సహస్రదీపాలంకరణ సేవలు నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

- గాజుల అలంకరణ

ఈనెల 27న జరిగే గాజుల అలంకరణకు సంబంధించిన ఏర్పాట్లను ఇఒ డి భ్రమరాంబ పర్యవేక్షించి తగు సూచనలు చేశారు.

- నిత్యాన్నదానానికి విరాళం:

దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి రు.1లక్ష విరాళాన్ని విశాఖపట్నానికి చెందిన డబ్బిరు నారాయణ, సావిత్రమ్మల పేరిట డా డి గణపతి పట్నాయక్ అందజేశారు. వారికి శ్రీ అమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



ఇఓ కు విరాళమందిస్తున్న దాతలు

సహస్ర దీపాలంకరణ సేవలో శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు.

తిరువన్నామ్మలైకు చెందిన శ్రీశ్రీశ్రీ నందాల్‌మఠం మరియు అఖిల భారత తిరునెల్లాయ్ చలివాది

# రూ.29,011 కోట్లతో రైలు మార్గాల నిర్మాణానికి సర్వే

## మిషన్ 3వేల మిలియన్ టన్నుల సరుకు రవాణే లక్ష్యం ప్రణాళిక సిద్ధం చేసిన రైల్వే శాఖ

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 26 ప్రభాతవార్త:** .రైల్వే బోర్డు సరుకు రవాణా లక్ష్యాలను సాధించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ 3వేల టన్నుల సరుకు రవాణా లక్ష్య సాధనలో భాగంగా, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో రూ.29.011 కోట్ల రూపాయలతో మూడవ రైల్వే లైన్, బైపాస్ రైల్వే లైన్‌ల తోపాటు తాజా ప్రతిపాదనలను ఆమోదిస్తూ, రైల్ ఓవర్ రైల్ తదితర పను లను చేపట్టేందుకు వీలుగా తుది స్థితి సర్వే పనులను చేపట్టాలని రైల్వే శాఖ ఆదేశాలు జారీ చేసింది.

**మూడవ రైల్వే లైన్ :**రైల్వేజోన్ పరిధిలోని సికింద్రాబాద్ డివిజన్‌లో సికిం ద్రాబాద్-ఖాజీపేట సెక్షన్ 85.48 కిలోమీటర్ల మూడవ రైల్వే లైన్ సర్వే పను లకై రూ.01, 70, 96,000లు సికింద్రాబాద్-వాడి సెక్షన్‌లో 183 కి.మీల సర్వేకై రూ.03.66 కోట్లు, విజయవాడ డివిజన్‌లో, విజయవాడ-దువ్వాడల మధ్య 335 కి.మీ.ల సర్వేకు గాను రూ.06.70 కోట్లు, గుంతకల్లురైల్వే డివిజన్ పరిధిలో రేణిగుట-గూడూరు సెక్షన్‌లో 83 కిలోమీటర్ల సర్వే పనులకై రూ.01.66కోట్లు కీలకమైన చెన్నై-ముంబై ప్రధాన రైలు మార్గంలోని ఓబుళవారిపల్లె-గుంతకల్లు మధ్య 254 కిలోమీటర్ల ట్రిప్లింగ్ రైలు మార్గం పనులకై రూ.05.8 కోట్లు వెరసి మూడు డివిజన్‌ల పరిధిలో 940.48 కిలోమీటర్ల మూడవ రైలు మార్గం పనులను చేపట్టేందుకు సంబంధించిన సర్వేనులకై రూ.18,80,96,000లను రైల్వే బోర్డు మంజూరు చేసింది. **రైల్వే బైపాస్ లైన్లు :**సికింద్రాబాద్ డివిజన్ పరిధిలోని వికారాబాద్‌లోనిర్మించ తలపెట్టిన 2.6 కిలోమీటర్ల బైపాస్ రైల్వే లైన్‌సర్వే పనులకై రూ.05.20 లక్షలు, విష్ణుపురం-1.37 కిలోమీటర్లకై రూ.02.74 లక్షలు, విజయవాడ (గూడూరు రైలు మార్గంనుంచి గుడిబండ రైలు మార్గానికి అనుసంధానం)-49 కి.మీలకు రూ.98 లక్షలు, నాందేడ్ డివిజన్ పరిధిలోని పర్లివైద్యనాథ్‌లో 1.67 కిలోమీటర్లకు గాను రూ.03.34 లక్షలు, లాతూరు రోడ్డులో 4.56 కి.మీల బైపాస్ రైలు మార్గానికి రూ.09.12 లక్షల చొప్పున మొత్తం 59.2కి లోమీటర్ల బైపాస్ రైలు మార్గాలు నిర్మాణాల సర్వేలకు రూ.01,18,40,000లను రైల్వే శాఖ మంజూరు చేసింది. **తాజా ప్రతిపాదనలు :** గుంతకల్లు రైల్వే డివిజన్ పరిదిలోని, పుడి-ఏర్పేడుల మధ్య 23 కిలోమీటర్ల తాజాగాబైపాస్ రైల్వే లైన్ సర్వే పనులకై రూ.46 లక్షలు, ఎర్రగుంట్లలో 5.5 కిలోమీటర్ల బైపాస్‌రైల్వే లైన్‌సర్వే పనులకై రూ.11లక్షలు, సికింద్రాబాద్ డివిజన్‌లోని, పిండియల్-హసన్ పర్తిల మధ్య 35 కిలోమీటర్ల బైపాస్ రైల్వే, లైన్ సర్వేకై రూ.70 లక్షలు, వెరసి మొత్తం 63.5 కి.మీలు గలమూడు బైపాస్ రైల్వే సర్వే పనులకై రూ.01.27 లక్షల రూపాయలను రైల్వే శాఖ మంజూరు చేసింది.

# నరసరావుపేటలో 200 పడకల ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభం

**నరసరావుపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** నరసరావుపేటలో 200 పడకల ఆసుపత్రిని బుధవారం కలెక్టర్ ఎల్.శివశంకర్, వైద్యఆరోగ్యశాఖామంత్రి విడుదల రజనీ, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎస్పీ వై.రవిశంకరరెడ్డి, జేసి శ్యామ్‌ప్రసాద్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 350 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఆసుపత్రి ఆవరణలో రెడ్‌క్రాస్ సౌజన్యంతో బ్లడ్‌బ్యాంక్‌ను ఏర్పాటు చేసేందుకు శంఖుస్థాపన చేశారు. పలు విభాగాలను పరిశీలించారు. అనంతరం మంత్రి విడుదల రజనీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వైద్యం కొరకు ఇప్పటివరకు రూ.16 వేల కోట్లు ఖర్చు చేయడం జరిగిందన్నారు. రూ.21 కోట్లతో ఏర్పాటు చేసిన 200 పడకల ఆసుపత్రిలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఆటోమేటిక్ మిషన్ ద్వారా 140 వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సత్తెనపల్లిలో 50 పడకల ఆసుపత్రిని వంద పడకలుగా, మాచర్లలో 30 పడకల ఆసుపత్రిని 50 పడకలుగా, విజయపురిసౌత్‌లో 50 పడకల ఆసుపత్రిని అభివృద్ధి చేసేందుకు నిధులు కేటాయిస్తున్నామన్నారు. చిలకలూరిపేటలో 30 పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు రూ.19 కోట్లు వ్యయం చేయనున్నట్లు తెలిపారు. డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి ప్రారంభించిన ఆరోగ్యశ్రీని పథకాన్ని అభివృద్ధి చేసి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి 3254 సేవలను ఆ పథకం పరిధిలోకి తీసుకురావడం జరిగిందని మంత్రి విడుదల రజనీ వివరించారు. ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ ఆక్సిజన్ ప్లాంట్ ఏర్పాటుకు తనవంతు సహాయం అందజేసినట్లు తెలిపారు. పిడుగురాళ్ళలో ఏర్పాటు చేస్తున్న మెడికల్ కళాశాలకు 50 శాతం కేంద్ర ప్రభుత్వ సహకారం ఉందని తెలిపారు. నరసరావుపేటలోని ఆసుపత్రికి అనుబంధంగా ప్రైవేట్ వైద్యశాల ఏర్పాటు చేసే విధంగా ముందుకు వెళ్తామని ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు పేర్కొన్నారు. కలెక్టర్ ఎల్.శివశంకర్ మాట్లాడుతూ ఇప్పటివరకు వైద్యరంగంలో పల్నాడు జిల్లా ఏర్పడిన నాటి నుండి రూ.700 కోట్లు వ్యయం చేయడం జరిగిందన్నారు. 200 పడకల ఆసుపత్రిలో ఎమ్మెల్యే కృషి ఉందన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రిలో కంప్లీట్ బ్లడ్ పిక్చర్ వచ్చే విధంగా పూర్తి ఆటోమేటిక్ ల్యాబ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నాణ్యతతో కూడిన అన్ని పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందుకోసం రూ.2 కోట్లు వ్యయం చేస్తామన్నారు. ఆసుపత్రిలో 23 పడకలతో ఐసియు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రూ.1.50 కోట్లతో పవర్‌గ్రిడ్ సహాయంతో సిటి స్కాన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆసుపత్రిలో నాలుగు డయాలసిస్ యూనిట్లు ఉన్నాయని ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జేసి శ్యామ్‌ప్రసాద్, ఆర్డీవో ఎం.శేషిరెడ్డి, డిఎం అండ్ హెచ్‌ఓ శోభారాణి, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ రంగారావు, డాక్టర్ శ్రీనివాసరెడ్డి, రెడ్‌క్రాస్ ప్రతినిధులు డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, బత్తుల మురళి, రాము తదితరులు పాల్గొన్నారు.




200 పడకల ఆసుపత్రి ప్రారంభ కార్యక్రమంలో కలెక్టర్, మంత్రి విడుదల రజనీ, ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే గోపిరెడ్డి, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, జేసి శ్యామ్‌ప్రసాద్ తదితరులు

# భావన జూనియర్ కళాశాలలో పోలీస్ పాత్రపై వ్యాసరచన

**నరసరావుపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** భావన జూనియర్ కళాశాలలో బుధవారం మారుతున్న కాలంలో పోలీస్ పాత్రపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఈ పోటీలు జరిగాయి. భావన ఐఐటి అండ్ నీడ్ అకాడమి కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో 200 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన పోటీలకు ముఖ్యఅతిథులుగా వన్‌టౌన్ ఎస్.ఐ. నిమ్మకూరి వెంకటేశ్వర్లుతో పాటు కళాశాల ప్రిన్సిపాల్ జి.రామచంద్రారెడ్డి హాజరయ్యారు. వ్యాసరచన పోటీలలో సి.హెచ్.కోటేశ్వరరావు, ఎం.శ్రీనివాసరావు, సి.హెచ్.పుల్లారావు పోటీలను పర్యవేక్షించారు.



# వ్యక్తిగత ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన

**నరసరావుపేట, అక్టోబర్ 26 ప్రభాతవార్త :** ఎన్ఇసి కళాశాలలో బుధవారం వ్యక్తిగత ఆరోగ్యం, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డాక్టర్ స్వాతిరెడ్డి హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయడం ఎంతో తృప్తిని ఇస్తుందన్నారు. జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించేందుకు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. మంచి చదువుతో పాటు క్రమశిక్షణ ఉండాలని డాక్టర్ స్వాతిరెడ్డి సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ధైర్యం, ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్ళాలన్నారు. డాక్టర్ స్వాతిరెడ్డి రైలులో విజయవంతంగా ప్రసవం చేసి తల్లిబిడ్డలను కాపాడిన సంఘటన దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైందన్నారు. సమాజానికి యువత సేవలు ఎంత ముఖ్యమో ఈ సంఘటన రుజువు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో కేర్ కోటిరెడ్డి, కళాశాల ఛైర్మన్ ఎం.వి.కోటేశ్వరరావు, వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి, కళాశాల కార్యదర్శి మిట్టపల్లి రమేష్, డాక్టర్ పి.లక్ష్మి, పి.డి.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 18వ వార్డులో మంత్రి రజనీకి ఘనస్వాగతం

**చిలకలూరిపేట,అక్టోబరు26,ప్రభాతవార్త:** పట్టణంలోని 18వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజినికి మహిళలు,యువకులు,పార్టీ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. కళామందిర్ సెంటర్ వద్దనున్న శివాలయంలో మంత్రి విడదల రజిని విఘ్నేశ్వరుడికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటి ఛైర్మన్ పొన్నం చంద్రశేఖర్ దంపతులు స్వాగతం పలికారు. అనంతరం వేజెండ్ల రాములు వీధి, బొబ్బాల సత్యనారాయణవీధి, ఊసాసుబ్బయ్య వీది, మారుట్రివారి వీదిలో ఇంటింటికి తిరుగుతూ మూడున్నర సంవత్సరాల కాలంలో జగనన్న అందించిన సంక్షేమ పథకాల గురించి మంత్రి వివరించారు. ప్రతి ఇంటికి ప్రభుత్వంనుంచి చేకూరిన లబ్దిగురించి ముద్రించిన బుక్‌లెట్స్‌ను వారికి అందచేశారు. అన్నివిధాల, అన్ని వర్గాలకు సహక సహకారాలు అందిస్తున్న జగనన్న తప్పనిసరిగా అండగా నిలవాలని మంత్రికోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మద్దిరాల విశ్వనాదం, ముస్లిం మైనారిటి కార్పోరేషన్ డైరక్టర్ షేక్ దరియావలి, వార్డు కౌన్సిలర్ షేక్ నాయబ్ సైదాబి, మాజీ కౌన్సిలర్ సాపా సైదావలి, బేరింగ్ మౌలాలి, 18వ వార్డుకు చెందిన పార్టీనాయకులు పాల్గొన్నారు.



18వ వార్డులో గడప గడప కార్యక్రమంలో మహిళతో మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని

# పట్టణ తెదేపా బిసిసెల్ అధ్యక్షుడిగా 'తన్నీరు'

**చిలకలూరిపేట,అక్టోబరు26,ప్రభాతవార్త:** పట్టణ తెలుగుదేశం పార్టీ బిసిసెల్ నూతన అధ్యక్షుడిగా తన్నీరు పుల్లారావును మంగళవారం జరిగిన సమావేశంలో ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా మోదుకూరి వెంకటశవరామ్ ఉపాధ్యక్షుడిగా గోపిదేశి ప్రసాద్, రాచపూడి రమేష్‌బాబు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా సుంకర వెంకటేశ్వర్లు, సిరమా శ్రీనివాసరావు, అన్నపరెడ్డి నాగరాజు, కార్యదర్శులుగా గరికపాటి సుభాని సింగ్, షేక్ నాగమస్తాన్, అశ్వదాటి నాగేశ్వరరావు, కోశాధికారులుగా పి శ్రీనివాసరావు, యన్ అనిల్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కార్యవర్గంలో తమకు అవకాశం కల్పించినందుకు టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావుకు ఈ సందర్భంగా కార్యవర్గ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



తన్నీరు పుల్లారావు,ప్రధాన కార్యదర్శి 'మోదుకూరి'

# పండరీపురంలో ఓయాసిస్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం

**చిలకలూరిపేట,అక్టోబరు26,ప్రభాతవార్త:** పట్టణంలోని పండరిపురంలో ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ ఓయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం మొక్కలు నాటే కార్యక్రమాన్ని సంస్థ అధ్యక్షురాలు, మాజీ శాసనసభ్యురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో అన్ని వార్డులలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలని ఆమె కోరారు. మొక్కలు పెంచితే పట్టణమంతా పచ్చగా, కాలుష్యరహితంగా ఉంటుందన్నారు. ఈ కార్య క్రమంలో సంస్థ కార్యదర్శి కరణం విజయలక్ష్మి, వార్డు కౌన్సిలర్ పాములపాటి శివకుమారి, ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలు నల్లపాటి రాజ్యలక్ష్మి, సభ్యులు యన్ రాజరాజేశ్వరి, రాణెమ్మ, సంధ్య, కె రమాదేవి, తులసి తదితరులు పాల్గొన్నారు.



# ముస్లిం స్మశాన వాటికకు 2ఎకరాలు

-మంత్రి రజనీకి కృతజ్ఞతలు తెలిపిన ముస్లిం పెద్దలు

**చిలకలూరిపేట,అక్టోబరు26,ప్రభాతవార్త:** పట్టణంలో ముస్లిం స్మశాన వాటికకు నియోజకవర్గ శాసనసభ్యురాలు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఎన్నికల సందర్భంగా ముస్లిం మైనారిటిలకు 2ఎకరాలు కొని ఇస్తానని చేసిన వాగ్దానం మేరకు 2 ఎకరాలను కొని ఇచ్చినందుకు మంగళవారం ఎస్‌యంఎస్ గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, ముస్లిం పెద్దలు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ముస్లిం నాయకులు షేక్ బషీర్, పట్టణ వైసిపి అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, ముస్లిం మైనారిటి కార్పోరేషన్ డైరక్టర్ షేక్ దరియావలి, అబ్బాస్‌ఖాన్, 10వ వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి, జాన్‌పీర్, షేక్ అలిమియా, ఖయ్యూం, షేక్ ఖలీల్ తదితరులు పాల్గొని మంత్రి విడదల రజినికి కృతజ్ఞతలు తెలియచేశారు. త్వరలో ముస్లిం మైనారిటిల తరుపున మంత్రి విడదల రజినికి సత్కారం చేయనున్నట్లు సమావేశంలో ప్రకటించారు.



# బాపూజీ వృద్ధాశ్రమంలో ఇన్నర్‌వీల్ క్లబ్ అన్నదానం

**చిలకలూరిపేటటౌన్,అక్టోబరు26,ప్రభాతవార్త:** చిలకలూరిపేట ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని బాపూజీ వృద్ధాశ్రమంలో రోటరీ డైరక్టర్ డాక్టర్ పివి సుబ్బారావు, విజయలక్ష్మీ వివాహ దినోత్సవ సందర్భంగా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు మాట్లాడుతూ 50వ వివాహదినోత్సవ వేడుకలను క్లబ్ తరుపున వృద్ధాశ్రమంలో డాక్టర్ పివి సుబ్బారావు దంపతులు జరుపుకోవటం ఎంతో ఆనందదాయకయంగా ఉన్నదని తెలిపారు. ఆ దంపతులు జీవితకాలం సుఖశాంతులతో, సంతోషంగా వర్థిల్లాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో క్లబ్ కార్యదర్శి యన్ జయలక్ష్మి, మాజీ అధ్యక్షురాలు గట్టు సరోజని, ఆశ్రమ నిర్వాహకులు ఆరాధ్యుల రామకృష్ణ, మురికిపూడి ప్రసాద్ పాల్గొని డాక్టర్ పివి సుబ్బారావు దంపతులకు శుభాకాంక్షలు తెలియచేశారు.



# జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాలుకు రూ.25వేలు ఆర్థికసాయం

**చిలకలూరిపేట,అక్టోబరు26,ప్రభాతవార్త:** పట్టణంలోని గడిమారస్థంభం సెంటర్ ప్రాంతంలో తూర్పుకాపుల కమ్యూనిటి హల్ నిర్మాణం కోసం జ్ఞానేశ్వర ఫౌండేషన్ ఛైర్మన్ జాన్‌సైదా రూ25వేలు ఆర్థిక సహయాన్ని ఆందచేశారు. ఈ సందర్భంగా కమిటి సభ్యులు జాన్‌సైదాకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, వైసిపి నాయకులు గొంటు శ్రీనివాసరెడ్డి, తూర్పుకాపు సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ప్రజల రక్షణకు 24 గంటలూ పనిచేసేది పోలీస్‌లే

**రేపల్లె, అక్టోబరు 26, ప్రభాతవార్తః**

ప్రజల మాన ప్రాణ రక్షణకు 24 గంటలూ పనిచేసేది పోలీస్‌లేనని పట్టణ సిఐ విజయచంద్ అనాన్నరు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో మౌంట్‌పోర్ట్ పాఠశాల విద్యార్థులకు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో పోలీస్‌లు తమ ప్రాణాలను లెక్కచేయకుండా ప్రజలు సుఖ సంతోషాలతో ఉండేందుకు నిరంతరం విధులు నిర్వహిస్తూనే ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ అబ్దుల్ రజాక్, సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులకు నూతన పద్ధతుల్లో బోధించాలి

**చెరుకుపల్లి, అక్టోబరు 26, ప్రభాతవార్తః**

విద్యార్థులకు నూతన పద్ధతుల్లో బోధించాలని ఎంఇఓ సురేష్ తెలిపారు. బుధవారం స్థానిక గుళ్ళపల్లి జడ్‌పి ఉన్నతపాఠశాలలో 3,4,5 తరగతుల ఉపాధ్యాయులకు టీచింగ్ ఎట్ రైట్ లెవల్ సెకండ్ స్పెల్ శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మోహన శ్రీనివాస్, విజయ్‌కుమార్, వినీల, రామకృష్ణ, రవికిరణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# 28,29 తేదీల్లో జగనన్న విద్యాదీవెన కౌన్సిలింగ్

**తాడేపల్లి, అక్టోబరు 26, ప్రభాతవార్తః**

జగనన్న విదేశీ విద్యాదీవెన పథకానికి దరఖాస్తు చేసిన కాపు,తెలగ, బలిజ, ఒంటరి సామాజిక వర్గాల విద్యార్థులకు ఈనెల 28, 29 తేదీలలో తాడేపల్లిలో కౌన్సిలింగ్ నిర్వహించనున్నారు. దేశంలో ఉన్న విద్యార్థులకు ఈనెల 28న కౌన్సిలింగ్ జరగనుంది. ఈ ఏడాది ఆగస్టు తర్వాత విదేశాలకు వెళ్ళిన విద్యార్థులకు ఈ పథకం కింద ఎంపిక చేసేందుకు వారి తల్లిదండ్రులకు ఈనెల 29న కౌన్సిలింగ్ నిర్వహిస్తామని కాపు కార్పోరేషన్ ప్రతినిధులు తెలిపారు.

# సామూహికంగా ఎలుకలను నివారించాలి

**నిజాంపట్నం, అక్టోబరు 26, ప్రభాతవార్తః**

పంట పొలాలలోని ఎలుకలను రైతులంతా కలిసి సామూహికంగా నివారించాలని మాజీ ఎంపిపి నర్రా నాగమణి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన నిజాంపట్నం ఆర్‌బికెలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో సామూహిక ఎలుకల నివారణకు మందు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి, బాపట్ల ఎడిఎ నాగేశ్వరరావు మాట్లాడుతూ నిజాంపట్నం మండలంలోని రైతులకు ఎలుకల నివారణ కోసం 54.5 కిలోల బ్రొమోడయోలిన్ మందును పంపిణీ చేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలుకల వల్ల పంటకు, రైతుకు అపార నష్టం జరుగుతుందని, సామూహికంగా ఎలుకలను నివారించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి పి అజయ్‌కుమార్, ఎఇఓ వంశీ, శ్రీనివాస్, వివిఎ నాగమణి, రైతులు పాల్గొన్నారు.



# తహశీల్దారుకు ఘన సత్కారం

**దుర్గి, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** దుర్గి తహశీల్దారు జి.రమేష్‌కుమార్‌కు బుధవారం ఘన సత్కారం జరిగింది. ఎపి రెవెన్యూ ఫెడరేషన్ అసోసియేషన్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శిగా రమేష్‌కుమార్ ఎన్నికైనందుకు కార్యాలయ సిబ్బంది పూలమాలలు, శాలువాలతో ఘన సత్కారం చేశారు. ఈ సందర్భంగా తహశీల్దారు రమేష్‌కుమార్ మాట్లాడుతూ వ్యక్తిగత సమస్యలు కాకుండా శాఖాపరంగా ఎవరికైనా సమస్యలు, ఇబ్బందులు ఎదురవుతే న్యాయపరంగా ఉద్యమించి ప్రతి ఉద్యోగికి న్యాయం జరిగేలా కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఎయస్ఓ ప్రభాకర్, ఆర్.ఐ పి.వాణి, సీనియర్ అసిస్టెంట్ నిర్మల, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, విఆర్వోలు సుజాత, గంగమ్మ, రంగారావు, కోటేశ్వరరావు, జానిభాషా, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తులతో నిండిన శైవక్షేత్రాలు

**యడ్లపాడు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** చలికాలం రాగానే..ఓం నమఃశ్శివాయ అంటూ భక్తులు..శైవక్షేత్ర దర్శనాలు ప్రారంభిస్తారు. కార్తీక మాసం ప్రారంభం కావడంతో బుధవారం అలయాలన్నీ భక్తులతో నిండిపోయాయి. కార్తీక మాసంలో అ పరమేశ్వరుణ్ని దర్శించుకుంటే కలిగే పుణ్యఫలం అపూర్వం. అందుకే ప్రతి సంవత్సరం కార్తీక మాసం ఎప్పుడొస్తుందా అని భక్తులు ఎదురుచూస్తారు. తెల్లవారుజామునుంచి భక్తులు శివనామస్మరణ చేస్తూ పర్వమేశ్వరుణ్ని దరిశ్చంచుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలను ఉదయం నుండే నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు లేకుండా తగు జాగ్రత్తలు అలయ నిర్వాహకులు తీసుకుంటున్నారు.



# భూ రీసర్వే ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలి

**యడ్లపాడు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** మండలంలో నిర్వహించుతున్న వైఎస్అర్ జగనన్న శాశ్వత భూహక్కు భూ సర్వే పనులు పారదర్శకంగా మరియు వేగవంతంగా నిర్వహించాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. స్దానిక తహశీల్దార్ కార్యాలయంను బుధవారం అయన సందర్శించారు. మండల పరిధిలోని తిమ్మాపురం, జాలాది గ్రామాలలో జరుగుతున్న సర్వే పనులను పరిశీలించారు. అనంతరం సర్వే సిబ్బందికి తగు సూచనలు సలహాలను అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఐఇఎస్ నర్సరావుపేట పార్ధసారథి, డిప్యూటి తహశీల్దార్ ఎస్ శ్యామలత, అర్ఐ అనురాధ, మండల సర్వేయర్ ఎల్ రాంబాబు, సచివాలయ సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# వైద్య సేవలను సద్వినియోగ పర్చుకోండి

**యడ్లపాడు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగపర్చుకోవాలని మండల ప్రాధమిక వైద్యులు గోపీనాయక్ పేర్కొన్నారు. మండల పరిధిలోని వంకాయలపాడు గ్రామ సచివాలయం వద్ద బుధవారం ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించి అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ ఈ కార్యక్రమంలో గ్రామీణులకు 14రకాల వ్యాధినిర్ధారణ పరీక్షలు నిర్వహించి అక్కడికక్కడే వాటికి సంబంధించిన 68రకాల మందులను గ్రామ ప్రజలకు అందజేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంపు వైదుృలు సాయికృష్ణ రోగులకు పరీక్షలు నిర్వహించారు. మొత్తం 68మంది ఓపిలో పాల్గొన్నారని మరియు ముగ్గురు బాలింతలు, ఏడుగురు గర్భవతులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌బిఎస్‌ఎస్ గంగానమ్మ, కోటేశ్వరరావు, ప్రియాంక, జోష్‌మేరీ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అండర్ 17 కబడ్డీ విభాగంలో విద్యార్థులు ఎంపిక

**యడ్లపాడు, అక్టోబర్ 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సొలస గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్దులు అండర్ 17 కబడ్డీ విభాగంలో ఎంపిక కావటం జరిగిందని పాఠశాల హెచ్‌ఎమ్ ఇవి శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా అయన వివరిస్తూ చిలకలూరిపేట నియోజకవర్గ స్దాయి అటల పోటీలకు ఉన్నవ జిల్లాపరిషత్ పాఠశాలలో ఎంపిక ప్రక్రియ బుధవారం నిర్వహించటం జరిగిందని ఈ ఎంపికలో పాఠశాలకు చెందిన విద్యార్దులు షేక్ సమీర్, కుంభావేణు, కుంభా శివతేజలు, అండర్ 14 విభాగంలో టి ప్రవీణ్‌కుమార్, అండర్ 17 వాలీబాల్ పోటీలకు షేక్ ముబషీర్ ఎంపికకావటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో వారిని అభినందించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఇటి జి శ్రీనివాసరావు తెలిపారు.



ఆట




# ఇంగ్లండ్‌పై ఐర్లాండ్ గెలుపు

## వర్షంతో ఐదు పరుగుల తేడాతో ఇంగ్లండ్ ఓటమి


**బ్రిస్బేన్:** టి20 ప్రపంచకప్ సూపర్12 మ్యాచ్‌ల్లో టాప్ జట్లకు వరుణుడి షాక్ ఎక్కువ తగులుతోంది. జింబాబ్వేతో జరిగిన మ్యాచ్‌లో సులువుగా గెలిచే స్థితిలో ఉన్నా వర్షం కారణంగా మ్యాచ్ రద్దుచేసారు. ఇరుజట్లకు చెరొక పాయింట్ ఇచ్చారు. ఇపుడు ఇంగ్లండ్ ఐర్లాండ్ మ్యాచ్‌కు వరుణుడు ఆటంకం కలిగించడంతో డక్‌వర్త్ లూయిస్ నిబంధనలప్రకారం ఐదు పరుగుల తేడాతో ఐర్లాండ్ జట్టు గెలిచినట్లుప్రకటించారు. క్వాలిఫయర్ తొలి మ్యాచ్‌లోనే శ్రీలంకపై నమీబియా 55 పరుగుల తేడాతో విజయం సాధించగా స్కాట్లాండ్, ఐర్లాండ్‌జట్లు వెస్టిండీస్‌ను ఓడించాయి. కరీబియన్‌టీమ్ సూపర్12కు అర్హత సాధించకుండానే టోర్నీనుంచి నిష్క్రమించింది. ఇపుడు ఐదుపరుగుల తేడాతో ఇంగ్లండ్‌జట్టును ఐర్లాండ్ ఓడించింది. ప్రపంచకప్‌లో ఇంగ్లీష్‌జట్టును ఐర్లాండ్ ఓడించడం ఇది రెండోసారి. ఐర్లాండ్‌జట్టు తొలిసారి 2011 వన్డే వరల్డ్‌కప్‌లో ఇంగ్లండ్‌ను ఓడించింది. బెంగళూరు వేదికగా జరిగిన ఆ మ్యాచ్‌లో ముందు బ్యాటింగ్‌చేసిన ఇంగ్లండ్ 8 వికెట్ల నష్టానికి 327 పరుగులుచేసింది. ఇంగ్లీష్ బ్యాటర్లలో కెవిన్‌పీటర్సన్ 59, జోనాథన్ ట్రాట్ 92, ఇయాన్‌బెల్ 81 పరుగులతో రాణించారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఐర్లాండ్ కెవిన్‌ఓబ్రెయిన్ 63 బంతుల్లో 113పరుగులతో దూకుడుగా ఆడటంతో 49.1 ఓవర్లలోనే లక్ష్యంఛేదించింది. భారీ స్కోరుచేసినా ఇంగ్లండ్ ఓడిపోవడం క్రికెట్ అభిమానులను ఆశ్చర్యపరిచింది. ఆ ఏడాది టీమిండియా ప్రపంచకప్ విజేతగా నిలిచింది. మళ్లీ 11 ఏళ్ల తర్వాత టి20 ప్రపంచకప్‌లో ఐర్లాండ్ ఇంగ్లీష్‌జట్టుపై గెలిచింది. ఈసారి ఫ్యాన్స్ ఓరియో సెంటిమెంట్‌ను కూడా తెరపైకి తెస్తున్నారు. 2011లో ఓరియో బిస్కెట్లను లాంచ్‌చేయగా ఈ ఏడాది ధోనీచేతులమీదుగా మళ్లీఓరియో బిస్కెట్లను విడుదలచేసారు. ఈ యాడ్‌కోసం ధోనీ 2011 ప్రపంచకప్ లుక్‌లో దర్శనం ఇచ్చాడు. ఈ రరెండు సెంటిమెంట్లు టీమిండియాకు కలిసొస్తాయని ఫ్యాన్స్ భావిస్తున్నారు. భారత కప్ కొట్టడం సంగతి పక్కనపెడితే నెదర్లాండ్స్, జింబాబ్వే, బంగ్లాదేశ్‌లను ఓడిస్తే సెమీస్‌చేరడం ఖాయం. ఇక ప్రస్తుత మ్యాచ్‌లో టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌చేసిన ఐర్లాండ్ 19.2 ఓవర్లలో 157 పరుగులకు ఆలౌట్ అయింది. బదులుగా ఇంగ్లండ్ 14.3 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 105 పరుగులుచేసింగది. వర్షం రావడంతో డక్‌వర్త్‌లూయిస్ నిబందనలప్రకారం ఐర్లాండ్ ఐదుపరుగుల తేడాతో విజయం సాధించినట్లుప్రకటించారు. మొయిన్ ఆలీ దూకుడుగా ఆడుతుండటంతో వర్షం లేకుంటే ఇంగ్లండ్ గెలిచేదని నిపుణుల అంచనా.

# కింగ్ ఈజ్ బ్యాక్

## టాప్‌టెన్ ఐసిసి ర్యాంకుల్లో విరాట్ కోహ్లీ

**దుబాయి:** పాకిస్థాన్‌పై ఒంటిచేత్తో భారత్‌ను గెలిపించిన విరాట్‌కోహ్లీ ఐసిసి టి20 ర్యాంకింగ్స్‌లో టాప్10లోకి రీఎంట్రీ ఇచ్చాడు. సూపర్12లో పాక్‌పై 53 బంతుల్లో 82 రన్స్‌తో నాటౌట్‌గా నిలిచిన విరాట్ ఆరుస్థానాలు ఎగబాకి టి20 బ్యాటర్లజాబితాలో తొమ్మిదోస్థానంలోకి వచ్చాడు. గతంలో అగ్రస్థానంలో ఉన్న విరాట్ తర్వాతఫామ్‌కోల్పోయి ఇబ్బందులుపడ్డాడు. 2021 ప్రపంచకప్‌లో ఆకట్టుకోలేకపోయిన కోహ్లీ తర్వాత ఫామ్ కోల్పోయి ఇబ్బందులు పడ్డాడు. గత నవంబరులో టాప్10లో చోటులేదు. తిరిగి ఈ ఏడాది ఫిబ్రవరి ఆరంభంలో టాప్‌పదిలోకి వచ్చాడు. కానీ పేలవమైన ఆటతీరుతో ఐసిసిర్యాంకింగ్స్‌లో మళ్లీ ఆతడిస్థానం దిగజారింది. ఓదశలో 2022 ఆగస్టులో కోహ్లీ ఐసిసి టి20 బ్యాటింగ్ రాంకుల్లో 35వ స్థానానికి పడిపోయాడు. ఆసియాకప్‌ముందు నాలుగు అంతర్జాతీయ టి20ల్లో విరాట్ 81 పరుగులుమాత్రమేచేసాడు. ఆసియాకప్‌లో తిరిగిఫామ్‌లోకి వచ్చిన విరాట్ ఆఫ్ఘన్‌తో మ్యాచ్‌లోశతకం బాదాడు. వరల్డ్‌కప్ తొలిమ్యాచ్‌లో నభూతో నభవిష్యత్ అన్నట్లుగా బ్యాటింగ్‌చేసాడు. మెల్‌బోర్న్ వైదికగా జరిగిన మ్యాచ్‌లో నాలుగు సిక్స్‌లు బాదిన విరాట్ హ్యారిస్‌రవూఫ్ బౌలింగ్‌లో నమ్మశక్యంకానీ రీతిలో బ్యాట్ ఫూట్‌తీసుకని సిక్స్ బాదాడు. భారత బ్యాటర్లలో సూర్యకుమార్‌యాదవ్ 828 పాయింట్లతో మూడోస్థానంలో ఉండగా ఆస్ట్రేలియాపై ఆకట్టుకున్న న్యూజిలాండ్ బ్యాటర్ కాన్వే 831 పాయింట్లతోరెండోస్థానంలోకి వెళ్లాడు. పాకిస్థాన్ ఓపెనర్ మహ్మద్‌రిజ్వాన్ 849 పాయింట్లతో అగ్రస్థానంలో ఉండగా బాబర్ ఆజమ్ 799పాయింట్లతో నాలుగోస్థానంలో ఉన్నాడు. వన్డేలపరంగా పాక్ కెప్టెన్ బాబర్ నంబర్‌వన్‌స్థానంలో ఉండగా కోహ్లీ 7వ స్థానంలో ఉన్నాడు. రోహిత్‌శర్మ ఎనిమిదోస్థానంలో ఉన్నాడు. భారత్‌తరపున టి20 వన్డేల్లో రెండింటాకూడా టాప్‌పది బ్యాటర్ల జాబితాలో ఉన్న ఏకైక ఆటగాడు విరాట్‌కోహ్లీ కావడం విశేషం. ఇక బౌలర్లపరంగాచూస్తే రషీద్‌ఖాన్ అగ్రస్థానంలో ఉంటే భారత పేసర్ భువనేశ్వర్‌కుమార్ పదోస్థానంలోనిలిచాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో షకీబుల్ హసన్ అగ్రస్థానంలో ఉంటే హార్థిక్ పాండ్య మూడోస్థానంలో ఉన్నాడు.



# భారత్ వర్సెస్ నెదర్లాండ్స్ మ్యాచ్‌కు వరుణుడి గండం

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ తొలిమ్యాచ్‌లో పాకిస్థాన్‌పై చివరి బంతికి విజయాన్ని సాధించిన భారత్ గురువారం నెదర్లాండ్స్‌తో తలపడుతోంది. నెదర్లాండ్స్ బౌలింగ్ బలంగా ఉన్నా బ్యాటింగ్ బలహీనంగా ఉంది. విజయంపై భారత్ ధీమాగా ఉన్నా వర్షం అంతరాయం కలిగించవచ్చని అంచనా. చిన్న జట్టు కావడంతో ఈమ్యాచ్‌లో టీమిండియా అలవోకగా గెలుస్తుందని ఫ్యాన్స్ అంచనా. డచ్‌టీమ్‌తోపాటు జింబాబ్వే, బంగ్లాదేశ్‌లను గెలిస్తే దక్షిణాఫ్రికాచేతిలో ఓడినా రోహిత్‌సేన సెమిఫైనల్‌కు చేరుతుంది. దీనితో నెదర్లాండ్స్‌తో మ్యాచ్‌ను టీమిండియా సీరియస్‌గా తీసుకుంటోంది. ఆల్‌రౌండర్ హార్థిక్ పాండ్యకు విశ్రాంతినిస్తారని ప్రచారం జరగ్గా అలాంటిదేమీ లేదని బౌలింగ్‌కోచ్ స్పష్టంచేసారు. కాగా సిడ్నీ వేదికగా జరిగే ఈమ్యాచ్‌కు వరుణుడి గండం ఉంది. సిడ్నీలో గురువారం వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. సిడ్నీలో ఉదయం దక్షిణాఫ్రికా, జింబాబ్వే మ్యాచ్ జరగనుండగా ఈ మ్యాచ్‌కే వరుణుడి ముప్పు ఎక్కువ ఉందని తెలుస్తోంది. స్థానిక కాలమానం ప్రకారం సాయంత్రం ఆరు గంటలకు భారత్ నెదర్లాండ్స్ మ్యాచ్ మొదలుకానుంది. దీనితో ఈసమయంలో వర్షం కురిసే అవకాశం తక్కువే ఉంది. ఒకవేళ వర్షం కురిసినా మ్యాచ్‌రద్దయ్యేపరిస్థితి రాకపోతేనే టీమిండియాకు బెటర్. బుధవారం మెల్‌బోర్న్ క్రికెట్‌గ్రౌండ్‌లో ఐర్లాండ్ ఇంగ్లండ్‌లమధ్య మ్యాచ్ సమయంలోనూ వర్షం కురిసింది. మ్యాచ్‌ను నిలిపివేయగా డక్‌వర్త్‌లూయిస్ పద్ధతిలో ఐర్లాండ్ ఐదు పరుగుల తేడాతో గెలిచినట్లుప్రకటించారు. ఇదే వేదికగా న్యూజిలాండ్ ఆఫ్ఘనిస్తాన్ జట్లమధ్య మ్యాచ్ టాస్‌కూడా పడకుండానే వర్షంతో రద్దయింది. హోబర్ట్ వేదికగా జింబాబ్వే,దక్షిణాఫ్రికా మ్యాచ్ కూడా అలాగే ముగిసింది.

## టి20 మెనూపై భారత్ ఆటగాళ్ల అసంతృప్తి

**సిడ్నీ:** టి20 ప్రపంచకప్ పోటీలకోసం భారత జట్టు ఆస్ట్రేలియాలో ఉన్న సంగతి తెలిసిందే. ప్రాక్టీస్ సెషన్ తర్వాత వడ్డించే భోజనంపై భారత ఆట గాళ్లు అసంతృప్తితో ఉన్నారు. కోల్డ్ సాండ్‌విచ్‌లతోపాటు ఫలాబెల్(బీన్స్‌తో ఫ్రైచేసిన వంటకం) వడ్డిస్తుండటంతో కొంతమంది టీమిండియా ఆటగాళ్లు ఆభోజనం తినేందుకు ఇష్టపడటంలేదని తెలుస్తోంది. ముందురోజు ప్రాక్టీస్ తర్వాతగ్రౌండ్ సిబ్బంది ఆభోజనాన్ని తీసుకురాగా పలువురు ప్లేయర్లు తినకుండా తిరిగి పంపించినట్లు బిసిసిఐ అధికారి తెలిపారు. వేడి భోజనం ఇష్టపడే భారత ఆటగాళ్లు చల్లటి వంటకాలను తినేందుకు ఇష్టపడటంలేదని తెలిపారు.ప్రాక్టీస్ తర్వాత వేడి పదార్థాలు రావడంలేదు. సుదీర్ఘ ప్రాక్టీస్ తర్వాతకోల్డ్ శాండ్‌విచ్ తినలేకపోతున్నారు. అయితే ఐసిసి నిబంధనలప్రకారమే వారు అందరికీ ఒకేరకమైన భోజనం అందిస్తున్నారన్న అంశం తెలుసు. కానీ భారతీయల భోజన అలవాట్లకు తగినట్లు వేడిగా ఏదైనా వడ్డించాలని బిసిసిఐ అధికారి సూచించారు. ఐసిసి దృష్టికి కూడా ఈ అంశాన్ని తీసుకువెళ్లారు. సమస్యను పరిశీలిస్తున్నామని, త్వరలోనే పరిష్కరిస్తామని ఐసిసి అదికారి తెలిపారు.



## వర్షంతో కివీస్ ఆఫ్ఘాన్ మ్యాచ్ రద్దు

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్ టోర్నీని వర్షం వెంటాడుతోంది. బుధవారం మెల్‌బోర్న్‌లోజరగాల్సిన న్యూజిలాండ్ ఆఫ్ఘనిస్తాన్‌మధ్య మ్యాచ్ ఒక్క బంతికూడా పడకుండానే రద్దయింది. భారీగా వర్షంకురుస్తూ ఆగిపోకపోవడంతో మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లుప్రకటించారు. దీనితో ఈ ఇరుజట్లకు ఒక్కోపాయింట్ దక్కింది. వర్షం కారణంగా సోమవారం దక్షిణాఫ్రికా, జింబాబ్వేమధ్య మ్యాచ్‌ఫలితం తేలలేదు. ఓవల్‌మైదానంలోజరిగిన ఈమ్యాచ్‌ను వర్షం కారణంగా అంపైర్లు రద్దుచేసారు. వర్షం కారణంగా తొమ్మిది ఓవర్లకు మ్యాచ్‌ను కుదించగా మొదట ఐదు వికెట్ల నష్టానికి జింబాబ్వే 80 పరుగులుచేసింది. 81 పరుగుల లక్ష్యంతో దక్షిణాఫ్రికాఛేదనకు దిగి మూడు ఓవర్ల తర్వా తమళ్లీ వర్షం కురవడంతో మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లు అంపైర్లుప్రకటించారు.

# వాణిజ్యం

# గూగుల్‌పై మళ్లీ రూ.936 కోట్ల జరిమానా

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** ప్లేస్టోర్ విదివిధానాలకు సంబంధించి ఆధిపత్య పోరును దుర్వినియోగం చేసినందుకుగాను గూగుల్ సర్చింజన్ దిగ్గజంపై కాంపిటిషన్ కమిషన్ రూ.936.44కోట్ల జరిమానా విధించింది. గడచిన ఏడురోజుల వ్యవధిలోనే ఈ జరిమానా రెండోదిగా చెప్పవచ్చు. రెగ్యులేటర్ తన ప్లే స్టోర్‌లో థర్డ్‌పార్టీ బిల్లింగ్ చెల్లింపు ప్రాసెసింగ్ వ్యవస్థలకు యాక్సెస్ అందించడంతో పాటుఎనిమిది దిద్దుబాటుచర్యలను సూచిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకుగాను 30 రోజులు గడువు కూడా ఇచ్చింది. ఆండ్రాయిడ్‌పర్యావరణ వ్యవస్థయొక్క బహుళ మార్కెట్లలో గూగుల్ ఆధిపత్య స్థానం ఇదేవిధంగా దుర్వినియోగం అయిందని సిసిఐ గత వారంలోనే గూగుల్‌పై 1337 కోట్ల రూపాయలు జరిమానా విధించిన సంగతి తెలిసిందే. మరికొన్ని కేసులు కూడా పరిశీలనలో ఉన్నాయి. వీటిపైనా జరిమానా తప్పదని అంచనా. స్మార్ట్ టివి విభాగానికి చెందినది ఒకటి కాగా మరోటి న్యూస్ రిఫరల్ సేవలకు సంబంధించనది కావడం విశేషం. తాజా ఉత్తర్వుల్లో సందేహాస్పద విధానం ప్రకారం యాప్ డెవలపర్లు అన్ని కస్టమర్ బిల్లింగ్‌లకోసం ప్రత్యేకంగా గూగుల్‌ప్లే బిల్లింగ్‌సిస్టమ్(జిపిబిఎస్) ఉపయోగించాల్సి ఉంటుంది. జిబిపిఎస్ వినిఓగించని యాప్ డెవలపర్లు గూగుల్‌ప్లే స్టోర్లలోతమ ఉత్పత్తులను అనుమతించరు. పెయిడ్ యాప్‌లు, యాప్‌లో కొనుగోళ్ల కోసం జిబిపిఎస్ యొక్క తప్పనిసరి వినియోగంపై ఆధారపడిన యాప్‌ల డెవలపర్లకోసం ప్లేస్టోర్‌కు యాక్సెస్ చేయడం యాప్ డెవలపర్లపై అసంబంధమైన షరతులువిధించడంవంటివి సిసిఐ చట్టంలోని నిబంధనలను ఉల్లంఘించడ మేనని పేర్కొంది. గూగుల్ తన యాప్‌స్టోర్‌లో చెల్లింపు ఆఫర్ ను మాత్రమే అనుమతించడం ద్వారా యాప్ ప్రొవైడర్లు వినియోగదారుల ఐచ్ఛికఎంపికను కూడా పరిమితం చేసింది. యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ చెల్లింపును సులభతరంచేసే పోటీ మొబైల్ వ్యాలెట్లు, యాప్‌లకు మార్కెట్ యాక్సెస్‌నునిరాకరిస్తోంది. గూగుల్ వసూలు చేసిన కమిషన్ రుసుముపై వచ్చిన ఆరోపణలపరంగా చూస్తే సిసిఐ ధరల నియంత్రణ లేదా ధరల నిర్ణయాధికార వ్యవస్థకాదని సరైన వైఖరి తీసుకుందని ధరలు తప్పనిసరిగా మార్కెట్‌శక్తులే నిర్ణ యించాల్సిఉంటుందని యాంటీ ట్రస్ట్ రెగ్యులేటర్ ద్వారా ధరల నియంత్రణ అనేది పోటీ చట్టం యొక్క వ్యతిరేక భావజాలం అవుతుందన్నారు.




# దూసుకెళుతున్న పేపర్ స్టాక్స్


**ముంబై, అక్టోబరు 26:** ప్రముఖ ఇన్వెస్టర్ల సచిన్ బన్సల్ తాజాగా ఒక పేపర్ కంపెనీని తన పెట్టుబడి కోసం ఎంచుకున్నారు. వెస్ట్ కోస్ట్ పేపర్ మిల్స్‌లిమిటెడ్ కంపెనీకి చెందిన 18 లక్షల షేర్లను కొనుగోలు చేశారు. దీంతో కంపెఈనలో ఆయనకు 2.73శాతం వాటా ఉంది. బన్సల్‌కు జెకె పేపర్ కంపెనీలో కూడా పెట్టుబడులు ఉన్నాయి. సచిన్ బన్సల్ మొత్తం నాలుగు కంపెనీల్లో పెట్టుబడులు పెట్టగా, ఆయన పోర్ట్ ఫోలియోలో ఇది రెండవ పేపర్ స్టాక్‌గా మారింది. సెప్టెంబర్ త్రైమాసికంలో బన్సల్ వెస్ట్ కోస్ట్ పేపర్ మిల్స్ షేర్లను కొనుగోలు చేసినట్లు స్పష్టమవుతోంది. అయితే ఇవి ఒకేసారి బల్క్‌గా కొన్నారా లేక వివిధ



దఫాలుగా కొన్నారా అనే విషయం తెలియరాలేదు. ఈ స్టాక్ యేడాది గరిష్టం ధర రూ.653.20గా ఉండగా, యేడాది కనిష్టం ధర రూ.215గా ఉంది. గడచిన రెండు సంవత్సరాల్లో ఈ పేపర్ స్టాక్ ఏకంగా 350 శాతం పెరిగి అద్భుతమైన రాబడిని అందించింది. ఈ క్రమంలో కంపెనీ షేర్లు రూ.124 నుంచి రూ.572 స్థాయికి చేరుకున్నాయి. ఈ యేడాదిలో ఇప్పటి వరకు కంపెనీ షేర్లు 149 శాతం రాబడిని అందించాయి. ప్రస్తుతం షేర్ తన యేడాది గరిష్టాలకు చాలా సమీపంలోకి చేరకుంది. కంపె నీ మార్కెట్ విలువ రూ.3,768.42 కోట్లుగా ఉంది. 1955లో స్థాపించబడిన వెస్ట్ కోస్ట్ పేపర్ మిల్స్ కంపెనీ కోల్‌కతా కేంద్రంగా వ్యాపారం చేస్తోంది. కంపెనీ తయారీ యూనిట్ కర్ణాటకలో ఉంది. కంపెనీ భారతదేశంలోని ప్రింటింగ్, రైటింగ్, పబ్లిషింగ్, స్టేషనరీ, నోట్‌బుక్స్, ప్యాకేజింగ్ అనేక పరిశ్రమల అవసరాలను తీర్చుతోంది.

## పన్నురాయితీలతో భారీగా పెరిగిన చైనా ఆర్థికలోటు

**బీజింగ్, అక్టోబరు 26:** భారీ పన్ను రాయితీలు, నిరంతర హౌసింగ్ మార్కెట్ సంక్షోభంతో చైనా సర్కారు ఆదాయం గణనీయంగా పడిపోయింది. దీనితో చైనా అధికారులు ఈ ఏడాది వార్షిక అవసరాలను తీర్చడానికిసైతం చాలా ఇబ్బందులు పడినట్లు చెపతున్నారు. బడ్జెట్‌లోటు రికార్డు స్థాయిలో లక్ష కోట్ల డాలర్లకు చేరుకుంది. అన్నిస్థాయిల ప్రభుత్వ బడ్జెట్‌లలో లోటు 7.16 లక్షల యువాన్లు అంటే 980 మిలియన్ బిలియన్ డాలర్లుగా ఉంది. ఈ ఏడాది జనవరి సెప్టెంబరు కాలంలో 2.6 లక్షల కోట్ల యువాన్‌ల కొరతకంటే సుమారు మూడు రెట్లు ఉంటుందని అంచనా. మూడవ త్రైమాసికంలో ఆర్థికవృద్ధి 3.9శాతానికి పుంజుకుంది. సంవత్సరం ప్రారంభంలో షాంఘై, ఇతర నగరాల లాక్‌డౌన్ రెండోత్రైమాసికంలో జిడిపిని దాదాపు తటస్థ స్థాయికి నెట్టివేసింది. రిటైల్ అమ్మకాలు బలహీనంఅయి నిరుద్యోగం పెరిగినప్పటికీ మౌలిక సదుపాయాలపై పెట్టుబడులను పెంచడం కూడా కొంతమేర స్తబ్దత నెలకొంది. 2008 ఆర్థిక మాంద్యం నుంచి హాంకాంగ్ స్టాక్స్ అత్యంత దారుణంగా ఇపుడు చైనా బెంచ్ మార్క్ హ్యాంగ్‌సెంగ్ సూచి సోమవారం 6.4శాతం క్షీణించింది. 2008తో పోలిస్తే అతిపెద్ద రోజువారి పతనం అని చెప్పాలి. 2009 ఏప్రిల్ నుంచి కనిష్టస్థాయి వద్ద ముగిసింది. చైనా యువాన్ తీవ్రంగా బలహీనపడింది. 14 ఏళ్ల కనిస్థానికి చేఉకుంది. ఆన్‌షోర్ మార్కెట్‌లో యుఎస్ డాలర్, ఆఫ్‌షోర్ మార్కెట్‌లో మరింత స్వేచ్ఛగా ముందుకుపోతోంది. కరెనీ 0.8శాతం పడిపోయింది.




# బిఎస్‌ఇలో ఎలక్ట్రానిక్ గోల్డ్ షురూ

**న్యూఢిల్లీ, అక్టోబరు 26:** బంగారం ట్రేడింగ్‌లో పారదర్శకతను తెరతీస్తూ దిగ్గజ స్టాక్ ఎక్స్ఛేంజీ బిఎస్ఇ ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీప్ట్స్ (ఇజిఆర్) ప్లాట్‌ఫామ్‌ను ప్రవేశపెట్టింది. దీపావళి సందర్భంగా నిర్వహించిన ముహూరత్ ట్రేడింగ్ ద్వారా 995, 999 స్వచ్ఛత పేరుతో రెండు ప్రొడక్టులను ప్రారంభించింది. వీటిని ఒక గ్రాము పరిమాణంతో ప్రారంభించడంతో పాటు 10 గ్రాములు, 100 గ్రాములలోనూ డెలివరీలకు వీలు కల్పించింది. ఇజిఆర్ ప్లాట్‌ఫామ్‌ను ఆవిష్కరించేందుకు కేపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబి నుంచి గత నెలలో బిఎస్‌ఇకి తుది అనుమతి లభించిన విషయం విదితమే. ఈ యేడాది ఫిబ్రవరిలో సూచనప్రాయ అనుమతి లభించాక సభ్యులు ట్రేడింగ్ చేసేందుకు వీలుగా బిఎస్ఇ పరీక్షార్థం పలుమార్లు మాక్ ట్రేడింగ్‌ను నిర్వహించింది. కాగా ఇజిఆర్‌లో వ్యక్తిగత ఇన్వెస్టర్లతోపాటు బులియన్ ట్రేడర్లు, వాణిజ్య క్లయింట్లు తదితర సంస్థలు కూడా ట్రేడింగ్‌ను చేపట్టేందుకు వీలుంటుంది. దిగమతిదారులు,బ్యాంకులు, రిఫైనరీలు, ఆభరణ తయారీదారులు, రిటైలర్లు, ఈ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించుకోవచ్చు. దీంతో స్పాట్ ధరల్లో మరింత పారదర్శకత వస్తుందని బులియన్ వర్గాలు అభిప్రాయపడ్డాయి.



## రూ.500 కోట్లతో ఉత్కర్ష్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంక్ ఐపిఒ

**ముంబయి, అక్టోబరు 26:** ఉత్కర్ష్ స్మాల్‌ఫైనాన్స్ బ్యాంకు రూ.500 కోట్ల ఐపిఒను తేవడానికి సెబి ముందుకు దరఖాస్తుచేసింది. ఐపిఒ ముందస్తు ప్లేస్‌మెంట్ రౌండ్‌లో సంస్థ రూ.100 కోట్ల వరకూ సెక్యూరిటీలను ఆఫర్ చేస్తోంది. కాగా ఈ ఐపిఒ ద్వారా రూ.500 కోట్ల నిధులను సమీకరించేందుకు కేపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీకి దరఖాస్తు చేసింది. కాశీ ప్రధానకేంద్రంగా ఉన్న స్మాల్‌ఫైనాన్స్ బ్యాంక్ ఐపిఒ పూర్తిగా తాజా షేర్ల ఇష్యూ




మొత్తం ఆదాయం కంపెనీ రుణదాతలకు వెళుతుందని డిఆర్‌హెచ్‌పిలో వెల్లడించింది. సెక్యూరిటీల 100 కోట్లతో తాజా ఇష్యూ పరిమాణం కొంతమేర తగ్గవచ్చని అంచనా. ఎస్ఎఫ్‌బి ఈనెల 21న సెబీకి దరఖాస్తుచేసింది. ఐపిఒను ప్రారంభించేందుకు మార్కెట్‌ల వాచ్‌డాగ్ ఆమోదాన్ని సూచించేవిధంగా పరిశీలన లేఖను కూడా పొందింది. బ్యాంకింగ్‌రంగంలో చిన్న బ్యాంకులకు అనుమతులిచ్చిన ఆర్‌బిఐ పరిధిలోనే ఈ యుఎస్ఎఫ్‌బి పనిచేస్తుంది. బ్యాంకింగ్ నియమనిబంధనలన్నీ ఈ సంస్థకు కూడా అన్వయింపచేయబడతాయని పరిశీలకులు భావిస్తున్నారు.

## తగ్గిన పసిడి, పెరిగిన వెండి ధరలు

**ముంబై, అక్టోబరు 26:** దేశీయంగా బంగారం, వెండి ధరల్లో మార్పులు చేర్పులు చోటు చేసుకుంటూనే ఉంటాయి. ఒక రోజు తగ్గితే మరో రోజు పెరుగుతుంది. ఇక దీపావళి పండుగ సీజన్లనో పరుగులు పెట్టిన బంగారం ధర, తాజాగా తగ్గుముఖం పట్టింది. వెండి మాత్రం స్వల్పంగా పెరిగింది. బుధవారం 10 గ్రాముల బంగారంపై రూ.160 నుంచి రూ.180 వరకు దిగి వచ్చింది. ఇక వెండి మాత్రం కిలోపై రూ.300 వరకు పెరిగింది. అయితే ఈ ధరలు దేశంలోని ప్రధాన నగరాల్లో కొంత మార్పులు ఉండవచ్చు. ఎందుకంటే రాష్ట్రాల జిఎస్‌టిని బట్టి ధరల్లో స్వల్ప తేడా ఉంటుంది. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.47,400లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.151,720గా నమోదైంది. ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.46,850, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.51,110గా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాములధర రూ.47,050గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,310గా ఉంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.46,850గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,110గా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్లధర రూ.46,900లుగా ఉండగా, 24క్యారెట్ల ధర రూ.51,160గా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల ధర 10 గ్రాముల ధర రూ.46,850గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,110గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.46,850లుగా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,110గా ఉంది. విశాఖపట్నంలో 22 క్యారెట్ల ధర రూ.46,850గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.51,110లుగా ఉంది. చెన్నైలో కిలో వెండి ధర రూ.63,500లుగా, ముంబైలో రూ.58వేలు, కోల్‌కతాలో రూ.58వేలు, బెంగళూరులో రూ.58వేలు, హైదరాబాద్‌లో 63,500 రూపాయలుగా, విజయవాడలో 63,500 రూపాయలుగా, విశాఖపట్నంలో రూ.63,500లుగా నమోదైంది.



# స్టాక్ మార్కెట్లకు సెలవు

**ముంబై, అక్టోబరు 26:** దేశీయ స్టాక్ మార్కెట్లకు బుధవారం సెలవు. బలిప్రతిపాద సంద ర్భంగా బిఎస్ఇ, ఎన్ఎస్ఇ మార్కెట్లు పనిచేయవు. బులియన్ సహా హోల్‌సేల్ కమోడిటీ మార్కెట్లు కూడా పనిచేయవు. ఫారెక్స్, కమోడిటీ ఫ్యూచర్స్ మార్కెట్లలో కూడా ఎలాంటి ట్రేడింగ్ కార్యకలాపాలు ఉండవు. బలి ప్రతిపాదను బలిపాడ్యమి, పాడ్వ, విరప్రతిపాద లేదా ద్యుతప్రతిపాద అని కూడా పిలుస్తారు. దీపావళికి నాలుగు రోజుల తర్వాత వచ్చే ఈ పండుగను దైత్య రాజు బలి చక్రవర్తి భూమిపైకి వచ్చే రోజుగా భావిస్తారు. కాగా అక్టోబరున సెన్సెక్స్ 287.70 పాయింట్లు క్షీణించి 59,544పాయింట్ల వద్ద, నిఫ్టీ కూడా 74.50 పాయింట్లు పడిపోయి 17,656 పాయింట్ల వద్ద నిలిచిన విషయం విదితమే.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14